

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ శుక్రవారం 16-1-87 సంపుటం : 73 సంచిక : 282 పుటలు : 8 వెల : 80 పైసలు



వంశధార పై ఆంధ్ర-ఒరిస్సా ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 15 : వంశధార ప్రాజెక్టు రెండవదశగా నిర్మించే నేరడి బారేజి క్రింద నీటమునిగే స్థలాన్ని 106 ఎకరాలకు పరిమితం చేయటానికి, ఆ మేరకు మాత్రమే స్థలాన్ని సేకరించటానికి ఒరిస్సా ఆంధ్రప్రదేశ్‌లు అంగీకరించాయి.

కేంద్ర జల వనరుల శాఖమంత్రి శ్రీ వి. శంకరానంద్ ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ ఎన్.టి. రామారావు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ జె.బి. పట్నాయక్ ఈ మేరకు ఒక అంగీకారానికి వచ్చారు.

నీటమునిగే స్థలాన్ని 106ఎకరాలకు పరిమితం చేస్తే ప్రాజెక్టును అనుమతి యివ్వటానికే కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి అంగీకరించారని, కేంద్రం చేసిన ఈ ప్రతిపాదనను ఉభయపక్షాలు అంగీకరించాయని ముఖ్యమంత్రులిద్దరికీ పన్నిహితులైన వారి ద్వారా తెలియ వచ్చింది.

ఉభయరాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం పట్ల హర్షం ప్రకటిస్తూ శ్రీ శంకరానంద్ ఇంకాలంగా ప్రాజెక్టుకు అడ్డంపడిన అంతర్ రాష్ట్రీయ సమస్యను పరిష్కరించటంలో ఈ ఒప్పందం ఒక మైలురాయి అన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఉభయ రాష్ట్రాల మధ్య 1961 లోనే ఒప్పందం కుదిరింది. అయితే ప్రాజెక్టు నిమిత్తం ఒరిస్సాలో సేకరించవలసిన భూమి వైశాల్యాన్ని గురించి ప్రాజెక్టును సందర్శించిన సాంకేతిక నిపుణుల విషయంలోనూ తలెత్తిన అభిప్రాయభేదాలవలన నిర్మాణం యింతవరకూ ముందుకు సాగలేదు.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం క్రింద ఒరిస్సాలో సేకరించవలసిన భూమిని 106 ఎకరాలకు పరిమితం చేస్తారు. 1961 ఒప్పందం ప్రకారం ప్రాజెక్టును అవసరమైతే తిరిగి డిజైన్ చేయటానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది.

ఉభయరాష్ట్రాల మధ్య తలెత్తిన అభిప్రాయభేదాలను పరిష్కరించటానికి యింతకుముందు చిచిత్థాయిలో పలు సార్లు సమావేశాలు జరిగాయి.

సేకరించవలసిన 106 ఎకరాల భూమి పరిమితిని ఉభయ రాష్ట్రాలకు చెందిన టెక్నికల్ అధికారులు పరిశీలించి, కేంద్ర జలసంఘం ప్రాజెక్టుకు అనుమతిచ్చే సందర్భంలో పరిష్కరించిన సమస్యలన్నిటిని పునఃపరిశీలించి ఉభయ రాష్ట్రాలు ఇంజనీర్లు పాల్గొంటారని, ముంపులు, పునరావాసాలు, క్యాచ్ మెంట్ ఏరియా, డ్రైనేజి మొదలైన అంశాలను పరిశీలిస్తామని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ పి. టి. ఐకి తెలిపారు. కోరాపుట్‌జిల్లాలో చాలామంది నిరాశ్రయులు కానుండటంపట్ల ఆయన ఆందోళన వెల్లడించారు. ఇది తప్పించేందుకు ప్రత్యామ్నాయం చూడాలన్నారు.

విద్యుత్సౌధ లులపై ప్రధాని విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 15 కొత్త విద్యుత్ కేంద్రాలను నెలకొల్పేందుకు గాను ప్రైవేటు రంగానికి కేంద్రం సూచించిన ప్యాకేజి పథకాన్ని సమీక్షించవలసిందిగా ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ కోరారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, ప్యాకేజి పథకంలోని పన్ను రాయితీ కారణంగా కేంద్రం ప్రతిపాదనకు ప్రజలనుంచి రంగం అంత సుముఖత చూపలేదని ఆయన అన్నారు. ఇంధన శాఖ ఈ విషయాన్ని పరిశీలించి యిబ్బందులను తొలగించాలన్నారు.

రాష్ట్ర విద్యుత్సౌధలలు సరిగా పని చేయకపోవడాన్ని విమర్శిస్తూ, వీటివలన మెరుగు గాకపోతే కనీసపక్షం దాదులకు నిరాఘాటంగా విద్యుత్ సప్లయి చేయాలనే 7 ప్రణాళిక లక్ష్యాన్ని సాధించటం సాధ్యం కాక పోవచ్చని శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు.

విద్యుత్తు ఉత్పత్తిని పెంచడం అవసరమంటూ రాష్ట్రాలు విద్యుత్కేంద్రాలు ఉపయోగించుకోవటం తామే ప్రాధాన్యతను యిస్తున్నామనో అశ్చర్యంగా పుందని, ఉద్యోగవర్గాలకర్పించేకంటే విద్యుత్ ఉత్పాదనకు తీవ్రంగా కృషిచేస్తున్నామనీ అయన విమర్శించారు.

విద్యుత్ ఉత్పత్తిలో దాగ కృషి చేసినందుకు ఆంధ్రప్రదేశ్‌కు, మరో రెండురాష్ట్రాలకు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ శీర్షాలు బహూకరించారు.

రాజీవ్‌తో నేడే బర్నాలా చర్చలు

చండీగఢ్, జనవరి 15 : ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సుర్జిత్ సింగ్ బర్నాలా మధ్య సర్వతోముఖ చర్చలు జరిపే అవకాశం చాలా కీలక సమయాన ఇక్కడి పరిణామాలు దారితీస్తున్నాయి.

మొత్తంపంజాబ్ సమస్యను సమగ్రంగా పరిష్కరించటానికి రాజకీయేతర శ్రీ బర్నాలాను ప్రధాని ఆహ్వానించారు.

చండీగఢ్ నుండి గురువారం సాయంత్రమే శ్రీ బర్నాలా ఢిల్లీబయలుదేరి వెళ్ళారు. ఆయనతో పాటు చర్చలలో సహాయపడటానికి శ్రీ బల్వంత్ సింగ్ కూడా వెళ్ళారు.

అయితే రేపటి సమావేశంలోనే మొత్తం అన్ని సమస్యలు పరిష్కారం కావనీ, ఇటువంటి సమావేశాలు మరికొన్ని జరిగే అవకాశముందని అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి.

బలిదాన్ జాతా

తన ఉద్యమంలో మొదటి దశలో భాగంగా ఫిబ్రవరి 1న అమృత్‌సర్ నుండి ఢిల్లీకి 100 మంది సభ్యులతో "బలిదాన్ జాతా" జరుపుతామని రాష్ట్రీయ సురక్షా సమితి ప్రకటించింది.

రిపబ్లిక్ దినోత్సవాల బహిష్కరణకు ముస్లిం మద్దతు

హైదరాబాద్, జనవరి 15 : బాబ్రీ మసీదు వివాదం సందర్భంగా ముస్లింలు తమ నిరసన వ్యక్తం చేయడానికి రిపబ్లిక్ దినోత్సవాలను బహిష్కరించాలని మజ్లిస్ పదవులను ముస్లిం-ఇత్తేహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు సలాహుద్దీన్ ఒవైసీ గట్టిగా సమర్థించారు.

కాంగ్రెస్-ఐ మద్దతుతో హైదరాబాద్ నగరపాలక సంస్థలో ముస్లిం అధికార పార్టీగా వ్యవహరిస్తున్నది.

రిపబ్లిక్ దినోత్సవాలను బహిష్కరించాలని జనతా పార్టీ పార్లమెంటు సభ్యుడు శ్రీ సయ్యద్ షాబుద్దీన్ ఇచ్చిన పిలుపు, నిరసన వ్యక్తం చేయడానికి తగినదేనని, ప్రజాస్వామ్యం దృష్ట్యా చూసినా సమర్థనీయమేనని శ్రీ ఒవైసీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

కాని శ్రీ షాబుద్దీన్‌తో కలిసి జాతీయ సంయుక్త ప్రగతిశీల కూటమి వాళ్ళకు సంబంధించిన అధికార కార్యక్రమాలను మాత్రమే ముస్లింలు బహిష్కరించాలని ఆయన తమకు స్పష్టం చేశారని శ్రీ ఒవైసీ వివరించారు. అధికార కార్యక్రమాలతో సంబంధం లేకుండా ముస్లింలు విడిగా రిపబ్లిక్ దినోత్సవాలు జరుపుకోవాలని శ్రీ షాబుద్దీన్ సూచించారని శ్రీ ఒవైసీ ఆ ప్రకటనలో తెలిపారు.

ముస్లింలువిడిగా జరుపుకునే రిపబ్లిక్ దినోత్సవాలను కూడా ఎటువంటి ఆర్భాటం లేకుండా, నిరాడంబరంగా జరుపుకోవాలని ఆయన సంతో షించారని శ్రీ ఒవైసీ విలేకరులకు తెలిపారు. ఉత్సవాలు నిరాడంబరంగా జరుపుకోవడంలో ఉద్దేశం మాహ్యదయాలు దాచి పెట్టడమే ఉన్నాయని చెప్పరాదని అని శ్రీ ఒవైసీ తెలిపారు.

బాబ్రీమసీదు కార్యావరణ సమితి కీలకమైన బహిష్కరణ విధానాలలో ఎం.బి.ఎం. (ముస్లిం) దాస్వాధీనమని శ్రీ ఒవైసీ పేర్కొన్నారు.

రిపబ్లిక్‌దినోత్సవాలకు ముందుగానే ముస్లింల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని దాత్రిమసీదు – రామజన్మభూమి వివాదాన్ని పరిష్కరించాలని శ్రీ ఒవైసీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి విజ్ఞప్తి చేశారు.

పంజాబ్‌లో మరో 11 మంది బలి

చండీఘడ్, జనవరి 15 : పంజాబ్‌లో గత 24 గంటలలో మొత్తం 11 మంది నిహతులయ్యారు. వీరిలో ఏడుగురు ఆక్రమ ప్రవేశకులు.

జలంధర్ జిల్లా, కార్తార్‌పురాలో జరిగిన కాల్పులలో ఒకరుమరణించారు 6గురు గాయపడ్డారు.

కల్నల్ సహా ఇద్దరు హతం

అమృత్‌సర్, జనవరి 15 : ఇక్కడికి 55 కిలోమీటర్ల దూరాన కలపట్టి ప్రాంతానికి చెందిన ఘరియాలా గ్రామంలో టెర్రరిస్టులని చెప్పబడుతున్న పది మంది సభ్యుల ముఠా కర్ణాటక లోని బెల్గాంలో సదాతిదళ శిక్షణా పాఠశాలలో పనిచేస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ సంత్ ఠుల్లర్) (42)ను, ఆయన సహరదలను కాల్చి చంపింది.

కల్నల్ ఠుల్లర్, సోదరుడు, ఢిల్లీ పోలీసు శాఖలో ఏ.ఎస్.ఐ.గా పని చేసి రిటైరైన, హర్‌బన్స్ సింగ్ (40) అతని కుమార్తె కన్వల్‌జీత్‌కౌర్(17) ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డారు, వారిని ఇక్కడ గురుతేజ్ బహదూర్ ఆస్పత్రిలో చేర్చారు.

అవతార్‌సింగ్ బ్రాహ్మనాయకత్వంలోని తీవ్రవాదులు ముఠా 'తత్ ఖల్సా' రాం హత్యలు తాను చేసినవేనని చెప్పుకున్నది. బ్రాహ్మను పట్టిచ్చిన వారికి రు 10క్ష బహుమతి ఇస్తామని లోగడ ప్రకటించి వున్నారు.

స్వర్ణ దేవాలయంలో సైనిక చర్య జరిగినప్పుడు ముక్తసర్‌లో ప్రార్థనా స్థలాన్ని అపవిత్రం చేసినందుకు లెఫ్టినెంట్ కల్నల్‌ను శిక్షించినట్లు ఈ ముఠా హత్యా స్థలంలో వదలి పెట్టిన ఒక చీటీలో ఉన్నది.

కల్నల్ ఠుల్లర్ తన తల్లితండ్రులు, సోదరులతో గడపడానికి గ్రామానికి వచ్చారు. ఆయన తిరిగి జనవరి 17న తను పనిచేసే స్థలానికి వెళ్ళిపోవాల్సి ఉన్నది.

ఆయన భార్య, ఇద్దరు కుమారులు. వృద్ధుడైన తండ్రి, సోదరులు కుటుంబంలోని మిగతావారు దాడిలో తమ ప్రాణాలు కాపాడుకున్నారు.

ముఠాసభ్యులు తమ ఇంటిని చుట్టుముట్టి అన్నివైపులనుండి దాడిచేయడం ప్రారంభించగానే తన సోదరుడు, కుటుంబంలోని ఇతరసభ్యులు తలుపులు మూసివేశారని కల్నల్‌ఠుల్లర్‌సోదరుడు శ్రీ హర్‌బన్స్‌సింగ్ తెల్పారు.

అయితే ముఠా సభ్యులు తలుపులు బద్దలు గొట్టి లోపల ప్రవేశించి కల్నల్ ఠుల్లర్‌ను దగ్గరలో నుండి కాల్చి చంపారని, తన భార్య కువంత్‌కౌర్ ఆస్పత్రికి వెళ్ళేదారిలో మరణించిందని ఆయన చెప్పారు.

గ్రామంలో పోలీసులు, భద్రతా దళాల వివిధ్లు, చాకిలు ఉన్నప్పటికీ వారుతమ రక్షణకురాలేదని శ్రీహర్‌బన్స్ ఆరోపించారు.

ఇది ఇలా వుండగా అమృత్‌సర్‌లో పోలీసులు భద్రితాదళాలు కలిసి ముగ్గురు టెర్రరిస్టులను పట్టుకున్నారు.

రెబీరో తిరస్కృతి

రాష్ట్రం నుండి సి.ఆర్.పి.లను తొలగించమన్నవారి డిమాండ్‌ను డి.జి.పి. శ్రీ రెబీరో తిరస్కరించారు. ఈ కోర్కెను అంగీకరిస్తే యితర పరిణామాలుంటాయని ఆయన అన్నారు.

సి.ఆర్.పి.లు, రాష్ట్ర పోలీసుల పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నారనీ, ప్రస్తుతం టెర్రరిస్టులు చాలా తగ్గారనీ అమాయకులైన పిల్లలు, స్త్రీలను కూడా చంపేస్థాయికి దిగజారారని శ్రీ రెబీరో అన్నారు.

వాతావరణం

గరిష్ఠ ఉష్ణోగ్రత	28 డి.సె.
కనిష్ఠ ఉష్ణోగ్రత	13 డి.సె.
గాలిలో తేమ	51 శాతం

తెలుగుగంగపై చర్చలకు ఎన్టీఆర్

న్యూఢిల్లీ, జనవరి 15 : తెలుగుగంగ ప్రాజెక్టుపై తమ రాష్ట్రానికి, కర్నాటకకు మధ్య తలెత్తిన తగాదాపై ఎలాంటి రిఫండ్‌షేబుల్ సమావేశంలైన పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సుముఖతను వెల్లడించారు. తాను పాల్గొనే అవకాశము లేదని ఆయన అనలేదు.

విలేకరుల సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "అహ్వానం రానివ్వండి. దాని విషయం ఆలోచిస్తాను" అన్నారు. అయితే కృష్ణాజలాల తగాదాపై బచావత్ అవార్డును అమలు జరుపాలని ఆయన కోరారు. ఈ విషయంలో తమ రాష్ట్రం చాలా స్పష్టంగా వుందని ఆయన అన్నారు.

సంబంధిత ముఖ్యమంత్రుల సమావేశం జరుగకుండా తెలుగుగంగ సమస్యను పరిష్కరించడానికి నీటిపారుదల మంత్రి శ్రీ శంకరానంద్ అన్నట్లు వెలువడిన వార్తను ఆయన దృష్టికితేగా శ్రీ రామారావు పైవిధంగా అన్నారు.

ఇప్పటికే సాధ్యమైనన్ని పనులు పూర్తిచేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ జె.బి. పట్నాయక్‌కు తెలిపారు.

ఇప్పటికే పూర్తయిన పనులు, ఇంకా పూర్తి కావలసిన పనులు, వాటి అంచనా వ్యయం, ఇప్పటి వరకు ఖర్చు అయిన మొత్తం వివరాలతో కూడిన నివేదికను ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు అందజేశారు.

సచివాలయంలో ప్రవేశంపై ఆంక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15 : రాష్ట్ర సచివాలయంలో పనుల కోసం వచ్చే వారి సంఖ్యను క్రమబద్ధం చేసేందుకు శాంతి భద్రతలను, క్రమశిక్షణను పర్యవేక్షించేందుకు ఐ. పి. ఎస్. కేడర్ అధికారిని నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదనిన్యాయ శాఖమంత్రి శ్రీ హెచ్. బి. నర్సింగరావు గురువారం నాడు విలేఖరులకు తెలిపారు.

పరిపాలనా వ్యవస్థలో తీసుకొని రావలసిన సంస్కరణల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన ప్రకటించారు.

పరిపాలన సంస్కరణలకు సంబంధించి ముగ్గురు ఉన్నతాధికారుల సంఘం ఇచ్చిన నివేదికను పరిశీలించేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటయిందని ఆయన చెప్పారు.

ప్రస్తుతంకే నివేదిక. శ్రీ ఉపేంద్ర నివేదికలను పరిశీలించి సర్వీసు కార్యదర్శి శ్రీమతి సతీనాయర్, ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ యుగంధర్, న్యాయశాఖ కార్యదర్శి శ్రీ జగన్నాథరావులతో కూడిన అధికారుల కమిటి ఒక నివేదికను ఇచ్చిందని మంత్రి తెలిపారు. అధికారులనివేదికలోని అయా అంశాలఅమలు సాధ్యాసాధ్యాలు గురించి ముఖ్యమంత్రితో ఎనిమిదిసార్లు సమావేశం, కూలంకషంగా చర్చలు జరిగాయని చెప్పారు.

అ తర్వాత నివేదికలోని సిఫార్సులను పరిశీలించి మంత్రి వర్గానికి తుది నివేదిక ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పడిందని, తమతో సహా మంత్రులు శ్రీ పి. మహేంద్రనాథ్, శ్రీ పి. ఇంద్రారెడ్డి, డాక్టర్ ఎం.ఎస్. ఎస్. కోటేశ్వరరావు, శ్రీ వై. రామకృష్ణుడు అందులో సభ్యులని ఆయన తెలిపారు.

మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే ఒకసారి సమావేశం జరిపిందని, వివిధ అంశాలను జాగ్రత్తగా పరిశీలించడానికి కొంత వ్యవధి పట్టుతుందని ఆయన అన్నారు. ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ సచివాలయంలోఅవినీతినుకట్టడానికోసం ఏర్పడ్డ గట్టి అంశంపట్ల అక్కడ పనిచేస్తున్నదని, అదే పద్ధతి ఇక్కడకూడా అమలుచేయాలని అనుకుంటున్నామని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ నర్సింగరావు చెప్పారు.

సచివాలయంలో పత్రికా విలేకరులు అయా అధికారులను, మంత్రులను కలుసుకోవడంపై ఆంక్షలు విధిస్తారని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలలో వాస్తవం ఉందా లేదా అని అడుగగా మంత్రిఖండించలేదు, ధృవపరచలేదు.

ఇంకా ఆవిషయం ఏమీ చర్చించలేదని ఆయన అన్నారు. అ పని పెట్టాలని ఆలోచిస్తున్నారా లేదా అని అడిగితే అది తాము ఇప్పుడే చెప్పలేమని, కనుక్కొని తర్వాత చెబుతామని అన్నారు.

పొరుగు వారు పస్తులు విశ్వామిత్ర

న్యూఢిల్లీ, జనవరి 15 : 'అత్యుదయం' ధారావాహికపై నిర్మించబోయే "విశ్వామిత్ర" చిత్రం హిందీ అనువాదంలోకూడా తానే నటిస్తానని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గురువారం తెలియచేశారు.

న్యూఢిల్లీ పత్రికావిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ రామారావు తన "విశ్వామిత్ర" చిత్రవిశేషాలను, "నా దేశం" పత్రిక నడపాలన్న నిర్ణయాన్ని వివరించారు.

ఈ చిత్రంలోతాను పోషించనున్న విశ్వామిత్ర పాత్రను గురించి వారికి సవివరంగా తెలియచేస్తుండగా, ఒక పాత్రికేయుడు మధ్యలో జోక్యం చేసుకొని మేనక, శకుంతల పాత్రలను ఎవరూ పోషిస్తున్నారనిఅడిగాడు. 'నన్నెందుకు మళ్ళీ పెనక్కు లాగుతారు చెప్పనివ్వండి' అని సమాధానమిచ్చిన శ్రీ రామారావు తనవివరణ పూర్తయిన తర్వాత ఆ సందేహాన్ని ప్రస్తావించి.'చాలా మంది నటీనటులను నాకు పోన్ చేస్తున్నారు. అయితే వారి యోగ్యతలు, అర్హతలమీద ఎంపిక ఆధారపడి వుంటుంది" అని చెప్పారు.

రు. 25కోట్లు వస్తాయి

సినిమా నిర్మాణంలో ఆర్థిక పరమైన అంశాలను ఒక విలేకరి ప్రస్తావించగా- "మీరు వ్యాపారాన్ని గురించిపరిశీలిస్తారు కనుక : నాచిత్రాన్ని నేను అప్పుగ తీయలేను" అని తమకిమని జవాబిచ్చిన ముఖ్యమంత్రి తర్వాత దీన్ని విపులీకరిస్తూ ఈ చిత్రం రు. 25కోట్లు తెచ్చిపెట్టగలదని అశిస్తున్నట్లు తెలియచేశారు.

చెక్‌పోస్టులపై ఎసిబి దాడులు

హైదరాబాద్, జనవరి 15 : నెల్లూరు జిల్లాలోని తడ, నాయుడుపేటలపట్ల ఉన్న వాణిజ్యపన్నుల చెక్‌పోస్టులపై అవినీతి నిరోధకశాఖ అధికారులు అకస్మిక దాడులు జరిపారు.

ఈ దాడులలో పలు అవకతవకలు బయటపడ్డాయనీ, నిందితులపై చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని అవినీతి నిరోధకశాఖ డైరెక్టరు జనరల్ శ్రీ సుశీల్ కుమార్ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

పోలీసుకస్టడీలో షేర్‌సింగ్

న్యూఢిల్లీ, జనవరి 15 :

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ హత్యకు జరిగిన కుట్రలో 6వ నిందితుడు, కరుణిదాసింగ్ కిల్లర్ యిచ్చిన వ్యక్తి అయిన షేర్‌సింగ్‌ను 30రోజులు పోలీసు కస్టడీలో వుంచుతూ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు. తక్కిన ముద్దాయిలు ఈనెల 29వరకు జుడిషియల్ లాకప్‌లో వుంటారు.

12వ సినియర్ మహిళా క్రికెట్ పోటీలను గురువారం ఉదయం సికింద్రాబాద్‌లోని జింఖాన గ్రౌండ్స్‌లో అటవీ శాఖ మంత్రి శ్రీ మహీపాల్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గీతారెడ్డిని, కార్యదర్శి శ్రీధరి జ్యోతిని కూడా చూడవచ్చు.



సమారాధనలో అక్రమాలపై విచారణకు హైకోర్టుజడ్జినినియమిస్తారా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15: తెలుగు మాగాణి సమారాధన పేరిట చల్లపల్లి భూముల పంపిణీలో జరిగిన అవకతవకలపై హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మన్నెన్నడూ ఎవరూ చేయని విధంగా చల్లపల్లిలో మిగులు భూములను తమ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసినట్లు రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి చేసిన ప్రకటనను శ్రీ కృష్ణారావు ప్రస్తావిస్తూ, ఈ భూముల పంపిణీలో జరిగినఅవినీతి, అక్రమాలు, అధికారులు చేసిన అన్యాయాలు, తెలుగు దేశం పార్టీ నాయకులు చేసిన అవకతవకలు విచారణకు ముఖ్యమంత్రిచే చెప్పి రెవిన్యూ మంత్రిపైకోర్టు న్యాయమూర్తిని నియమిస్తారా అని ప్రశ్నించారు.

శ్రీ పి. వి. నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 1972లో కాంగ్రెస్ ప్రభుత్వం భూస్వాధీనం చట్టాన్ని తీసుకువచ్చిందనీ, 1974లో శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా లక్షలాది ఎకరాల మిగులు భూమి నిరుపేదలకు పంపిణీ చేశారని ఆయన చెప్పారు.

చల్లపల్లి రాజా మిగులు భూములను దర్బార్ కర్మాగానికి ప్రాయదం చేసి, కోర్టు లావాదేవీలలో దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం పంచలేదనీ, ఈ భూములు ప్రభుత్వానివేనని కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం తెలుగు మాగాణి సమారాధన పేరిట ఈ భూములను పంచిందని శ్రీ కృష్ణారావు వివరించారు.

చల్లపల్లి మిగులు భూముల పంపిణీలో జరిగిన అక్రమాలను శ్రీ కృష్ణారావు గుడువారం ఒక పత్రికా ప్రకటనలో ఇలా వివరించారు:

"ముఖ్యమంత్రి శ్రీ రామారావు చల్లపల్లిలో పర్యటనలో రు.2కోటితో సమారాధన స్థూపాన్నికట్టించి, ఐదు లక్షలు ఖర్చుచేసి, అర్భాటంగా ఆర్భాటము చేశారు. ఏడునిముషాలకు ఏడులక్షలు ఖర్చు అయినట్లే. పత్రికలలో వచ్చిన వ్యాఖ్యలను జాగ్రత్తగా లోతుగా పత్రికలను పరిశీలించి ఆదాయం యిచ్చే రెవిన్యూమంత్రిగారు చదువరుండా వుంటారా? మాగాణిసమారాధనలో మధ్య మంత్రి 300మందికి పేదలకు యిచ్చిన పట్టాలను తరువాత రద్దు చేయించారు. అక్రమణతో చట్టపరిధిలో హరిజన, గిరిజన పేదలకు పట్టాలిస్తామని పంపిణీ చేశారని ఆయన చెప్పారు.

పెనుకదడిన తరగతుల వారికి భూములు ఇవ్వలేదు. అర్థికంగా దారిదపడుచున్న నిరుపేదలకు యివ్వదంనిన వాటా ప్రకారం ఇచ్చారా! భూములున్నవారికి ఎంత మందికి యిచ్చారు! కాంగ్రెసకు చెందిన వారి పట్టాలను ఎందుకు రద్దు చేశారు? రద్దుచేసిన పట్టాలను ఎంతమంది తెలుగుదేశం పార్టీవారికి ఇచ్చారు? అక్రమణదారులున్న పేదలకు పట్టాలు ఎందుకు యివ్వలేదు? ఈ విషయాలపైన మంత్రిగారు ఎప్పుడైన ఆలోచించారా? పేదలు పెట్టుకొన్న పిటిషనులను చూశారా? అని శ్రీ కృష్ణారావు ప్రశ్నించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలవ్యక్తులు శ్రీ వెంగళరావుగారు వేసిన కమిటీ తిరిగివచ్చిన తరువాత ఏ పేదికనను ముఖ్యమంత్రికి పంపగా విచారించమని కలెక్టర్లను ఆదేశించారు. డిప్యూటి తహసీల్దారు శ్రీ భాషాను విచారణ అధికారిగా వేశారు. ఆయనగ్రామాలలో విచారించగా పంపిణీలో చాలా అక్రమాలు జరిగినట్లు తేలాయి.

మొదకనపల్లి గ్రామములో శ్రీరామా విచారణ చేస్తుండగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మొదకనపల్లి గోపాలకృష్ణయ్య వున్నవారికి యిచ్చిన పట్టాలగురించి చెప్పుంటగా తెలుగుదేశం పక్షపాతపాలన వ్యతిరేకంగాఈ నెం17న జరిపేనిరసన ప్రదర్శనను విజయవంతం చేయవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వమొండి, అసమర్థ, నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా ఈ ప్రదర్శనలు జరుపుతున్నట్లు శ్రీ కృష్ణారావు గుడువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెం 17న విజయవాడలో ప్రహ్మాండమైన ప్రదర్శనను జరుగుతుందనీ జిల్లా కేంద్రాలలోనిరసన ఉనికి గింపుజరిపి కలెక్టరుకుపినతి పత్రాలు సమర్పించబడతాయని ఆయన చెప్పారు.

ప్రతిదాన్ని రద్దుచేయడం ముఖ్యమంత్రి ఏక సూత్రంగా పెట్టుకొన్నారనీ ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తున్నందున పరిపాలన స్థంభించి పోయిందనీ తెలుగుదేశం పార్టీలోను, ఆ పార్టీ నడిపే ప్రభుత్వంలో అవినీతి పెచ్చుపెరిగి పోయిందని శ్రీ కృష్ణారావు ఆరోపించారు. రాష్ట్రంలో అకలిచావులు లాకప్‌లో మరణాలు, వరకట్నంచావులు వర్ధిల్లుతున్నాయి. హత్యలు నిత్యకృత్యాలైపోయాయని ఆయన పేర్కొన్నారు.

పాక్ అణ్వస్త్ర నిర్మాణ సన్నాహాలు

న్యూయార్క్, జనవరి15: అఫ్ఘన్ సమస్య వాషింగ్టన్‌కు అంతోళన కలిగిస్తున్న అణ్వస్త్ర నిర్మాణ సన్నాహాలు గురించి చర్చించడానికి తన్నతో అమెరికా అధికారి ఇస్లామాబాదుకు యీ వారాంతంలో బయలుదేరి వెళతారు.

ఆ అధికారి పేరు సైరస్ అర్మకాస్ట్ రాజకీయ వ్యవహారాల కాన సహాయ మంత్రి, శుక్రవారంనాడు వెడుతున్నారు. రెండురోజులుంటారు.

అఫ్ఘన్‌స్థాన్‌లో రాజకీయ పరిష్కార సాధనకు రష్యా సాగిస్తున్న ప్రయత్నాల పట్ల ఒకే విధమయిన వైఖరి ప్రదర్శించడానికి వీలుగా సమాలోచనలు సాగుతాయి.

గత అక్టోబరులో శ్రీ రీగన్ కాంగ్రెసుకు పాకిస్థాన్‌వద్ద అణ్వస్త్రాలు లేవని స్పష్టం చేశారు, అయినాబాలా మంది అమెరికా ప్రవీణులు పాకిస్థాన్ అణ్వస్త్ర నిర్మాణం పూర్తిచేసే స్థితిలో వుందని భావిస్తున్నారు. అమెరికా గూఢచారి వ్యవస్థలు కూడా అదే అభిప్రాయంతో వున్నాయి.

అమెరికన్ ప్రవీణుడు శ్రీ హెరాల్డ్ ఫ్రేమన్ పాకిస్థాన్ అణ్వస్త్ర నిర్మాణ లక్ష్యం సాధించబోతోందని గత నెంలో ప్రకటించాడు. అవసరమయిన టెక్నాలజీ అంతా అందుబాటులో వుందని తెలిపాడు, సెప్టెంబరు 18–21 మధ్య పాకిస్థాన్ అణుశక్తి సాధనం పరీక్షించిందనీ, వాషింగ్టన్ పోస్ట్ గత నవంబరులో ఒక వార్త ప్రచురించింది.

ఏమయినా రీగన్ యిచ్చే పత్రం సమాచారం కాంగ్రెసుకువాలాముఖ్యం. దానిని ఆధారంగా చేసుకుని సైనిక ఆర్థిక సహాయ పథకం గురించి, కాంగ్రెసు పరిశీలిస్తుంది. ఆ పథకం వచ్చే అక్టోబరు నుంచిఅమలు జరుగుతుంది. కాంగ్రెసుకు త్వరలోనే ఏ తరహా అయుధాలు ఇస్లామాబాదుకు యిచ్చేది తెలియజేస్తారు.

అఫ్ఘన్ ప్రభుత్వం పోరాట విరమణ గురించి గెరిల్లాలకు యిటీవల ఒకప్రతిపాదన చేసింది. రష్యా కూడా సైనిక పుపసంహరణపై పస్పందం సరళమని బాంబిస్తున్నట్లు తెలిపింది. కనుక పాకిస్థాన్, అమెరికాలు ఒకేపైఖరి పనలంబించాలని వాషింగ్టన్ భావిస్తున్నది. ఆ విషయం కూడా శ్రీ అర్మాకాస్ట్ చర్చిస్తాడు.

ఇంతకూ రష్యా రాజీకోసం చిత్తశుద్ధితో ఆ ప్రతి పాదన చేసిందా లేక గెరిల్లా బలాలకు సడ్డకు దాగా తగ్గిపోయేట్లు చూడాలనిభావించిందా అన్నది సందేహంగా వున్నట్లు రెండు దేశాలలోను కూడా భావిస్తున్నారు.

సమితి అధ్వర్యంలో పాకిస్థాన్ అఫ్ఘన్‌స్థాన్‌లు డిసెంబరు 11న జెనీవాలో తిరిగి చర్చలుసాగిస్తాయి.

సినిమాహాళ్ళ వద్ద పోలీసుల "యాక్షన్"

హైదరాబాద్, జనవరి 15: "తండ్రి కొడుకుల బాలెంస్ చిత్రం ప్రదర్శిస్తున్న స్థానిక సంగం థియేటర్‌వద్ద గుడువారంనాడు బాంబ్రిక్షణ అభిమానులు రాళ్లు, కర్రలు, ఇతర మారణాయుధాలతో ప్రేక్షకులపై దాడి జరిపారని, పోలీసులు కూడా ప్రేక్షకులపైనే లాఠీంతో విరుచుకు పడ్డారని ఆలిండియా కృష్ణవేన సగర విభాగం నేడొక పత్రికా ప్రకటనలో ఆరోపించింది.

ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ

ఇ. నెం. 10-2-289/120/1, పి.ఎస్. నగర్ (శాంతినగర్)

హైదరాబాదు-500457

ప్రకటన

ఈ క్రింది ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

వరుస నెం.	ఉద్యోగంపేరు	ఖాళీ సంఖ్య	రిజర్వేషన్	అర్హతలు & స్కేలు
1	2	3	4	5
1)	జూనియర్ అసిస్టెంట్లు	6	ఎస్‌సి–2 బిసి'ఎ'–1 బిసి'బి'–1 బిసి'సి'–1 ఓసి – 1 ఓసి (మాజీ సైనికోద్యోగులు) –1 ఎస్‌టి –1	కనిష్ఠం ఎస్.ఎస్.సి. (గార్డియేట్లు హెడ్ ఆఫీసులో వున్న ఖాళీలకు పరిశీలించబడతారు) రు. 425 – 650
2)	జూనియర్ అసిస్టెంటు (అకౌంట్స్)	1	బిసి'ఎ'–1	కామర్స్‌గ్రాడ్యుయేట్‌వుండి అకౌంట్స్ మరియు వగడు వ్యవహారాలలో ఒక సంవత్సరం అనుభవం వుండాలి. రు. 425 – 650
3)	టైపిస్టు	1	బిసి'ఎ'–1	ఎస్.ఎస్.సి మరియు ఇంగ్లీషు టైపు రైటింగు నందు హయ్యర్ గ్రేడు
4)	ఎల్.డి. టైపిస్ట్	2	బిసి'ఎ'–1 ఎస్‌సి –1	ఇంటర్మీడియట్‌తో పాటు ఇంగ్లీషు టైపు రైటింగు హయ్యర్ గ్రేడు మరియు షార్ట్‌హ్యాండ్ లోయర్ గ్రేడు రు. 425 – 650
5)	క్లర్క్-కం-టైపిస్టు	2	ఓసి –1 ఎస్‌సి –1	ఎస్ఎస్‌సితో పాటు ఇంగ్లీషు టైపు రైటింగ్ నందు హయ్యర్ గ్రేడు
6)	స్టోర్ కీపర్	1	ఎస్‌టి –1	ఎస్.ఎస్.సి. రు. 350 – 550
7)	కాలెటర్	1	ఓసి –1	ఎస్.ఎస్.సి.తో పాటు బుక్ బైండింగ్‌నందు ఐ.టి.ఐ. సర్టిఫికేటు గల్గివుండాలి అన్ని రకాల కుట్టుపనితెలిసివుండాలి బ్రెయిలీ తెరిసి వుండాలి. రు. 650–550 (సాధ్యమైనంగా అంధత్వంగలవారు దరఖాస్తు చేయవచ్చును)
8)	ప్రూఫ్‌రీడర్	1	ఓసి–1	కనిష్ఠం ఇంటర్మీడియట్ (గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యత ఇవ్వబడును) తెలుగు, ఇంగ్లీషులో పరిజ్ఞానం గల్గి వుండాలి. ఇంగ్లీషు కాంట్రాక్షన్‌లో సహా బ్రెయిలీ తప్పనిసరి, బ్రెయిలీ నందు పరిజ్ఞానం తప్పనిసరిగావుండాలి. అంధులు మాత్రమేదరఖాస్తు చేయాలి. రు. 450-700
9)	కాపీ హోల్డర్	1	ఓసి-1	కనిష్ఠం ఎస్.ఎస్.సి. అందు పై వుండి వికలాంగులై వుండి రెండు చేతులు మంచి స్థితిలో వుండాలి. రు. 350-550
10)	అటెండర్లు	3	బిసి 'సి' ఎస్‌టి-1 ఓసి-2 బిసి'ఎ'-1 బిసి'డి'-1	(1) 8వ వరకతి పాసై వుండాలి రు. 290-425
11)	వాలెంటర్	2	ఓసి-1 ఎస్‌సి,1	5వ తరగతి పాసై వుండాలి రు. 290-425
12)	స్వీపర్	4	ఓసి-2 ఓసి(పి. హెచ్)-1 బిసి 'బి'-1	అక్షరాస్యత గల్గివుండాలి రు. 290 – 425
13)	జూనియర్ టెక్నికల్ అసిస్టెంటు	1	ఓసి-1	ఎస్ఎస్‌సితోపాటుసివిల్ డ్రాయింగ్ నందు ఐటిఐ పాసైవుండి అప్రెంటిషిప్ ట్రయినింగ్ గల్గివుండాలి. రు. 530/850

2) వయస్సు: 34 ఏండ్లలోపు వుండాలి.

నిర:- అంగవైకల్యంగలవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, దరఖాస్తులు తెల్ల కాగితంపై పూర్తి బయోడాటాతోపాటు అర్హతలు. అనుభవం, పుట్టిన తేదీ, కులం, ఎస్, నెం. మరియు ఏ గ్రూపునకు చెందినది (అగడు/అమె) వగయిరా వివరాలు ఇస్తూ ఈ క్రింది చిరునామాకు 23–1–1987 సా. 5 గం. వరకు లేదా అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.

(సం) మేనేజింగ్ డైరెక్టర్

అలుగు సమాచారం RO No. 141.5/TS/C4/Ad II/87

మహిళా క్రికెట్ పోటీలో ఆంధ్రప్రదేశ్ విజయం

హైదరాబాద్, జనవరి15: పన్నెండవ జాతీయ మహిళా క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలలో నేడు జరిగిన మొదటిరౌండ్‌మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళలజట్టుతమిళనాడు జట్టుపై10వికెట్ల తేడాతో పనవిజయం సాధించింది.

తమిళనాడు జట్టు 17. 5 ఓవర్లలో కేవలం 42 పరుగులకే అంతా అవుటయ్యారు. ఆంధ్రప్రదేశ్ జట్టు 8.2 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 44 పరుగులు చేసి విజయం సాధించింది.

ఆంధ్రప్రదేశ్‌జట్టులోని అనూరాధ మిన్నల్‌డుమారా4. నలక 2 వికెట్లు పడగొట్టారు. ఆంధ్రప్రదేశ్ బ్యాటింగ్‌లో వి.విజయలక్ష్మి 28 పరుగులు, హేమబిందురెడ్డి 8 పరుగులుచేసి అవుట్ కాకుండా నిలిచారు.

రాష్ట్రవ్యాప్తంగా మండల కార్యాలయాలు ప్రారంభం

ఆదోని, జనవరి 15 ఆదోని, కొత్తపాలం, పెద్దకడబూర్ మండలం పరిషత్ కార్యాలయాలను ఆయాస్పెషల్ ఆఫీసర్లు గురువారంనాడు ప్రారంభోత్సవం చేశారు.

ఆదోని మండల పరిషత్‌కార్యాలయాన్ని ఆదోని ఆర్.డి.ఓ. స్పెషల్ ఆఫీసర్ శ్రీ వి.లక్ష్మీనారాయణ ప్రారంభించారు.

గ్రామాలు తక్కువే అయినా పరిపాలన ఎక్కువ అనీ, సిబ్బంది కష్టించి పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజలు మెచ్చేలా చేశారు చూడాలనీ, ప్రజలతో సమన్వయ పరచాలని సెంచుకోవాలని శ్రీ లక్ష్మీనారాయణ సిబ్బంది సభ్యులను ఉద్బోధించారు.

ఉన్న సిబ్బందిని మూడు మండలాలకు పద్ధతిగా చేయటం జరిగిందనీ ఉన్న పనులతోపాటు అదనంగా పాంఫిక సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ కొత్తగా చేర్చబడినప్పుడు అధికారులు విస్తృత పర్యటనం ద్వారా ప్రజలతో చక్కటి సంబంధాలు సెంచుకోవాలని ఎం.డి.ఓ. శ్రీ పిచారెడ్డి తమ స్వాగతోపన్యాసంలో అన్నారు.

అధికారులు, సిబ్బంది తక్కువే అయినా పనిభారం ఎక్కువ అని, సిబ్బంది కష్టించి పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజలు మెచ్చేలా చేశారు చూడాలనీ, ప్రజలతో సమన్వయ పరచాలని సెంచుకోవాలని శ్రీ లక్ష్మీనారాయణ ఎం.డి.ఓ. అధ్యక్షత వహించగా ఎం.డి.ఓ. శ్రీ పిచారెడ్డి తమ స్వాగతోపన్యాసంలో అన్నారు.

అధికారులు, సిబ్బంది తక్కువే అయినా పనిభారం ఎక్కువని, ఇంజనీరింగ్ సిబ్బందిలేకపోవడం మండలాలకు లోటనీ గిరిజనాభివృద్ధి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ గోవిందరెడ్డి అన్నారు.

అదిలాబాద్‌జిల్లాలో మహిళా క్రికెట్

హైదరాబాద్, జనవరి 15 పన్నెండవ జాతీయ మహిళా క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీల ప్రథమ రౌండ్ మ్యాచ్‌లో గుజరాత్, హర్యానాజట్లు విజయం సాధించాయి.

గుజరాత్‌జట్టు మధ్యప్రదేశ్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించింది, స్కోరు వివరాలు; మధ్యప్రదేశ్ 46.2 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు. గుజరాత్; 44.2 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 151 పరుగులు. ఈ పోటీలో గెలిచిన గుజరాత్ జట్టు ప్రి క్వార్టర్ ఫైనల్స్ శనివారం ఆంధ్ర ప్రదేశ్ జట్టుతో ఆడుతుంది.

మరోపోటీలోహర్యానాజట్టుఅస్సాంను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ప్రి క్వార్టర్ ఫైనల్స్‌లోహర్యానాజట్టు ఢిల్లీ జట్టుతో తలపడుతుంది. స్కోరు వివరాలు, అస్సాం; 33.1 ఓవర్లలో 93 పరుగులు. హర్యానా; 34 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 94 పరుగులు.

అదిలాబాద్‌జిల్లాలో

అదిలాబాదు, జనవరి 15 అదిలాబాద్ జిల్లాలోని మొత్తం 52 మండల పరిషత్‌లలో 51 కార్యాలయాలను నేడు లాంఛనంగా ప్రారంభించారు. స్థలం నిర్ణయం విషయంలో ఏర్పడిన వివాదం కృష్ణా జిల్లాలోమండల పరిషత్ కార్యాలయాన్ని నేడు ప్రారంభించలేదు, జిల్లాకలెక్టరుశ్రీలాల్‌లోకేష్ ఆదిలాబాదు పరిషుఅధికారులెవెన్యూ డివిజన్‌లో నేడు కొన్నిమండల పరిషత్ కార్యాలయాలను పంచర్యించారు, ఆయా మండలాలలో నియమించిన అధికారులు పదవీ బాధ్యతలను స్వీకరించారు. (కం)

సంద్యాలలో

సంద్యాల, జనవరి 15: సంద్యాలలో తల్లా సంద్యాల రెవెన్యూ డివిజన్‌లో సంద్యాల, అళ్ళగడ్డ, కోయిలకుంట్ల, బనగానపల్లిలండు17 రెవెన్యూ మండలాలలో తొలుతగా 17 ప్రజాపరిషత్ మండల కార్యాలయాలనుపంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు, ఇప్పటికి 90శాతం ఉద్యోగులను నియమించారు. ఈ కార్యాలయాలలో పనిచేసే వారిని పండలాలి వ్యక్తి అధికారులుగా నియమించారు. సంద్యాల-కె.కాపుకృష్ణయ్య సాయంపి.చంద్రశేఖరరెడ్డి గడివేముల ఎన్.కె. గణపతి, బండి ఆర్కుకూడు ఇ.పదాశివరెడ్డి, మహానంది ఎం.డి.ఎస్.ప్రసాద్.

ఈ కార్యాలయాలకు ప్రత్యేక అధికారులుగా ఈ కార్యాలయాలలో నియమించారు. సంద్యాల-కె.వెంకటావధి బండిఆర్కుకూడు -టి.ఆర్.ఎస్ మహానంది బదరీనాథ్, పాణ్యం వి.రమణ.

ఇంగ్లాండ్‌పై 5 వికెట్లతో ఆస్ట్రేలియా గెలుపు

పర్త్, జనవరి 15 : ఇంగ్లండ్-ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగిన అయిదవ అంతర్జాతీయ క్రికెట్ టెస్టు పోటీలో ఆస్ట్రేలియా జట్టు 65 పరుగుల తేడాతో విజయం సాధించింది.

స్కోరు వివరాలు : ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ 343. రెండవ ఇన్నింగ్స్ 261 పరుగులు.

ఇంగ్లాండ్ : మొదటి ఇన్నింగ్స్ 275. రెండవ ఇన్నింగ్స్ 264 పరుగులు.

మాన్ ఆఫ్ ది మాచ్ అవార్డు ఆస్ట్రేలియాకు చెందిన వాంటు పీటర్ టేలర్‌కు లభించింది.

రైల్వే డిగ్రీకాలేజి స్నాతకోత్సవం

హైదరాబాదు, జనవరి 15 : ఈ నెల 16 న లాలాగూడలోని రైల్వే డిగ్రీ కళాశాల మినీకాన్వకేషన్ జరుగనున్నది. జె.ఎన్.టి.యు.వి.సి. ప్రొఫెసర్ శ్రీ లక్ష్మీనారాయణ ప్రధాన వ్యాఖ్యానం చేస్తారు. డి.ఆర్.ఎం. సికింద్రాబాద్ మేనేజర్ శ్రీ పి. కె. శ్రీనివాసన్ బహుమతులు పంచిపెడతారు.

విద్యార్థులు 12, 15 తేదీలలో కాలేజి ఆఫీసు వేళ్ళలో వచ్చి ఎడ్మిట్ కార్డులు తీసుకోవచ్చు.

రు.1.5 లక్షల లూటీ

అహ్మదాబాద్, జనవరి 15 : నగరంలోని మణినగరు ప్రాంతంలోవున్న కంకారియా పరిసు సమీపంలో ప్రైవేట్ బాంక్ సౌరాష్ట్ర కాన్పై ముగ్గురు సాయుధులయిన యువకులు దాడిచేసి తుపాకితో బెదిరించి రు. 1.5 లక్షల డబ్బుదోచుకుపోయారు.

నాటుతుపాకితోవాడు పేల్చినపుడు ఒక వ్యక్తికు గాయపడ్డారనిపోలీసులుచెప్పారు.

సభలు–సమావేశాలు

సాయంకాలం 5 గంటలకు సుల్తాన్ బజారు సిటి కాంగ్రెసు ఆఫీసులో నగర కాంగ్రెసు (ఐ) కార్యవర్గ సభ్యులు, మాజీ ఎం.ఎల్.ఎ. వార్డు ప్రెసిడెంటు, మునిసిపల్ కార్పొరేటర్ల సమావేశం. శ్రీ పి. జనార్దనరెడ్డి ఎం.ఎల్.ఎ. అధ్యక్షులు.

* * *

సాయంకాలం 6–30 నుండి 8–30వరకు వెంగళరావు నగరు దగ్గర లోని శ్రీనివాస నగరు (పశ్చిమ)కమ్యూనిటి భవనంలో శ్రీ కాశ్యం అప్పలనాయుడు శ్రీ సద్భావనతోపన్యాసాలు. (ఈ నెల 31 వరకు)

* * *

సాయంకాలం 6 గంటలకు త్యాగరాయగాన సభలో ప్రముఖ పత్రికా సంపాదకులు శ్రీ ఎ.వి.కె. ప్రసాద్‌కు ఈ సంవత్సరపు ఉత్తమ సంపాదకుడుగా బంగారు పతకం బహూకరణ. అధ్యక్షులు డా. దాశరథి, ముఖ్య అతిథి జస్టిస్ వల్లా కొండయ్య.

* * *

ఉదయం 9 నుండి రాత్రి 9 దాకా 26వ తేదీ వరకు సిద్ధియంబడి బజారు పసంగి భవనంలో ఉచితంగా యోగ, అయస్కాంత, ప్రకృతి చికిత్సలు.

* * *

సాయంకాలం 5–30కి గగన్ మహల్ ఎ.వి. ఎడ్యుకేషనల్ సొసైటి ఆవరణలో వ్యవసాయ విశ్వవిద్యాలయం,బిసిఆర్.బి.ఎస్.ఎ.టి.సంయుక్త ఆధ్వర్యంలో రైతుల పండేపు నవీన తరువుల జన్నారెడ్డి వెంకటరెడ్డి స్మారకోపన్యాసం. పర్ రార్వరిచే.

భారత–రష్యా హాకి పోటీడ్రా

న్యూఢిల్లీ, జనవరి 15 : ఇందిరా గాంధీ స్మారక అంతర్జాతీయ గోల్డ్‌కప్ హాకి టోర్నమెంటులో నేడు భారత-రష్యా జట్ల మధ్య జరిగిన పోటీ డ్రా గా ముగిసింది. ఇరు జట్లు చెరొక గోలు చేశాయి,

అట ప్రథమార్థంలో రష్యా జట్టు ఒక గోలు చేసింది. ద్వితీయార్థంలో భారత అటగాడు ఎం.సింగ్ గోలు చేసి స్కోరును సమం చేశాడు.

వన్‌డేసీరీస్ కూడా భారత్ కైవసం

జరోడా, జనవరి, 15: భారతజట్టు శ్రీలంకపై మూడు టెస్టుల క్రికెట్ సీరీస్‌లో రెండు పరాజయాలతో పాటు, అయిదు మ్యాచ్‌ల ఒక రోజు సీరీస్‌లో కూడా విజయం సాధించింది. నేడు జరోడాలో భారత-శ్రీలంక జట్ల మధ్య జరిగిన ఒక రోజు పరిమిత ఓవర్ల అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో భారత జట్టు శ్రీలంకను 94 పరుగుల తేడాతో ఓడించింది. ఇంతవరకు జరిగిన నాలుగు పోటీలలో భారతజట్టు 3 పోటీల్లో గెలుపొందగా, శ్రీలంక జట్టు ఒకపోటీలో మాత్రం గెలిచింది. అయిదవ అఖరి మ్యాచ్ శనివారంనాడు బొంబాయిలో జరుగుతుంది. ఇప్పటికే అయిదింటిలో మూడు మ్యాచ్‌లు గెలిచిన భారతజట్టుకు సీరీస్ విజయం లభించింది.

టాస్ గెలిచిన శ్రీలంక కెప్టెన్ దులీప్‌మెండిస్‌భారత జట్టును బ్యాటింగ్ చేయమని కోరాడు. అదినుంచి మూడుగా బ్యాటింగ్ ప్రారంభించిన భారత జట్టు 43 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసింది, శ్రీకాంత్ కేవలం 64 బంతులు ఎదుర్కొని ఏడు పోర్లు ఒక సిక్సరుతో 63 పరుగులు చేశాడు. గవాస్కరుడు 69 రమణ్‌లంబా 22. కపిల్‌దేవ్ 5. వెంగ్ సర్కారు 22. రవిశాస్త్రి 20. చంద్రకాంత్ పండిట్ 12. అజరుద్దీన్ 5 పరుగులు చేసి అవుటయ్యారు. రాజు కుంబ్లే 3. పసిందర్ సింగ్ 1 పరుగు లతో నాటవుట్‌గా నిలిచాడు.ఎక్స్ ట్రాలు . 13.

గెలుపుకు 43 ఓవర్లలో 236 పరుగులు చేయవలసిన శ్రీలంక జట్టు 36.3 ఓవర్లలో 141 పరుగులు చేసి అంతా అవుటయ్యారు.

జీతాలులేని ఉద్యోగులు

మదనపల్లి, జనవరి 15 : ప్రతినెల జీతాలు వస్తున్నా అప్పులు చేయవలసి వస్తున్న నేటి పరిస్థితిలో నీరునెలలుగా జీతాలు రాకపోవడంతో మదనపల్లి మార్కెట్‌యార్డు ఉద్యోగులు 5మంది పడుచున్నపాట్లు ఎవరినైనా కదిలించవలసినవి. కాని ప్రభుత్వానికి మాత్రం హృదయం కరగట్లంలేదని ఉద్యోగులు ఆందోళన చెందుచున్నారు.

పద్మాలయా స్టూడియోస్‌పై 19న విచారణ

(ఆంధ్రపత్రికా ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 15: పద్మాలయా స్టూడియోస్ వ్యవహారాలు గురించి పరిశీలించడానికి ఏర్పడిన శాసన సభా సంఘం రు నెం 19వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఇక్కడ శాసనసభ భవనంలోని కమిటి కార్యాలయములో సమావేశమవుతుంది.

ధర్మవరం మునిసిపాలిటి

ధర్మవరం మునిసిపల్ కౌన్సిల్ తేది. 7-1-1987 నెం. 243 తీర్మానమందు నివాసేతర గృహములపై విధించు ఆస్తిపన్ను రేటును 1-4-1987 సంవత్సరము నుండి 32 శాతము నుండి తగ్గించుటకు తీర్మానించినారు.

వ. నెం.	ఆస్తి పన్ను వివరము	నివాసేతర గృహములపై సంవత్సరంనకు ప్రస్తుతమువున్న ఆస్తిపన్ను రేటు	సంవత్సరంనకు 1.4.87 తేది నుండి విధించబడు ఆస్తిపన్ను రేటు
1)	సాధారణ పన్ను	10 శాతము	10 శాతము
2)	మంచినీటి మరియు కాల్వల పన్ను	10 శాతము	14 శాతము
3)	విద్యుద్దీపము	4 శాతము	4 శాతము
4)	పాకీ పన్ను	2 శాతము	2 శాతము
5)	విద్యా పన్ను	2 శాతము	2 శాతము

పై చూపబడ్డ నీటి మరియు మురుగునీటి పన్ను ఆస్తి పన్ను రేటు నందు మొత్తము 6/7 భాగము నీటి సరఫరాకు 1/7 భాగము మురుగు నీటి కాల్వలకు వినియోగించబడునది.

2) 1987 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయము చట్టము నందలి నిబంధనలు సవరించి, మరియు ప్రభుత్వము మెమోరాండము నెంబరు. 198/82-1/హెచ్-2. తేది. 14-10-1982 మేరకు ఆస్తి పన్ను ప్రతి రూపాయికు 0.08 పైసలు లైబ్రరీ సెస్సు విధించబడును

పైన్నిలు ప్రతిపాదనకు అభ్యంతరములుగాని, సలహాలుగాని ఈ ప్రకటన లగాయతు 1 నెల రోజుల కొన్నిలు వారి పరిశీలనకై ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటి చట్టము 1965 లోపలి సెక్షను 81 (2) మేరకు కోరబడినది.

ధర్మవరం
తేది 8-1-1987

కమీషనర్
ధర్మవరం మునిసిపాలిటి

హిస్సాంగంజ్ మార్కెట్ లో సౌకర్యాలకొరత

హైదరాబాదు, జనవరి 15 : 1 : హిస్సాంగంజ్ మార్కెట్‌ని వ్యవస్థీకరించి మార్కెట్‌కమిటి రెండేళ్ల క్రితం రిజర్వు చేసుకున్న వ్యాపారులు నుంచి లీజు వసూలుచేయడం మినహా వ్యాపారులకు గాని, ప్రజలకు గాని ప్రయోజనకరమైన ఒక్కపనికూడా చేయలేదని మార్కెట్ కూరగాయల చిల్లరవర్తకుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ అంజయ్య సంఘం కార్యవర్గ సభ్యులు, మార్కెటింగ్ డైరెక్టర్, మార్కెటింగ్ శాఖ మంత్రి, ఇతర అధికారులకు ఫిర్యాదు చేశారు.

మార్కెట్‌లో వ్యాపారానికి తగిన వసతి, బండ్లు రాకపోకలకు తగిన మార్గాలు, మంచినీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని సంఘం సభ్యులు కోరారు.

భారతీయయువకృషకసమాజ్ అధ్యక్షుడు శ్రీ యం. రంగారెడ్డి ఒక పత్రికా ప్రకటనచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నాలుగుసభ్యుల కమిషన్‌గా నిర్ణయించిన వ్యవసాయమార్కెట్ కమిటీలోమోండా, మీర్ అలం మండి, సర్దిపండీలలో రైతులనుంచి 12 శాతం కమిషన్ వసూలుచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయమైపర్యవేక్షణ కొనాలని ఆయన కోరారు.

ధాన్యం వ్యాపారుల ఫిర్యాదు

ధాన్యంవ్యాపారానికి పెద్దకేంద్రంగా వున్న మలకపేటలో షాపుల్లో దొంగతనాలు ఇటీవల ఎక్కువయ్యాయని పోలీసులకు ఫిర్యాదుచేసినా చర్యలు తీసుకోవడం లేదని సంఘపేట ధాన్యం లోట వ్యాపారుల సంఘం ఒక ప్రకటనలో లలోపించింది.

ఏయే షాపుల్లో ఎప్పుడు దొంగతనాలు జరిగింది, దాదర్‌ఘట్ పోలీసు స్టేషన్‌లో ఎప్పుడు ఫిర్యాదు చేసింది సంఘం ఈ ప్రకటనలో పేర్కొంది. హనుమాన్ గుడిలో జరిగిన దొంగతనాన్ని కూడా సంఘం ఈ సందర్భంగా పేర్కొంది.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

పరూర్‌నగర్, హైదరాబాద్‌వద్ద ఏళ్ల (ఎం ఎం)ఆఫీసును సర్వీసులతోసహా నిర్మించుటకుగాను సివిల్ విభాగము, పి.డబ్ల్యుడి, సి.పి.డబ్ల్యుడి, ఎంఇఎస్, సి&టి, రైల్వేలకు చెందిన అర్హులైన కాంట్రాక్టర్లనుండి సీలుచేసిన అయిటం రేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, టెలికామ్ సివిల్ డివిజన్ నం. I హైదరాబాదు వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రూ. 1,82,795/- దరాఖాస్తు సొమ్ము రూ. 4570/- టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రూ. 104/- టెండరు ఫారములు జారీచేయబడు అవధి తేది 27-1-87 నాడు మ॥ 3గం॥. టెండరు డాక్యుమెంట్లు జారీచేయు నిమిత్తం కాంట్రాక్టర్లు జాబితాలోనున్నట్లు నిదర్శనం, యిటీవలి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, ఇంజనీర్-ఇన్-చార్జిచే తగిన విధంగా సంతకం చేయబడిన యింతవరకు నిర్వహించిన పనుల జాబితాను దాఖలు ఏర్పరచలెను. టెండర్లు 29-1-87 నాడు మ॥ 3 గంటల వరకు అందుకోబడి, అదేరోజు మ॥ 3.30 గంటకు తెరువబడును.

davp 711 (855) 86

అధ్యక్ష భవనం ప్రతినిధిగా ఫిట్జ్‌వాటర్

వాషింగ్టన్, జనవరి 15 : అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ డాన్‌క్విన్ ప్రధాన నివాసి శ్రీ మార్లిన్ ఫిట్జ్ వాటర్‌ను శ్రీ లారీ స్పీక్స్ స్థానంలో అధ్యక్షభవనం ప్రతినిధిగా నియమించారు.

శ్రీ ఫిట్జ్‌వాటర్ వయస్సు 44 సంవత్సరాలు ఫిబ్రవరి 2న ఆయన ప్రధాన డిప్యూటి ప్రెస్ సెక్రటరీగా పదవీ స్వీకారం కావిస్తారు. ఈ పదవిలో ఆయన వేతన ఏడాదికి 77 వేం పైచిలుకు డాలర్లు ఉంటుంది.

శ్రీ స్పీక్స్ అధ్యక్షభవనంలో అరేళ్ళు పనిచేసిన అనంతరం ఫిబ్రవరి 2న పదవీవిరమణ కావిస్తున్నారు. శ్రీ స్పీక్స్ వాల్‌స్ట్రీట్ పెట్టుబడి సంస్థ మేరిల్ లించ్‌కు సీనియర్ కమ్యూనికేషన్ల సలహాదారుగా పనిచేస్తారు.

శ్రీ ఫిట్జ్ వాటర్ గతంలో 1983 నుండి 1985 వరకుఅధ్యక్షభవనంలో శ్రీ స్పీక్స్ క్రింద పనిచేశారు.

జనతా నుంచి కాంగ్రెసుకు విరాయింపు

తిరుపతి, జనవరి 15 : రాష్ట్ర యువజన జనతా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సుధాకర్‌రెడ్డి జనతాపార్టీకి రాజీనామా చేసి కాంగ్రెసులో చేరారు.

తెలుగుదేశ ప్రభుత్వఅప్రజాస్వామిక విధానాలను పట్టిస్తూగా ఎదుర్కొనడానికి తాను కాంగ్రెసులో చేరుతున్నట్లు శ్రీరెడ్డి నేడిక్కడ ప్రకటనలో తెలియజేశారు.

అధ్యాత్మిక శ్రవణము

అనంతపురం, జనవరి 15 : అనంతపురంలో కమలానగర్, శ్రీ సద్గురు రాజ్యలక్ష్మమ్మ ఆశ్రమంలో నేటి 9 నుండి 31 వరకు శ్రీచంద్రశేఖర సరస్వతీస్వాములు ఉపన్యాసం చేయనున్నారు, సాయంత్రంవేళ దూరదర్శనంలో ప్రవచనం చేస్తారు.

EDUCATIONAL

ఆర్.ఎం.పి./డాక్టర్/పార్మసిస్ట్/కంపౌండర్ వైద్య. BAMS-MAMS-DHMS ట్రాన్స్‌ఫర్ రు. 5/— Cosmos, Rama Market, N. Delhi-87.

పెండ్లి ముందు తర్వాత

సంతానలేమి, శీఘ్ర స్ఖలనము, అధిక స్త్రీల కోరికలు, శీఘ్ర పక్షవాతం, (P.B.) బలహీనతలు చికిత్స చేయబడును

సంప్రదించండి -

డా. మల్లిక్, ఫోన్:63449 ఆర్.ఎం.పి.

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్ టాకీస్ దగ్గర, నారాయణగూడ, హైదరాబాదు.

సమయం - ఉ॥10॥ నుండి 1॥, సా. 5॥ నుండి 8॥ వరకు

మిలిటరీఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నంలోని మెటీరియల్ ఆర్గనైజేషన్ వద్ద అదనపు ఆఫీసువసతి ఏర్పాటునకు టెండర్లు జారీచేయునిత్తం తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు 9-3-87 నాటికి కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్, స్టేషన్ రోడ్, వాల్తేరు ఆర్ఎస్, విశాఖపట్నం 4 వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రూ. 23 లక్షలు. దరఖాస్తు సొమ్ము రూ. 28,500/- ఇతర వివరాలు 25-2-87 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్లో చూడండి.

davp 683(2008)86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జి.ఓ. సి. నం. S2/260/84 తేది. 2-11-86

భూసేకరణ చట్టములోని సెక్షన్6 ముసాయిదా డిక్లరేషన్

భూసేకరణల చట్టము సెక్షను 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విధంగా తెలియజేస్తున్న దిగువ చెప్పబడిన, సర్వే నంబరు 335-2ఎ, 335-1ఎస్ ఎకరములు 2.99 మరియు 1-19 సాగుభూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా హరిజనుల యిండ్ల స్థలముల కొరకు భూములుగావున్నవి. మరియు అదే చట్టము సెక్షను 3. 7 క్రింద కళ్యాణదుర్గం మండలాధికారి నియామకములరిగింది. అయన సదరుచట్టము క్రింద కలెక్టరునిధులను నిర్వహిస్తూ అదేచట్టము సెక్షను 17లోనిఉపసెక్షను 1క్రింద సదరుభూమిసేకరణకు అధికారం చేపట్టవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌చే ఆదేశులైనారు. మరియు చట్టములోనిసెక్షను (9)1వ ప్రకారము ఈనోటీసు ప్రకటింపబడిన 15 రోజుల తరువాత సదరు భూమిని స్వాధీనపరచుకోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నారు. సదరు భూమికి సంబంధించిన ప్లాను కళ్యాణదుర్గ మండల కార్యాలయములో కార్యాలయములో వున్నది. ఆఫీసు వేళలో ఎప్పుడైనా పరిశీలించుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : అనంతపురం, గ్రామము : దురదకుంట, మండలము : కళ్యాణదుర్గం

భూసేకరణ పట్టా నంబరు పల్లపు భూమి లేక మెట్టా భూమి	పట్టాదారుని పేరు	తుక్తదారుని పేరు	సేకరించవలసిన స్థలమునకు సుమారుగా	సాగు భూమి లేక బంజరు
ఇనాం లేక పొరాంబోకు సీరియల్ నెం. లేక పయిమాష్ నెం.				
335-2ఎ 335-1ఎస్	జి. డి.	దొమ్మర నాగమ్మ	2.99 ఎ. 1-19 ..	సాగు భూ
			4-18	

(సం) ఐ. వి. సుబ్బారావు
కలెక్టర్

మేము సగర్వంగా ప్రకటిస్తున్నాము

దూర్‌దర్శన్ ఎలెక్ట్రానిక్స్
కార్పొరేషన్ బ్యాంక్ ఎదురుగా,
నిజామాబాద్.
ఫోన్: 1003

మా ఇసి టివి అధికృత డీలరని.

ECtv

ఎలెక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
హైదరాబాద్-500 762

EC8 152 TL

సంక్రాంతి శుభాకాంక్షలు

FOR BETTER TASTE FLAVOUR & ECONOMY TOO

Lotus FRENCH COFFEE

LOTUS TRADING COMPANY
S.R.K.Nagar, Golconda 'X' Roads,
HYDERABAD-500048. Ph: 67334/60247

తెలుగు చలనచిత్ర కళా వికాసం

ఉత్తమ తెలుగు చలన చిత్రాలకు, సాంకేతిక నిపుణులకు బహుమతులు

1986

1986లో నిర్మించిన ఉత్తమ తెలుగు చలన చిత్రాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బహుమతులకై ఈ దిగువ పేర్కొన్న వర్గాలలో ఎంట్రీలు కోరుతున్నాం.

భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా

- తెలుగులో నిర్మించిన పూర్తి నిడివి కథా చిత్రాలు
- 'శ్రీమతి సరోజినీ నాయుడు బహుమతి'కై జాతీయ సమైక్యత ఇతివృత్తంగా భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా తెలుగులో నిర్మించిన ఉత్తమ కథా చిత్రం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగులో నిర్మించిన— డాక్యుమెంటరీలు, విద్యా విషయక చిత్రాలు, బాలల చిత్రాలు.

చిత్ర నిర్మాతలు తమ ఎంట్రీలను **31-1-1987** తేదీలోగా —

కమీషనర్,
సమాచార, పౌర సంబంధాల శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
గగన్ విహార్, ముఖరంజాహి రోడ్డు,
హైదరాబాదు - 500 001.

— చిరునామాకు పంపించాలి.

* పై చిరునామా నుండి పొందిన నిర్ణీత దరఖాస్తు పత్రం ద్వారా ఎంట్రీలు పంపాలి.

* దరఖాస్తు పత్రాలు, నియమ నిబంధనలు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్యమండలి, మద్రాసులోని దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి, మద్రాసులోని తెలుగు సినీ నిర్మాతల మండలి నుండి కూడా పొందవచ్చు.
* కథా చిత్రాల / జాతీయ సమైక్యతపై కథాచిత్రాల ఎంట్రీలతోపాటు ఎంట్రీ ఫీజుగా "085. ఇన్ఫర్‌మేషన్ అండ్ పబ్లిసిటీ - ఎం.హెచ్. (02) మిసిలేనియస్ రిసీప్ట్స్" అనే పద్దు పేరున రూ. 100లకు కట్టిన ట్రెజరీ చలానును కూడా జతపరచాలి. చెక్కులు స్వీకరించబడవు.
* డాక్యుమెంటరీలు, విద్యావిషయక చిత్రాలు, బాలల చిత్రాలకు ఎంట్రీ ఫీజు లేదు.
* ఏ భాషలోనైనా రాష్ట్రస్థాయి, లేదా జాతీయ స్థాయి బహుమతి పొందిన మూల చిత్రాన్ని తెలుగులోకి డబ్బింగు చేసినా, లేదా తిరిగి తెలుగులో నిర్మించినా, లేదా అనుకరించినా అటువంటి చిత్రాలను బహుమతికై పరిగణనలోకి తీసుకోవడం జరుగదు.

గడువు తర్వాత అందిన ఎంట్రీలు పరిశీలించబడవు.

* 1986 కేలండరు సంవత్సరంలో సెన్సారు అయిన చిత్రాల ఎంట్రీలను మాత్రమే పంపవలసి వుంటుంది.

కమీషనర్,
సమాచార, పౌర సంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాదు.

ఇది ప్రజా ప్రభుత్వం - ఆరు కోట్ల ప్రజల సర్వతో ముఖాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

తెలుగు సమాచారం

ఆంధ్రపత్రిక

శివలింకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972.

ఒరులయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ పాల్కీవాలా వ్యాఖ్యలు

—*—

సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ నానీపాల్కీవాలా ఇటీవలే చేసిన ఒక ప్రసంగంలో భారతదేశం రాజ్యాంగానికి తగిన గౌరవం లభించటంలేదని అన్నారు. రాజ్యాంగంలో సమానతకి ప్రాధాన్యం లభిస్తేఅధికారంలో ఉన్నవారు దేశానికి ఎక్కువ మేలు కలిగించని ఒకరకం సోషలిజమ్‌కే ఎక్కువప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈదినుసు సమాజవాదంలేదా సామ్యవాదంయొక్క ప్రభావంవలనదేశంయొక్క పరిపాలన, అభివృద్ధి దెబ్బతింటున్నాయని శ్రీ పాల్కీవాలా అన్నారు. పండిత జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో పంచవర్ష ప్రణాళికలు రూపొందటం మొదలుపెట్టాయి. ఆయన అధికంగా బ్రిటిష్ ఫేబియన్ సోషలిస్టు మేధావులచేత ప్రభావితుడయి అభివృద్ధికోసం ఒకవిధానానికి ఎక్కువప్రాముఖ్యం ఇచ్చారన వచ్చు. రెండవప్రపంచయుద్ధం తరువాత రష్యాకొన్ని దేశాలని స్వాధీనం చేసుకొనటాన్ని చూసి ఆందోళన చెందిన స్వేచ్ఛాప్రియులలో చక్రవర్తి రాజగోపాలాచారిఒకరు. భారతదేశంలో ఇటు కమ్యూనిస్టులు, అటు మహమ్మదీయ మతాభిమానులు ధోరణులకి వ్యతిరేకంగా స్వతంత్రపార్టీ, జనసంఘం పెంపొందాయని కొందరి అభిప్రాయం. స్వతంత్రపార్టీలో గుజరాత్, తమిళనాడుప్రాంతాలకి చెందినవారే ఎక్కువగానాయకులుగా ఉండేవారు. జనసంఘం బలంగాఉన్న ప్రాంతాలలో హిందూ మహమ్మదీయ సంఘర్షణలు అధికంగాఉండేవి. ఇటువంటి పరిస్థితులు లేని తమిళనాడు వంటి ప్రాంతాలలో జన సంఘానికి నామమాత్రం బలంలేదు. సంస్థానాలుకూడా ఎక్కువ – తక్కువలలో స్వతంత్ర, భారతీయ జనసంఘం – జనతాపార్టీల స్థావరాలుగా పరిగణించబడుతున్నాయి. ఒకప్పుడు కేంద్రీకృత ప్రణాళికా పద్ధతులకి మంచి బాసటఇచ్చిన ఈయన చివరికి స్వతంత్రపార్టీ మేధావిగా రూపొందారు. ఈ భూగోళంమీద ఏ దేశాలు ఎక్కువఅభివృద్ధి సాధించాయో వాటిలోనే వ్యక్తి స్వాతంత్ర్యాలు సయితం అధికంగా అభివృద్ధిచెందిఉన్నాయి. ఈ వాస్తవాన్ని గుర్తించిన వారిలో శ్రీ పాల్కీవాలా వంటి వారు కొందరుఉంటే వామపక్ష సిద్ధాంతాలుగా గౌరవించబడే వాటిని బలపరిచేవారుకూడా ఎందరో ఉన్నారు. శ్రీయుతులు డంగ్ శియావ్‌పింగ్, మికియల్‌గోర్బచేవ్‌లు తప్పకుండాకొన్ని రంగాలలో స్వేచ్ఛకి ఎక్కువ గుర్తింపు ఇవ్వాలంటున్నారు. భారతదేశంలో స్వతంత్రపార్టీ అన్నది ఇంచు మించు లేనట్లే. శ్రీమతి ఇందిరాగాంధీ కాలంలో వామపక్ష సిద్ధాంతాలుగా చెలామణి అయ్యేవాటి ప్రభావం బాగా తగ్గిపోయింది.

పంచవర్ష ప్రణాళికలు మొదలయినప్పుడు అవి చాలా వరకు తాతా—బిర్లాలకోసం తయారుచేసినవే అనే వారు కొందరు. తప్పకుండా ఈ రెండుపేరులుకలవారు నడిపే సంస్థలు పండిత జవహర్‌లాల్ నెహ్రూ విధానాలవలన బాగా పెంపొందాయి. తాతా, బిర్లా కాగు ఇతర పెద్ద వాణిజ్యసంస్థ ఏదయినాసరే. చాలావరకు ప్రభుత్వసంస్థల ధనంతోనే పెట్టుబడులు బాగా చేసుకున్నాయి. వాటికి, ప్రభుత్వరంగంసంస్థలకి తేడా ఏమిటంటే—మొత్తంమీద తాతా బిర్లాసంస్థలు లాభాలలో నడుస్తూఉంటాయి. ప్రభుత్వరంగం సంస్థల నిర్వహణలో సమర్థత బాగాలోపించినట్లుఅందరూ అంగీకరిస్తారు. ప్రభుత్వం సహాయం లేకుండా తాతా, బిర్లాల సంస్థలు ఇంత పెరగగలిగి ఉండేవా? అమెరికా సంయుక్త రాష్ట్రాలలో, జపాన్‌లో వాణిజ్యానికి ప్రభుత్వం దోహదాలుకల్పించాలన్న వాదానికి మంచి గుర్తింపు ఉన్నది. శ్రీ పాల్కీవాలా వంటివారు ఇటువంటి దోహదానికి అభ్యంతరంచెప్పటంలేదనేఅనుకోవాలి. వాణిజ్యం మీద ప్రభుత్వం అధికారుల అదుపుఎక్కువగా ఉన్నదనివారి ఫిర్యాదు. ఒకదేశంలో కాలక్రమంమీద పెంపొందిన సంప్రదాయాల ప్రభావం అక్కడి ఆర్థికాభివృద్ధిమీద ఉండి తీరుతుంది. ఈయదార్థాన్ని గుర్తించేవారికి కొదువలేదు. పంజాబు రెండుదేశాల చేత పంచుకోబడింది. రెండు దేశాలలోనూ పంజాబులో ఉండేవారి సగటు తలసరి ఆదాయాలూ ఇతర రాష్ట్రాలలోకన్నా ఎక్కువగా ఉన్నాయి. పాకిస్తాన్‌లో ఒకరకం నియంతృత్వం కొనసాగుతూ ఉంటే భారతదేశంలో ఉండే పంజాబులో అరాచకమే కొనసాగుతోంది. అంతమాత్రాన అరాష్ట్రం వెనుకబడిపోయిన దనటానికి వీలులేదు. శ్రీ పాల్కీవాలా తమ ప్రసంగంలో సింగపూర్‌నిభారతదేశంతోపోల్చారు. ఇది ఒక అర్థంలేని పోలిక. కొన్ని లక్షల జనాభాకల సింగపూర్‌ని ఎన్నో కోట్లమందినివసించే భారతదేశంతో పోల్చటం సముచితంగా ఉండదు. శ్రీరాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి అయినందుకు హర్షం వెలిబుచ్చినవారిలో శ్రీ పాల్కీవాలా ఒకరు. శ్రీ రాజీవ్‌గాంధీ వైఖరి స్వతంత్ర—జనసంఘం వారికి కోపం తెప్పించేట్టుగా లేదనే అనాలి. శ్రీ పాల్కీవాలా వంటి వారి మాటలు మధ్యతరగతిగావర్ణించబడే దానిపట్ల ఆసక్తి కలిగిన వారినే అధికంగా ఆకర్షిస్తూ ఉంటాయి. రాజకీయాల మీద వాటి ప్రభావం ఏమాత్రం ఉంటుంది?

సమాజ తూనికలో పన్నెండు పరిశ్రమలు

చెరకుపండించటంలో భారత దేశంలో మనరాష్ట్రం బహుప స్థానం ఆక్రమించింది. మనరాష్ట్రంలోనూ, తరువాత చెరకుపండించే రెండవస్థానం సంపాదించుకుంది. మన రాష్ట్రంలో మొత్తం ముప్పయిమూడుసంవత్సరాల పరిశ్రమలున్నాయి. అవి సహకార రంగంలో పద్దెనిమిది, ప్రభుత్వాధీనత్యంలో ఏడు, ప్రయివేటు సంస్థలు కింద పదో ఏడు ఉన్నాయి.

మొత్తం ఫ్యాక్టరీలన్నీ సీజనులో పూర్తిగా పనిచేస్తే దాదాపు 70 లక్షల టన్నుల చెఱకును క్రషింగ్ చేయగలవు కాగా, 1981-82 సంవత్సరంలో అన్నిమిల్లులు కల్సి సుమారు 63 లక్షల టన్నుల సంవత్సరాన్ని ఉత్పత్తిచేశాయి. ఇంతకుమించి ఉత్పత్తి మున్నెన్నడు కాలేదని సంబంధిత లెక్కలు తెలియజేయుచున్నాయి.

నేలసాగు విస్తీర్ణము

అధికోత్పత్తిని సాధించిన సంవత్సరాల్లో చెరకు సైతంగానికి ఎటువంటి ప్రోత్సాహం లభించ లేదనిమేధావులు చెప్పాలి. దాన్ని కారణంగా తీసుకొని రైతులు యితరపాగు పంటలయిన వరి మొదలగువాటిపై ఎక్కువ దృష్టిని సారించటం చెరకు మిల్లులు నష్టాల ఊబిలో పడటానికి అదియే నాంది. పర్యవసానంగా నేలసాగు విస్తీర్ణం బాగా తగ్గుతూవచ్చింది. అది కారణంగా చెరకుసాగు విస్తీర్ణం స్థిరత్వాన్ని ఎక్కువగా కోల్పోయింది. ఉదాహరణకు— 1981-82 సంవత్సరాల్లో చెరకు సాగు రెండు లక్షల ఎకరాల్లో సాగయింది. 1983-84 లో సుమారు లక్ష ఎకరాలకు దిగజారిపోయింది.

ఉత్పత్తి తరుగుదల

సీజనులో ఫ్యాక్టరీలన్నీ పనిచేస్తే దరిదాపుగా 70 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ చేసే స్థోమత కలిగివుండగా నేలసాగు విస్తీర్ణంలో తరుగుదల కన్పించడంవలన 1983-84 సంవత్సరంలో 30 లక్షల టన్నుల చెరకు సరఫరా అయ్యిందంటున్నారు. 1981-82కాలంలో చెరకు పుట్టి త్తి సగానికి సగంపైగా దక్కున ఒక్కసారి పడిపోయింది. ఇటువంటి అనూహ్య అణుపోటులకు నిలదొక్కుకోలేక జబ్బుపడ్డ మనిషిలా తయారయింది లెక్కల పరిప్రకా 1981-82 సీజనులో సరాసరికి 144 దినాలు పనిచేసిన మిల్లులు గత సీజన్‌లో 67 రోజులు మాత్రమే పనిచేశాయి.

పంట దిగుబడి విషయానికొస్తే మన రాష్ట్రంలో చక్కెర పరిశ్రమం పుట్టాక మనం కనుచూపు మేరలోచేసిన చెప్పకపోవటం వీలుకాదు. సేంద్రీయ విస్తీర్ణం చెరకు విస్తీర్ణాన్నిబట్టి, చెరకు దిగుబడి పడ్డుంది. 1977.85 సంవత్సరాలలో హెక్టారుకు సగటున 0.62 టన్నుల ప్రకారం దిగుబడి పరీ అధ్వాన్నంగా పడిపోయిందని అభిజ్ఞవర్గాలు తెలియజేయుచున్నాయి.

పంచదార దిగుబడి:

1974.77 సంవత్సరాల్లో పంచదార దిగుబడిసగటున 9,7 శాతం కాగా. 1977-84 కాలాల్లో 8.98 శాతానికి దిగజారిపోయింది. సహకార రంగం పరిశీలిస్తే పంచదార దిగుబడి మరీఘోరంగా పతనమైందనే చెప్పుకోవచ్చు. దాని దిగుబడి 8,44 శాతం మాత్రమే. అదేప్రయివేటు రంగంలో 9.32 శాతం ప్రభుత్వరంగంలో 9.17 శాతం దిగుబళ్ళని సాధించాయనే చెప్పాలి. మహారాష్ట్రలో సుమారు 12 శాతం వరకు పంచదార దిగుబడి పుంటుందని అరాష్ట్రపు రిపోర్టు తెలియజేస్తుంది. మొత్తంచెక్కర పరిశ్రమాభివృద్ధి పంచదార దిగుబడిపై పూర్తిగా ఆధారపడి పుంటుందనుటలో ఎట్టి సందేహంలేదు.

వైఫల్యానికి కారణం

ముఖ్యంగా ఫ్యాక్టరీనిర్వహణలో లోపంగా మనముచెప్పవచ్చు. ఫ్యాక్టరీ నిర్మాణకాలంలో త్వరితగతిలో పూర్తి చేయలేక నష్టాల్ని భరించవల్సిన పరిస్థితులు మనరాష్ట్రంలో చాలవరకు వున్నాయి. అవి తాంతపహనుమాన్, పాలేరు, నాగార్జున సంద్యాల మొదలగు పరిశ్రమలు. నష్టాల్లో మునిగే వున్నాయి అర్థంపర్థంలేని కేంద్రప్రభుత్వ విధానంవల్ల కూడ సహకార పంచదార మిల్లులకి నష్టం రావడానికి వీలుపడోలు సహకార ఫ్యాక్టరీ ఒ ఉదాహరణం. తప్పనిసరిగా యిబ్బంది కొన్ని విషయాలు ప్రస్తావించాలి. చీమదోలు పరిశ్రమకై 1957లో పైసన్సు కోసం దరఖాస్తు పెట్టడమైంది. 1969లో మంజూరు అయ్యింది. పైసులంతా కేంద్రంరూల్సు ప్రకారం అరు మాసాల్లో తమతమ షేర్ల మొత్తాన్ని చెల్లించాడు అష్టకష్టాలుపడి. కాగా అది 1974లో క్రషింగ్‌పనికి నోచుకొంది. ఈ ఐదు సంవత్సరాల వ్యవధిలో ఉత్పత్తి జరక్కపోగా తెచ్చిన పెట్టుబడి మొత్తంపై వైదాంగం వ్యాపారంలో వడ్డీకూడ కట్టవల్సిన దుస్థితి ఏర్పడింది.

పైగా కేంద్రం యివ్వాల్సిన రాయితీలకు ఎగనామం పెట్టడం జరిగింది.

చెరకుధర

మహారాష్ట్రలో ప్రయివేట్ పరిశ్రమలు టన్నుకి రు. 350 లు చెల్లిస్తుండగా మన రాష్ట్రంలో రు. 240లు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇది చాలా తక్కువ ధర మాత్రమే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరకు రైతుల్ని ఆదుకోవడంలో నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి. రైతుకు చెరకోత్పత్తి వ్యయం పెరుగుతోంది. చెక్కెర ధర పెరిగిన చెరకు ధర ఎక్కువచేసిన గొంగళక్కడనే ఉన్నట్టుగావుంది. 1980-81లో కిలో 1కి రు 2-85 ధర వుండగా 1985 నాటికి రు 4-80లు కేంద్రం పెంచింపు, కాగా అదే సంవత్సరంలో చెరకు ధర టన్నుకి 135 నుంచి 165 రూపాయలకు పెంచింది, అనగా క్వింటాలు చెక్కెరకు రు.195 రూపాయలు పెంచిన కేంద్రం చెరకుకు రు.30లు హెచ్చించడమైంది, రైతులు చెరకు పంటకు కావాల్సిన ఎరువులు, మందులు చేయాలంటే వాటి ధర గగనకుసుమాలయ్యాయి.

కేంద్రం, యిలావుండగా రైతుకి గిట్టుబాటు కావాలంటే టన్నుకి 8.5 శాతం రికవరిపై రు 250 లు యివ్వాలని కేంద్రానికి రికమెండ్ చేసిన మన ప్రభుత్వం తన అధీనంలోనున్న సహకార మిల్లులలో కానుగోలు పన్నులో సహా టన్నుకి రు 220లు చెల్లించిందంటే పరిస్థితులపట్ల రైతులపట్ల ఎంత కక్షచేస్తోందో తెలుస్తోంది.

కాగా చెరకుద్వారా పప్పే మొలాసిస్, ఆల్కహాలు మొదలైన వాటివల్ల అదాయం పదులకోట్ల రూపాయల్లో వున్నప్పటికి. అయా పరిశ్రమం అభివృద్ధికానీ, చెరకుఉత్పత్తిదారులకు గానీ, లాభాన్ని చేకూర్చే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదనుట సత్యదూరంకాదేమో! ప్రభుత్వపు నిష్క్రియ విధానాలవల్ల రాష్ట్రంలోని సహకార చెక్కెరమిల్లుల్లో గనబడు సంవత్సరాల్లో 60 కోట్లు నష్టం వచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెల్సింది. నిజాం చెక్కెరమిల్లుల్లో అధీనంలోవున్న హిందూపూర్, మిర్యాలగూడ, మెదక్ సర్లి మిల్లుల్లో 1981-85లో 12 కోట్లు నష్టం సంభవించిందని తెలుస్తోంది.

పరిష్కారమార్గాలు

పంచదార పరిశ్రమలు నష్టాల ఊబి నుండి బ్రతికి బట్టకట్టాలంటే కొన్ని విధానాలు అనుసరించాలి. మొదటగా ఫ్యాక్టరీ నిర్వహణలో పుండేలోపాల్ని పూరించాలి.

చెరకుపై పరిశోధనలుజరిపి, వాటిపరిశీలనను ఎప్పటికప్పుడు పొలాల దగ్గరకు తీసుకు వెళ్ళడానికి ప్రభుత్వం, యాజమాన్యాలు తీవ్రంగా కృషి చేయాలి. చెరకు నిపుణుల బృందాలను నియమించాలి. రైతులు కష్టే, నాన్ రిపండబుల్ డిపాజిట్"ను పూర్తిగా తొలగించాలి. పంట దిగుబడినిబట్టి నాణ్యతను పెంచడం కోసం రైతులకు సలహాలివ్వాలి. చెరకు పరిపక్వ దశలో క్రషింగ్ చేయుంచాలి. వ్యవసాయ అధికారుల పర్యవేక్షణకు వాహనాలు, సైరన్‌లు పరికరాలు సరఫరా చేయాలి. చెరకు మిల్లుల ద్వారా ఉత్పత్తి అయ్యే కాలుష్యంని శుద్ధి చేసి గ్యాస్ ఉత్పత్తి చేసి దాన్ని యింధనంగా వాడుకొంటే పరిశ్రమలు ఆర్థికంగా ప్రయోజకుంటాయి. ఫ్యాక్టరీలకు పొలాలకు రవాణా సౌకర్యాలు కల్పించాలి.

— వీరాస్వామి

అర్ధ శక్తికి మించని ఆటలే ఆరోగ్యకరం

ఆటలూ, వ్యాయామం మరీ ఎక్కువయితే ప్రమాదకరమేనని, అవి వ్యాధి నిరోధక శక్తిని తగ్గించేస్తాయని, సోవియట్ శాస్త్రజ్ఞులు ఇటీవల క్రీడాకారుల మీద పరిశోధన జరిపి నిర్ధారించారని పత్రికలో వార్త వెలువడింది.

కాని శస్త్రచికిత్సా వితామహుడ్డూ, ఆయుర్వేదాచార్యులు శ్రీ సుద్రతాచార్యులు అర్ధశక్తికిమించి ఆటలుగానీ, వ్యాయామంగానీ తగదని రెండు వేల సంవత్సరాంతకమునుపే ఇలా తెలిపారు.

"బలస్యార్ధేన కర్తవ్యః
వ్యాయామో హంత్యలోన్యతా"
(సుద్రత సంహిత)

వ్యాయామాన్ని తనదుగల శక్తిలో సగానికి తగినట్లే చేయాలి. ఇట్లుగాక సగం శక్తికి మించిన వ్యాయామం చేయువానిని అది దాటిస్తుంది.

సగం శక్తికి మించని వ్యాయామం కూడా ప్రకృతి సిద్ధంగా కొంత బలంగల వారికి సయ్యి, పాలూ వంటి జిడ్డు పదార్థాలు కలిసిన ఆహారాన్ని తీసుకొనే వారికే మాత్రమే మంచిది. సగం శక్తికి మించి వ్యాయామం చేయడం వలన క్షయరోగం, దప్పిక, అలసి, వాంతి, శరీరంలోని రంధ్రాల నుండి రక్తం స్రవించడం, తలం తిరగడం, బడలిక, దగ్గు, చిక్కిపోవటం, జ్వరం ఉబ్బసం ఈ వ్యాధులు సంభవించవచ్చు.

క్షయ మొదలగు పై వ్యాధులు గలవారూ, అప్పుడే భోంచేసినవారూ, దాంపత్య సుఖానుభవం వలన దప్పిన వారూ, పైకం గలవారూ, వ్యాయామాన్ని అసలే చేయరాదని కూడా శ్రీ సుద్రతాచార్యులు తన సుద్రత సంహితలో తెలిపారు.

ఆరోగ్య రక్షణకే అర్ధ శక్తికి గుంచని ఆటలూ, వ్యాయామం కాబట్టి వీటిలో పోటీలు నిర్వహించడం శ్రేయస్కరం కాదని స్పష్టమౌతోంది గదా!

ఆయుర్వేద శిరోమణి
రాజరాజేశ్వర శర్మ.

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. పౌష మాస బ. పాడ్యమి : శుక్రవారం
1987వ సం. జనవరి 16 : శుక్రవారం బ. పాడ్యమి వ. 10.15
పుష్య: వ. 3-53 దుష్టం : తె. 5-58 మొదలు
1987 వ సం. జనవరి 17. శనివారం. బ. విదియ: వ. 12.16
ఆశ్లేష : సా. 6.19, శేషపర్యం : 7.45 వరకు.

16-1-1987 శుక్రవారం శక సం. 1908 – పుష్యం – 26

మీకు ఎంతో కాలంగా సూచన వ్యాపారం మొదలెట్టాలని వాంఛ ఉన్నది. అది నేడు సానుకూలం కానున్నది. గ్రహించి, కృషి చేయండి. — మేషం

అదాయమున్న దినం. అన్ని విధాలా అనుకూలత గలదు. ప్రజా రంగాన పేరు తెచ్చికొంటాడు. పత్రికా ప్రశంస లందుకొంటాడు. సభా గౌరవ మందుకొంటాడు. — వృషభం

ప్రతిభ రాణించగల దినం. అన్ని రంగాలలో సదవకాశాలుంటాయి. అప్రయత్నంగా ధనం చేకూరుట నిశ్చయం. అధిక వ్యయ సూచక దినం కూడా. — మిథునం

రాజకీయంగా మీకు గావించే ప్రయత్నాలు సానుకూలం గావు. ఎత్తి పొడుపు మాటలకు కొంచెం గురి కాగలరు. పాదాతి మార్గాన పెంపుగల దినం. — కర్కాటకం

అటలు మరిచి పనిచేయండి. అన్ని రంగాలలో సదవకాశాలుంటాయి. ఆర్థికంగా పరిస్థితి బాగుగా వుంటుంది. ఆదాయం పెరుగుట కలదు. ఆప్తుల సహకారం లభించగలదు. — సింహం

వివిధ రంగాలలో మంచి ఆదాయం చెప్పదగిన దినం. పతి మరపు వలన వస్తువులు గాని, ఏవైనా పత్రాలుగాని పోగొట్టుకొంటారేమో జాగ్రత్త! — కన్య

మీకు దూర దేశాలకు పోవాలనే తలంపు ఉన్నది గదా! వాయిదా వేయటం మేలు గదా! వ్యాపారస్తులకు ఎలాంటి లోపం లేదు. — తుల

చిక్కిన అవకాశాలను సద్వినియోగం చేసికొనక జారవిడుచుకొంటారు. అంతలోపల అధిక వ్యయం కూడా చేసుకోవలసిన పరిస్థితు లుంటాయి. — వృశ్చికం

వ్యక్తి యందు మెరుగు కనిపిస్తుంది. స్త్రీలతో అనవసరంగా గొడవలు రాకుండా చూచు కోవాలి. విద్యా విషయంగా పెంపు చేకూరగల దినం. — ధనుస్సు

గ్రహించండి, అన్ని రంగాలలో మీ వాక్చక్యం లాభదాయకమవుతుంది. పత్రికా రంగాన; చిత్ర రంగాన పనిచేసే వారికి అనుకూల దినం. — మకరం

సూచనయత్నాలుఫలిస్తాయి. ఎలాంటి గొడవలు లేవు. కుటుంబం జరిగి పోగం అవకాశమున్నది, అనుకొన్న రీతిగా డబ్బు అందటం గనుమించ గలదు. — కుంభం

దినమంతా శ్రమిస్తారు. అనుకూల మిత్రులు చేరుతారు. ఒకవేళ వ్యాపారం విస్తృతం చేయాలని ఆలోచిస్తారు. సానుకూలమయ్యే మార్గ మున్నది, గ్రహించండి. — మీనం

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

లేఖలు

నవాంశ లగ్నము కట్టుట తెల్పండి

అయ్యా, జ్యోతిష్య శాస్త్రమును అనేకులు అనేక విధములుగా వివరించుచున్నారు. అందుగాను అశాస్త్రముపై పరిశోధనలు సల్పుచున్నాను నాన, జ్యోతిష్యశాస్త్ర పండితులు, పరిశోధకులు నాకు శ్రద్ధగల విషయాలలో తెల్పవలసి ప్రార్థన. నవాంశ లగ్నములు కట్టు విధానం. (2) భుక్తులను విభుక్తులు సరిగ భుక్తం వారిగా జాబితాలను ప్రార్థించుచున్నాను.

డాక్టర్ లక్ష్మీపతి నాగేశ్వరరావు, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యులు బ్రాహ్మణవీధి, పెందుర్తి పోస్టు, పుష్పనేత కాలనీ, చిత్తూరుజిల్లా 517424

శత్రువులు

అయ్యా! కాంగ్రెసు వాదులారా ఏకంకండి. అంటూ మధ్య కాంగ్రెసు వాదులంతో వివిధ గ్రూపులవారు సందర్శనము బయలుదేరి కాంగ్రెసుసంస్థ బలహీనపరచు కృషిచేసేవర్గాలు, వ్యతిరేకించేవర్గాలుగా ఏర్పడగా మొదటి నుండి పార్టీ, పంచాయితీ సభ్యులలో ఉంటూ కాంగ్రెసుసంస్థద్వారా పైకి వచ్చి పదోజు కాంగ్రెసుసంస్థకి ద్రోహముచేస్తున్నారు, మరికొందరు.

మహాత్మగాంధి, నెహ్రూ, లాల్ బహదూర్‌శాస్త్రిజీ రాజకీయపరిస్థితులు పోయాయి. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధిని ఉపయోగించుకొని ఎన్నో ద్రోహ పట్టింది. నేడు చెప్పుకొని గెలిచిన ఆ నాయకులు అదే పయనంపై స్థాయికివచ్చి స్వర్గీయ శ్రీమతి గాంధిగారే ద్రోహముచేసారు, ఇదిగుర్తించండి. నేడు యువప్రధాని శ్రీ రాజీవ్ గాంధి నాయకత్వంలో పనిచేయుచుండి ఎదుటి పంచంపబడిన కొందరు, ప్రధాని పదవికే ఎసరుపెట్టాలనుతలంచిన వారు, అసమర్థపాలనలు, అవినీతిపనులు నేడు రుదగుబడి పనులు లేకున్న చోపతి స్థితిమీకుకోవ్వాయి శ్రీరాజీవ్ నాయకత్వమును కాంగ్రెసు(ఐ) సంస్థను సవాల్ చేయుటయేకాక స్వర్గీయ ఇందిరాగాంధిని సుదాన్ పంప్రదోస్ నేర్పను ఉపయోగించుకొనటము అర్థరహితము ప్రజలు, ప్రజాసమన్యలు. త్యాగాలుఅంటేఏమిటో తెలియని కొందరితలను కాంగ్రెసు(ఐ) పార్టీకి వచ్చేకీటలంటే ప్రస్తుత కాంగ్రెసు(ఐ). రోనిముటాలగాధాలు, చెన్నుపోటుపర్యాలు ప్రవచన శ్రవణ -ఐండి సనసయ్య కాయిండ్ నెగ్రటివ్, కొత్తగూడెం,

నిర్ధారణ

హెయిలోరియ

దేవినేని ఉష

(గత సంచిక తర్వాయి)

13 "ఏమండీ" భర్తను కదిపింది.

"ఏమిటి?" తేడుకున్నాడు.

"మీరు జర్రికారండి. జరగార్సిందేదో జరుగుంది. దాన్ని ఎవరూ పగలరు?" అంటూ అతని గుండెపై తలపెట్టుకుని పడ్డింది. మోహన్ చేయి ప్రియ తల నిమురసాగింది.

"ప్లీజ్! మీరు ఎప్పుడూ అదే ఆలోచించకండి. ఇదరకు మీ ఫ్రెండ్ ధ్యానలో పడి నన్నుకూడా మర్చిపోయున్నాడు" చిరుకోపం అంది.

భార్యను గాఢంగా కౌగలించుకున్నాడు. "అది ఎప్పుడు జరగదు ప్రియా! కాకపోతే ప్రసాద్ అచూకీ తెలిస్తే బాగుండునని యోచిస్తున్నాను" అంటూ ప్రియను ఉక్కిరిబిక్కిరి చేస్తూ చిలిపిగా నవ్వసాగాడు.

వారంరోజులు జరిగిపోయాయి. నీలిమ కేసుకు రేపే క్లు చెపుతాడు. నీలిమ కోసం అటు అత్తింటివాడు కానీ, ఇటు పుట్టింటివాడుకానీ లేదు. ఆమె అయినవారంతా ఉండికూడా దిక్కులేనిది అయింది. మోహన్, ప్రియ మాత్రం ప్రతిరోజూ వచ్చి నీలిమకు ధైర్యం చెప్పేవారు. వారి ఆదరణ, స్నేహశీలత నీలిమ మర్చిపోదు. భర్త చేసిన పనిలో అమె గుండె చిన్నాభిన్న అయింది. బైటకువస్తే పట్టుండిపోతానేమో అన్న భయంతో అతను రాదలం లేళ్ళ నీలిమకు బాగా తెలుసు. తనకు శిక్షపడ్డాక రావచ్చు అప్పటికి అతని ప్రాణానికిప్యారంటీ ఏర్పడుతుందికదా!

ఆ రాత్రి నీలిమ కళ్ళు మూతలుపడటం లేదు. పట్టుపరుపుపై పడుకుంటే అమె సుకుమార దేహానికి జైల్‌లో కటికనేలపై నిద్రరావడమే మానేసింది.

భర్త చేసిన గాయం అమె గుండెలో రగలగా మండుతోంది. దుఃఖ -ఇంతవరకు ఏ భర్త భార్యను ఇటువంటి అగ్నిగుండంలోకి తోసివుండడు.

అంతటా నిశ్శబ్దం అలుముకుంది, టైటిల్ గడుస్తున్నా ప్రశాంతత అలముకుంది. సెంట్రిలు మాత్రం అటూఇటూ ఓటుగుతూ కాపలా కాస్తున్నారు.

గోడకు తలవాల్చి పిచ్చిగా ఆలోచిస్తూ కూర్చుంది. అమె కళ్ళముందు పుట్టింటివారు, అత్తింటివారు కదిలారు. కనీసం ఒక్కరైనా తనకోసం రాలేదనుకుంటే దుఃఖం వస్తోంది.

అందరూ అయినవారు ఉండి తనిలా అనాథ ఎందుకు అయిపోయింది? తనేకాదు ప్రియ, మోహన్ లేకపోతే తన పిల్లలుకూడా అనాథలే అయిపోయేవారు బాధగా అనుకుంది.

అందరితోనూ మంచిగానే ఉండాలని ప్రయత్నించింది. కానీ అందరూ తనని విరోధం చేసేవారు. తన మంచితనం అంతా బూడిదలో పోసిన పన్నీరు అయింది. మంచిగా ఉన్నంతకాలం పిల్చుదాన్ని చేసారు. వారిలోని దుర్మార్గాన్ని పనికట్టి దూరం చేసేసరికి చెడ్డదాన్ని చేసారు. భగవంతుడా! నా జీవితం అంతా బాధలమయం." చేసావు. ఇటువంటి ఈ జీవితాన్ని దేవు శుద్ధి చేయటమే ఉరిశిక్షలో అంతంచేయి నేను కోరుకునేది అదే! మోహనంగా ఏడవసాగింది. కానీపటికి తనే సమాధానపడింది. దుఃఖం ఉపశమించింది. అమె కనుముందు తండ్రి ప్రేమ, పుట్టిల్లు కదలాడాయి.

నీలిమ తండ్రి రాజమండ్రిలో కొబ్బరికాయల వ్యాపారి. నీలిమ పుట్టినాలుగేళ్ళకు తల్లి పార్వతి చచ్చిపోయింది. నీలిమను అమె తండ్రి రాఘవరావు పెంచసాగాడు. అమె పెంపకానికి దూరపు బంధువు, దిక్కులేని అనసూయను తీసుకువచ్చాడు. పేదకు అనసూయనానీ అమె కున్నదంతా అసూయే. రాఘవరావు ఇంట్లోని అదతోటను వదులుకోలేకపోయాడు. దాని ఫలితం అనసూయను వివాహం చేసుకున్నాడు. పాపకు అయాగావచ్చి సవతి తల్లి అయింది.

అనసూయకు అయినవారెవ్వరూ లేరు. చిన్నవాడే అమ్మా, నాన్న చచ్చిపోయాడు. ఎవరో బంధువుం ఇంట్లో పనిచేస్తూ పెరిగింది.

రాఘవరావు ఆర్థిక పరిస్థితి బాగానే ఉంటుంది. ఆ ఇంట్లో రాఘవరావు భార్యగా అమెకు ఏలోటూ లేదు. దరిద్రరాలోమంది నిరిలోకి వచ్చేసరికి అసలే అసూయ అధికంగా ఉన్న అమె మనసు నిప్పులు తొక్కిన కోతిలా అడుపుతప్పసాగింది. నీలిమను ఏక రెండ్లేళ్ళు బాగానే చూసేది. నీలిమ అరో పుట్టినరోజున రాఘవరావు కూతురికి బంగారుగొలుసు చేయించాడు. అప్పటినుండి నీలిమ బాధలు ప్రారంభం అయ్యాయి. అసూయను ఆ గొలుసు నీలిమను మెడలో వేసుకోనిచ్చేది కాదు.

ఆ గొలుసు ఉంటే నిన్ను కాపలా కాయలేను. నువ్వు పెద్దఅయ్యాకా ఇస్తానంటూ తనే ధరించేది. నీలిమ ఎదుస్తూ రోజూ తండ్రిరాగానే విన్నించేది చెప్పేది.

అటు కూతురితో, ఇటు అసూయతో అయినకు బాధగా ఉండేది. చిన్నపిల్ల మాటలు పట్టుకుని భార్యను అంటే అమె నొచ్చుకుంటుంది. అయినా తను కూతురికి బంగారుసగ చేయించడం తప్పే అనుకున్నాడు. అరేళ్ళ పిల్ల మెడలో అది ఉంటే అసూయ ప్రతిక్షణం అ పిల్లను కాపలాకాయాలి. అది అసూయకు విసుగే, స్వేచ్ఛగా ఆడుకునే నీలిమకు ప్రమాదమే. నీలిమకు అది అర్థంకాదు. కూతురి పేచీపడలేక అ సగపెట్టి తానే కూతురిని ఎక్కడికైనా తీసుకువెళ్ళేవాడు అసూయ అది సహించలేకపోయేది. అ సగ నీలిమకు తాను పెట్టినట్టు, భర్త కూతురికి అది అలంకరించి వెంట తిప్పుతున్నందుకు. అరేళ్ళపిల్లకు బంగారం పెట్టిన దగ్గరనుండి కాపలా కాయాలి. అ సగలో పాపకు ఎవరైనా అ పిల్లను ఎత్తుకుపోతే అప్పుడూ తనే బాధ్యురాలుఅవుతుంది అదీ ఆవిడ బాధ. అప్పటినుండి నీలిమ అంటే అమెకు గిట్టేదికాదు. భర్త ఇంట్లో లేనప్పుడు నీలిమ ఏది అడిగినా "నన్ను ఎందుకు అడుగుతావు? మీ నాన్నను అడుగు అని కసిరిపారేసేది. చిన్నారి నీలిమ కచ్చి పట్టలేక తండ్రిరాగానే విన్నప్పుడు మాటలు చెప్పేది. అది అసూయకు పెద్ద బాధ అయింది. రాఘవరావు అమెను ఏమి అనేవాడు కాదు. ఆపూట కూతురిని మరింత ప్రేమగా చూసుకునేవాడు.

అసూయతో ద్వేషాగ్ని రగలసాగింది. నీలిమను పట్టించుకోవడం మానేసింది. రాఘవరావు నీలిమను స్కూల్‌లో వేసాడు. నీలిమ చదువులో దాగా పైకి రాసాగింది. అమెకూడా విన్నప్పుడు అసలు పట్టించుకోదు.

[యింకావు

అందరి న్యాయం

ఇండస్ట్రియల్ ట్రేడ్ యూనియన్ల చట్టం

ఈ చట్టం 1926 అమలులోకి వచ్చింది. ఈ చట్టం భారతదేశం అంతటికీ అన్వయిస్తుంది. వివిధ పారిశ్రామిక రంగాలలో ఉన్న కార్మికులు ఒక సంఘంగా ఏర్పడి తమ హక్కుల కోసం పోరాడేందుకు ఈ చట్టం కల్పిస్తుంది. ఈ సంఘానికి ఒక కార్యవర్గం ఉంటుంది. ప్రతి సంఘం కూడా తప్పనిసరి క్రింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. కొన్నిసార్లు ఈ సంఘాలు తాత్కాలికంగా ఏర్పడినా కాలక్రమేణ రిజిస్టర్ చేసుకున్నారనే, పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద స్థానికంగా యూనియన్ నాయకులు కోర్టుల్లో ప్రాతినిధ్యం వహించి వాదించవలసి వుంటుంది. సాధ్యంగా పారిశ్రామిక వివాదాలు తీవ్రమైనప్పుడు సమన్వయంగా ఒప్పందాలు జరుగుతాయి. ఈ ఒప్పందాలు కార్మికులకు యాజమాన్యానికి మధ్య ఉద్యోగ సంబంధంగా జరగవచ్చు. లేదా ధనస్వాములపద్యకాని లేదా వ్యాపార అమ్మకానికాని ఒప్పందాలు జరగవచ్చు. ఇటువంటి ఒప్పందాలలో కార్మికుల హక్కులకూడా ప్రతిబింబించడం సాధారణంగా జరుగుతుంటుంది. కార్మికుల సంఘాలే కాకుండా యజమానుల సంఘాలుకూడా ట్రేడ్ యూనియన్ చట్టపరిధిక్రిందే వస్తాయి. వీడుగుడుకాని ఆ సంస్థ్యాకంటే ఎక్కువగాని సభ్యులు ప్రమోటర్స్‌గా ఏర్పడి ఒక సంఘాన్ని రిజిస్టర్ చేసుకోవచ్చు. అటువంటి రిజిస్ట్రేషన్ దరఖాస్తును సంబంధితరిజిస్ట్రారుకు పెట్టుకోవలెను అటువంటి దరఖాస్తులో సభ్యుల పేర్లు, వృత్తులు, చిరునామాలు అలాగే వారి వయసు మున్నగునవి ఉటంకించాలి. ముఖ్యంగా ట్రేడ్ యూనియన్ రిజిస్టర్ చేసేటప్పుడు ఆ సంఘం పేరు దాని లక్ష్యాలు సభ్యుల జాబితా కార్యవర్గం మున్నగునవి తెలియ చెప్పాలి. ముఖ్యంగా సభ్యుల్లకు జరిగే లాభాలు వాటి సభ్యత్వం నుంచి తొలగేటప్పుడు నిబంధనలు కూడా దరఖాస్తులో ఉండాలి! కార్యవర్గం ఎలా ఎన్నుకునేది నియమావళి వివరంగా సవరించేది మున్నగు విషయాలు ట్రేడ్ యూనియన్ నియమావళిలో పొందుపరచాలి. రిజిస్ట్రార్ ఏకారణము చేతనైనా కొత్తనమోదానికాలాన్నప్పుడు అది సంఘం అందించాలి. లేకపోతే రిజిస్ట్రేషన్ సాధ్యం కాదు. ఏ కారణం చేతనైనా ఒకే రకంగా కొత్త సంఘం రిజిస్టరైన పాత సంఘంలో చేరలేనాని ఇంకా ప్రాణాని లభించినచో ఆ సంఘం రిజిస్ట్రేషన్ జరిగే అవకాశం ఉండదు. ఈ నియమావళి అంతా పూర్తిచేసాకే రిజిస్ట్రార్ ఈ సంఘాన్ని రిజిస్టర్ చేయగలరు. అన్ని నియమావళి అమలు పరిచి పరిపాలన సంఘంనించి వచ్చినప్పుడు రిజిస్ట్రార్ ఈ సంఘాన్ని రిజిస్టర్ చెయ్యనంటే హక్కు ప్రతిపాదించే అవకాశంలేదు. ముమ్మడుగ్గనట్టి పాత సంఘాన్ని కొత్తదేదురో రిజిస్టరాయన్నా రిజిస్ట్రార్ కాదనకూడదు. ఈ దరఖాస్తు రిజిస్ట్రార్ తిరస్కరించినచో దీనిమీద అప్పీలుకు ఒకే జడ్జికంటే సివిల్ కోర్టుకు కేసును సమోదు చేసుకోవచ్చు.

రిజిస్ట్రార్ దరఖాస్తు స్వీకరించాక రిజిస్ట్రేషన్ పూర్తిచేసి సంఘానికి ఒక సర్టిఫికెట్ ఇవ్వాలి. ఏకారణంచేతనైనా మోసంచేసి ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ సంపాదించినచో ఆ సర్టిఫికెట్‌ను రిజిస్ట్రారు కాంక్రమంలో రద్దుచేసుకోవచ్చు. అటువంటి సందర్భంలో రిజిస్ట్రార్ రెండునెలలనోటీసు ఇవ్వవలెను. హైకోర్టులోఉన్న ప్రాంతాలలో రిజిస్ట్రార్ తిరస్కరించిన దరఖాస్తుపై హైకోర్టుకు అప్పీలుచేసుకోవచ్చు. రిజిస్టర్ అయినటువంటి ట్రేడ్ యూనియన్ ఒక కార్పొరేట్ బాడీగా సమానంగావ్యవహరించవచ్చు రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్ యొక్క నిధులు బీరాలు కార్యవర్గ అధికారులు ఇచ్చులకు సంఘం పరిపాలకు కోర్టు కేసులు నిర్వహణకు సభ్యులకు సష్టపరిహారానికి సంక్షేమానికి విద్యా సాంఘిక సదుపాయాలు వినియోగించవచ్చు. ఏదైనా పత్రిక నిర్వహించదలచితే దానికి నిధులు ఇచ్చుపెట్టవచ్చు. రాజకీయ కార్యక్రమాలకు ప్రత్యేకనిధులు నెలకొల్పవచ్చు ట్రేడ్ యూనియన్ అధికారులు ఒక ఒప్పందం చదువుచున్నాక ఆ ఒప్పందం ఆధారంగా క్రిమినల్ చర్యలకు అవకాశంలేదు. అయితే ఏదైనా నేరం చేయడానికి ఒప్పందం తుడుచ్చుకుంటే అది క్రిమినల్ చర్యకు దారి తీస్తుంది. కొన్ని ట్రేడ్‌యూనియన్లు కలిసి పనిచేయవచ్చు. అవసరమైతే మధ్యలో మేసమాచ్చుకోవచ్చు. సంఘం ప్రతి సంవత్సరం తమ వివరాలు రిజిస్ట్రార్‌కి పంపాలి.

—పోతుకూచి సాంబశివరావు

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

* ద్విభార్యం వీరసూర్య
విశ్వనాథం - మొగల్తూరు.
1985 అక్టోబరు 1987 ఫిబ్రవరి మధ్య ఉద్యోగప్రాప్తి కారాదోతే 1988 సెప్టెంబరు దాటేవరకు వేచి ఉండాలి.

* ఇరగవరపు సత్యనారాయణ మూర్తి - కాకినాడ
గృహయోగం లేదు. శనిమహాదశ మిశ్రమంగా వుంటుంది. ఇబ్బందులు. దారిద్ర్యతలు పెరుగుతాయి.

* వీరపల్లి అంజనీకుమార్ - శ్రీకాకుళం.
దశాశేషం వ్రాయలేదు. 1987 వరకు గురుబలం బాగాలేదు. వుంటే వ్యాపారం పోటీవల్ల కొంత నష్టం కలిగిస్తుంది.

* పొన్నమంద పాపారావు - నరసాపురం
ఇతరవివరాలు వ్రాయలేదు. ఉత్తర కన్యరాశి నడుస్తోంది 1987 మిశ్రమంగా వుంటుంది. రాహుకేతు గుణములకు శాంతిచేయడం మంచిది.

* కె. ఎ. వి - పుంగనూరు
గత 1985-86 సంవత్సరములో వివాహం కాకపోతే 1988 జూన్ 25 నుంచి వచ్చే ఏవివాహ శుభ్రాంతరం చదువు చేయించాలి.

* సంకా వెంకటేశ్వరరావు - మంచినీటి
కోసం స్థలాదరం. దానిని తగ్గించుటకు తగిన నియమం, ఇబ్బందులు, మంచివారి స్నేహం ఎలుకలిగిస్తారు. గ్రహకూటాలు బాగున్నాయి. పైదేవ్యాసం చేయవచ్చు.

* కె.సా.రా - అనంతపురం
శాస్త్రంలో సామాన్య విధులు, విశేష విధులు ఉంటాయి. మీరు నక్షత్రం గూర్చి చెప్పిన సామాన్య విధిని చూసి వివాహం చేసుకోవచ్చు. కాని మీ జాతక ప్రకారం స్త్రీకళ ప్రయోగ సూచనలున్నాయి.

* ఎం. ప్రసాద్ - విజయవాడ
భారత రాష్ట్రపతి కావాలంటే తగిన ప్రజ్ఞ - సామర్థ్యం ఉండాలి. మీకు జాతకం పూర్తిచేసి సంపదం చెయ్యలేదు. ఇక మీ కోరిక ఎలా నెరవేరుచుంది?

* రాము - సోంపేట
దశాశేషం వ్రాయలేదు. ఉలరాశి ననుసరించి 1986లో అవకాశం రాకపోతే 1987 ఫిబ్రవరి రోగా ప్రయత్నం చేయవచ్చు.

* కె.ఎస్.ఆర్. అంజనేయులు - విజయవాడ
1987 మే 1 వరకు శనిమహాదశాప్రభావం. ఈ కాలంలో కాకపోతే ఆ తరువాత బుధదశలో స్థానచలనం కూడవలున్నాయి.

* ఎం. రాజేంద్ర - కావలి
రాజకీయాలలో చెల్లిరోగా అనగా 1992 రోగా అనుకున్నా విద్య పూర్తిచేస్తారు.

* చుండూరి లక్ష్మీరాజ్యం - గుంటూరు
ఇంకనూ కాకపోతే 1987 అక్టోబరులోగా ఉద్యోగం కూడ వస్తున్నాయి.

వైద్యశర్మ

—తొయ్యేటి భానుమూర్తి

ఓటర్ల ఫోటో గుర్తింపు పద్ధతిలో అవకతవకలు

దొంగ ఓట్లు చేయకుండా, రిగ్గింగును అరికట్టేందుకు ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఫోటో గుర్తింపు కార్డు పద్ధతి ఎంత వరకు విజయం సాధిస్తుందో చెప్పడము కష్టముగా నున్నది. దీనికి కారణము ప్రభుత్వము రాజకీయ పార్టీలతో సంప్రదించకపోవటమేననిస్పష్టముగా తెలుస్తుంది. ఈ విషయముపై మొదట అన్ని రాజకీయ పార్టీలు రోను చర్చించక పోవటము అనాలోచితమైన చర్య అని నాయకులు విమర్శిస్తున్నారు. దేశంలో మొదటిసారిగా పెట్టాలన్న అత్యుత్తమ తప్పు. ఈ పథకాన్ని విజయవంతం చేయగలమా అన్న ఆలోచన ఉన్నట్లు కనబడుట లేదు. దీనిపై ఒక బిల్లు ప్రవేశపెట్టకుండానే ఒక జి.వో. ఆధారంగా కోట్లు రూపాయలు ఖర్చులో రంగంలోకి దిగడం ఆశ్చర్యకరము.

ఒక ప్రక్క ఎన్నికలు విజ్ఞప్తులలో పెదవామని ప్రకటనలుచేస్తు జనవరిలో ఫోటోలకు పడుగులు దీయడం విచారకరము. అసలు కొన్నినెలలు ముందుగా ఒక పథకము రూపొందించి, ఫోటోలకు కావాల్సిన ముడిపదార్థాలను దిగుమతి చేసుకొని, ప్రభుత్వమే కంట్రోలు రేటుకు ఫోటోగ్రాఫర్లకు అందిస్తే బాగుండేది. అసలు జనవరి మొదట వారానికిగూడ సర్వారావుపేట, పొన్నూరు తదితర ప్రాంతాలకు ఫోటో గుర్తింపు కార్డులు అందలేవనే వార్తలు వస్తున్నాయి. విస్తృత ప్రచారం లేకుండానే అకస్మాత్తుగా ఫోటో కేంద్రాలు ఏర్పాటుచేసి రెండురోజులలో దీయించుకోవాలని అర్భాటం చేయటం అర్థం లేనిది.

లోపాలు

రాజ్యాంగం ప్రకారము ఓటరు ఇంటికిపోయి ఓటువేయమని చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉన్నది. అయితే అధికారులు ఇష్టానుసారం కేంద్రాలుఏర్పాటుచేసి ఇష్టమొచ్చినట్టు నమోదు చేసుకోండి అనటం ఓటరు ప్రాథమిక హక్కును కాలరాచటమే అవుతుంది. ఈ చర్య త్వరగాపుగిరుండి అని మున్సిపల్ అధికారులపై జిల్లాఅధికారులుపై "రకైపీలు" సాగించటం దురదృష్టకరం.

కేంద్రాలవద్దకు వెళ్ళి పాటోలు తీసుకోవటానికి మధ్యతరగతి, ఉన్నత కుటుంబాలు, ఉద్యోగస్తులు, ముస్లిం స్త్రీలు తీవ్ర వైముఖ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

పోనీ ఆయా కేంద్రాలకు వెళ్ళి ఫొటోలు తీసుకొందామని వెళ్ళినవారు కూడా అక్కడి పద్ధతులను చూసి వెనుదిరుగుతున్నారు.

జేబు దొంగలకు పోలీసులు తీయిస్తున్న మారిరిగా ఓటర్లముందు ఇంటి నెంబరు పెట్టి తీయటం కొందరు అవమాన కరంగా భావిస్తున్నారు. కుర్చీలో కూర్చోపెట్టి బల్లపై నెంబర్లు పెట్టడం వలన స్త్రీలకు, పొట్టివారికి గుండెలపై ఆ నెంబర్లు రాచటంలో జంకుతున్నారు. దీనిపై గుంటూరు పట్టణంలో సంచలనం కల్గింది.

ఈలాంటి ఎగుడు దిగుడు నిర్ణయాల వలన గుంటూరు పట్టణంలో ఒక్కో కేంద్రంలో 20రు మించి ఓటర్లు రావటం లేదని తెలుస్తున్నది.

మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయగోరే అభ్యర్థులు పట్టణాలకు దగ్గరలోని గ్రామాల నుండి ప్రజలకు రోజు కూలీ ఇచ్చి తాము గతంలో ప్రాయించిన దొంగ ఓట్లను సొమ్ము చేయించుకొంటున్నారు. దీని వలన "రిగ్గింగ్" నివారించాలన్న ప్రధాన ఉద్దేశ్యమే దెబ్బ తింటోంది. అంతేగాక సమైన ఆలోచనలో ఓటువేసే మేధావుల ఓట్లు నేలపాలగు చున్నవి.

నివారణోపాయాలు :

ఈ లోపాలను నివారించటానికి గూడ కొన్ని సూత్రాలున్నాయి. గతంలో ఎన్యూమరేటర్‌లు ఇళ్ళకి వెళ్ళి వ్రాస్తున్న విధంగా ఇప్పుడు గూడ ఎన్యూమరేటర్‌లతో పాటు ఫోటో గ్రాఫర్‌లు గూడవెళ్ళి ఫోటోలు తీయుట వలన ఒక సమస్య పరిష్కారం అవుతుంది. ఆ ఫోటోగ్రాఫర్‌ను ఆ వార్డుకే కొన్ని రోజులపాటు కేటాయిస్తే ఆ ఇంట్లో మిగిలిన ఒకటి అరా ఓటును గూడ సద్వినియోగం చేయవచ్చు. దీని వలన అధికారులు ఆ ఇంట్లో ఎందరు ఓటర్లున్నారు అని నిర్ధారించవచ్చు.

పోతే ఓటర్లు గుర్తింపు కార్డుంపై శాసన సభ్యుడు లేక గెజిటెడ్ అధికారి సంతకాన్ని చేయించుకోవాలన్న నిబంధనను సడలించి ఎన్యూమరేటర్లే నిర్ధారించే హక్కును కల్గిస్తే ఈ కార్యక్రమం చురుగుగా సాగుతుంది.

అలాగే ఫోటో తీయించుకొన్న వారికి రసీదుకూడ ఇచ్చే ఏర్పాట్లు చేయాలి. లేనిచో కొందరు నాయకులు తారుమారు చేసే ప్రమాదం కూడ లేకపోలేదు.

అలాగే ముస్లిం స్త్రీలకు మహిళా ఫోటోగ్రాఫర్లను నియమిస్తే వారిఓట్లు నిరుపయోగం కాకుండా ఉండగలవు.

ఇలా ఇంటింటికి తిరగడానికి తగిన సిబ్బంది లేదని ఎంక్షన్ ఆఫీసర్లుచెప్పటం అర్థంలేనిది. గతంలో ఉద్యోగుల సమ్మె కాలంలో తాత్కాలికఉద్యోగులను నియమించిన సందర్భాన్నిగూడ మరచిపోరాదు.

కాగా కొన్ని పట్టణాలలో వార్డు విభజన జరగటంతోనే ఫోటోకార్యక్రమం మొదలెట్టారనే వదంతి వ్యాపించి, ముందు వార్డుల విభజన జరిపి ఆ వివరాలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు మాజీ కౌన్సిలర్‌లకు అందిస్తే వారుగూడ ఈ కార్యక్రమంలోసహాయ పడగలరు.

ఈ విధమైన ఒకపథకం ప్రకారం పోతేగాని విజయవంతంగాదు.

ఏది ఏమైన ఈ పథకం వలన ఫొటోగ్రాఫర్లకు కొంత ఉపాధి దొరికినదనే చెప్పవచ్చు. అయితే గ్రామాలలోని ఫొటోగ్రాఫర్లకు కూడా వీలున్నంతలో మున్సిపాల్టీలలో పనికల్పిస్తే బాగుంటుంది.

— నిమ్మరాజు చలపతిరావు

నారాయణమ్మ పేరంటాలు

అనాదిగా మన భారతదేశం, పుణ్యక్షేత్రాలకు ప్రసిద్ధికెక్కింది. ముక్కోటిదేవతలకు నెలవై, ఆధ్యాత్మిక కేంద్రంగా ధనిల్లుతుంది. సప్తదేవతలు మనకు, పూజ్యనీయులు, ఆరాధ్యనీయులు, అవతారపురుషులైన, రామకృష్ణులను, ఇతరదేవుళ్ళను, సద్గురువులైన సాయిబాబా, మొదలగు మహనీయులనూ, కామాక్షి, మీనాక్షి, కనకదుర్గ ఇత్యాదిదేవతలను- ముత్యాలమ్మ పోలేరమ్మ వంటి గ్రామదేవతలను, ఎందరెందరినో మిక్కిలిభక్తి శ్రద్ధతో పూజిస్తూ, సేవిస్తు, జన్మచరితార్థం చేసికొంటున్న ధన్యులు భారతజాతి ప్రజలు.

అలాగేకొన్ని ప్రాంతాలవారు, తమ ఇలవేలుపులుగా "పేరంటాళ్ళను" కొనటం పరిపాటి. అలా "పేరంటాలిగా" ప్రసిద్ధి కెక్కిన పుణ్యస్త్రీ "నారాయణమ్మ" నెల్లూరు. జిల్లాలోని గూడూరు తాలూకాలో వెలసి, భక్తులు పాలిట కల్పవల్లియై వినుతి గాంచిన దేవతా మూర్తి. అభయహస్తం చూపి, ఆదరించే అమృత మూర్తి.

పవహారేళ్ళకే సహగమనం చేసిన వీరనారీమణి అమె...ఆమె స్వగ్రామం గూడూరు తాలూకా "వెడిచర్ల". అయిన ఆమె మెట్టిన ఊరు గూడూరు. ఆమె సహగమనం చేసిందికూడా అక్కడే. సుగుణాంబరాశి, సౌందర్యవతి అయిన "నారాయణమ్మ"ను, "పాపిరెడ్డి" అనే పంటరెడ్డి కులస్తుడికి ఇచ్చి, వివాహం చేశారు అమె తల్లిదండ్రులు. కానీ దురదృష్టవశాత్తు, వివాహమైన సంవత్సరమైనా నిండకముందే అమె భర్త మరణించాడు. కోడెల బేరానికై, గోల్కొండ వెళ్ళిన పాపిరెడ్డి నవాబు దృష్టిదోషానికి గురై తిరిగి గూడూరు చేరుకోగానే విషజ్వరంతో మరణించాడు.

భర్త భౌతిక దేహం దర్శించటానికి బయలుదేరిన నారాయణమ్మ మార్గమధ్యంలో జారిపోయిన తన మెట్టెను గుర్తుగా దాచి మూడు శిలంను పాతింది అద్భుత. భర్త కాలానికి, ముమ్మాడ ప్రదక్షిణ గావించింది. సహగమనానికి అనుమతి తీసుకొంది. తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల వీడ్కోలు తీసుకొంది. పెండ్లినాటి అలంకరణ చేసుకొని, పకపక నవ్వుతూ, అందరూడు, భావేశంలో, దిగ్భ్రాంతులై చూస్తూండగానే సహగమనం గావించింది.

తదుపరి ఒక విదేశీయుడికి కనిపించి, తనుశిలగా వెలసిందని, అక్కడ దేవాలయం కట్టించమని ఆజ్ఞాపించిందని ప్రతీతి. వెంటనే అక్కడ దేవాలయం వెలసింది. చూడటానికి చిన్న దేవాలయం అయినా, చుట్టూ ప్రహరీతో, రకరకాల పూల చెట్లతో చూడముచ్చటగా ఉంటుంది. గర్భగుడిలో అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని ప్రతిష్ఠించ చేశాడు భక్తులు.

ఇప్పుడు ప్రతి నిత్యమూ దీపారాధన జరుగుతూ ఉంది. నవరాత్రులలో తొమ్మిది రోజులూ వైభవంగా ఉత్సవం చేస్తారు. కలశం స్థాపించి, విజయదశమి నాడు ఊరేగింపుగా తీసుకువెళ్ళి నిమజ్జనం చేస్తారు.

కనుమ పండుగ వెళ్ళిన పడుసటి రోజు ఏడాది పండుగ. ఆరోజు ఆమె సహగమనం చేసిన రోజు. ధారీ ఎత్తున ఉత్సవం, చేస్తారు. అమ్మవారిని గ్రామమంతా ఊరేగిస్తారు. ప్రతి శుక్రవారం, అనేక మంది భక్తులు వచ్చి, అమ్మవారిని దర్శించు కొంటారు. మొక్కులు చెల్లించుకొంటారు. పొంగలి నైవేద్యం సమర్పిస్తారు. చీర, సారెచ్చుకుంటారు. శ్రద్ధతో, నిష్ఠతోపూజిస్తే, మనసులో అనుకున్నకోరికలన్నీ తీరుతాయని అందరిగాఢవిశ్వాసం. ఇలాఎందరుభక్తుల హృదయాలలోనో, చిరస్థాయిగా నిలిచి వారిచేత అఖండపైన, పూజలు అందుకుంటూ, వారిపాలిటి కామధేనువై నిలిచిన మహిమాన్వితి కరుణామూర్తి "నారాయణమ్మ" పేరంటాలు. ఈమె అద్భుతచరిత్రను శ్రీ ముదివర్తి కొండమాచార్యులు గారు "నారాయణమ్మ" అనుపేర ప్రబంధంగా వెలువరించారు.

—కుమార్ టి. వి. సునంద

భారత్ పాకిస్తాన్‌ల మధ్య క్రికెట్ పోటీలు

పాకిస్తాన్ క్రికెట్ జట్టు నేపథ్యం

మనదేశ పర్యటన చేసి అయిదు టెస్టు పోటీలు. అవి "ఒక రోజు పోటీలలో" పాల్గొంటుంది. ఇప్పుడు మన దేశములో అడుచున్న శ్రీలంక క్రికెట్ జట్టు పర్యటన కార్యక్రమము ముగియగానే పాకిస్తాన్ జట్టు అడుగు పెడ్తుంది. 17 సభ్యులతో కూడిన పాకిస్తాన్ జట్టు నకు మేటి ఆటగాడు ఇమ్రాన్ ఖాన్ కెప్టెన్‌అతని "డిప్యూటీ", "వికెట్‌కీపర్" జావేద్ మియందాద్ ఈ జట్టులో నాసీం అక్రమ్, డాక్టర్ ఖాన్, సలీం జాఫర్ "సెన్ చాంప్లస్," అబ్దుల్ ఖాదర్, తౌసీఫ్ అహమ్మద్ స్పిన్నర్ ఓపనర్ షోహెబ్ మహమ్మద్. యిది వరకటి పాకిస్తాన్ "పెస్టుబౌలర్" హనీఫ్ మహమ్మద్ మనోజ్ మహమ్మద్, మెహ్ సీన్ ఖాన్ స్థానములో ఆడుచున్నారు. ఈ జట్టులోయుంచా ఎమీన్ రాజా, సలీం మాలిక్, ఫాసీం ఉమర్, సలీం యూసఫ్(వికెట్‌కీపర్), ముదసర్ నాజార్, అసీఫ్, ముజవర్, జుల్‌ఖర్ నయ్యా (వికెట్‌కీపర్), ఏజాస్ అహమ్మద్, మసూర్ హెలాహీ, జాకీర్‌ఖాన్ కలరు. మనదేశజట్టునకు సారథ్యము, ఆటగాళ్ళపేర్లు త్వరలో జాతీయక్రికెట్ సమాచ్యనిస్థయించవలసి యున్నది. కపిల్‌దేవ్ నాయకత్వమున శ్రీలంకలో ఆడిన మనదేశ జట్టు కొద్ది మార్పులతో అదే అవకాశమున్నది.

ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య మొట్టమొదటిసారిగా 1952లో క్రికెట్‌పర్యటనలో ప్రారంభమయ్యాయి. ఇప్పటికి రెండు దేశాలమధ్య 35 టెస్టుమ్యాచులు జరుగగా ఇండియా నాలుగు విజయాలు అరు ఓటములు, 25 డ్రా అయినవి.

రెండుదేశములమధ్య మొట్టమొదటి టెస్టు పోటీ 1952 అక్టోబరు 16, 17, 18న ఢిల్లీలోజరిగినది. ఇండియా జట్టునకు లాలా అమర్‌నాథ్, పాకిస్తాన్ జట్టునకు ఎ. హెచ్. కర్దార్ కెప్టెన్‌లు.

రెండు దేశములమధ్య జరిగినటెస్టు పోటీలలో అత్యధిక పరుగులు 1983 జలంధర్ టెస్టులో గేయక్వార్ 201 పరుగులు (ఇండియా). 1932 హైదరాబాద్ టెస్టులో జావేద్‌మియందాద్ 280 పరుగులు చేసిన ఘనత కలదు.

షార్జా నాలుగుదేశముల టెస్టులో ప్రశంసనీయముగా ఆడిన శ్రీ రెండు జట్ల పోటీలు అనిశ్చితంగాయుండును.

—ముకరమ్

రెండు దేశముల జట్ల కెప్టెన్‌ల వివరాలు

పర్యటన సంవత్సరము	కెప్టెన్‌లు ఇండియా	పాకిస్తాన్
1952 (ఇండియాలో)	లాలా అమర్‌నాథ్	ఎ.హెచ్. కర్దార్
1955 (పాకిస్తాన్‌లో)	వినూమన్‌కాడ్	ఎ.హెచ్. కర్దార్
1960 (ఇండియాలో)	కంట్రాక్టర్	ఫజల్ మహమ్మద్
1978 (పాకిస్తాన్‌లో)	బిషన్‌సింగ్ బేడీ	ముష్తాక్ మహమ్మద్
1979-80(ఇండియాలో)	సునీల్ గవాస్కర్ బి.ఆర్. విశ్వనాథ్	ఆసిఫ్ ఇక్బాల్
1982-83(పాకిస్తాన్‌లో)	సునీల్ గవాస్కర్	ఇమ్రాన్‌ఖాన్
1983 (ఇండియాలో)	కపిల్‌దేవ్	జహీర్ అబ్బాస్
1986 (ఇండియాలో)	కపిల్‌దేవ్	ఇమ్రాన్‌ఖాన్

బొరగాంలో ఘర్షణ

త్రిపురాంతకం స్టేట్‌బాంక్ ఋణాలు

మార్కాపురం, జనవరి 15 : స్టేట్ బ్యాంక్, త్రిపురాంతకం బ్రాంచ్. 1986లో 12 లక్షల డిపాజిట్ల లక్ష్యానికి గాను, రు. 5 లక్షలు సేకరించినారని, అలాగే రు. 15 లక్షల అడ్వాన్సులకుగాను రు.36 లక్షలు లక్ష్యానికిమించి ఆర్థిక సహాయం అందించారని బ్రాంచి మేనేజరు శ్రీ వై. సాంబశివరావు చెప్పారు.

1987లో రు. 16 లక్షలు డిపాజిట్లు నేకరించాలని, రు.19లక్షలు అడ్వాన్సుగా ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకొన్నట్లు మేనేజరు చెప్పడింది. (వి)

పెర్కిలి

పెర్కిలి, జనవరి 15 : పెర్కిలి మండలంలో పున్న బొరగాం గ్రామంలో యిరువర్గాలకు జరిగిన కొట్లాటలో గాయాలు తగిలిన వ్యక్తులను పెర్కిలి పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. గత ఏడాది బొరగాం గ్రామంలో బలహీనవర్గాలవారికి ప్రభుత్వం 30 పక్కా ఇండ్లను కట్టించుటకు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారి దగ్గర రు. 350 చొప్పున పనులుచేసి, పక్కా భవనాలునిర్మించడం జరిగింది. ఇంతలో మండల రెవెన్యూ అధికారి అందులో దొమ్మంచుగుడు అడ్డులుకారని ప్రకటించి ఆ గ్రామంలో వారిలో కొంతమందికి ఆ కట్టిన ఇండ్లనుకేటాయించారు. దరిమిలా ఆ కొమ్మంచుగుడు పెర్కిలి మున్సబు కోర్టునుండి ఉత్తర్వులు పొందిప్రభుత్వ ఉత్తర్వులను ఆటంకపరిచారు. కాని క్రొత్తగా నామినేటు చేసినవారు ఆ ఇండ్లలో ప్రవేశించుటకు ప్రయత్నం చేయగా లోగడ ఉన్నవారు నిరోధించగా పోట్లాట జరిగింది.

పెర్కిలి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. శ్రీనివాసరావు పర్యవేక్షణ చేస్తున్నారు.

టెక్కలిలో బస్‌డిపో

ఒకనెల లోపల టెక్కలిలో ఆర్.టి.సి. డిపోను 10 బస్సులతో స్థాపించి అచట నుండి విస్తరించబడిన మార్గాలలో క్రొత్త ఆర్.టి.సి.బస్సులు నడుపబడగలవని విజయనగరం ఆర్.టి.సి. రీజినల్ మేనేజరు తెలిపారు. వసతి, ఇతర సౌకర్యాలు ఏర్పాట్లు చేయబడుతున్నవని, ఇందుకు నాందిగా శ్రీకాకుళం డివిజనల్ మేనేజరును నియమించారని ఆయన తెలియచేశారు.

"ప్రతిస్పందన"లో అర్జున్, శోభన

పూర్తికావచ్చిన ప్రతిస్పందన

యువనిర్మాత జి. పార్థసారథి యువ దర్శకుడు అనిల్‌కుమార్ దర్శకత్వంలో యాక్షన్‌కింగ్ అర్జున్ కథానాయకునిగా, అందాలతార శోభన కథానాయికగా నిర్మిస్తున్న యాక్షన్, సామాజిక సమస్యాత్మక చిత్రం "ప్రతిస్పందన" రెండున్నరపాటలుతప్ప చిత్రనిర్మాణం పూర్తికావచ్చింది.

చంద్రోదయా మూవీ క్రియేషన్స్ సహకారంపై తయారవుతున్న ఈ చిత్రంలోని ఐదు పాటలలో మూడుపాటల చిత్రీకరణ జరిగింది. ఈ మూడు పాటలు మూడురకాలుగా అనేక ప్రదేశాలలో అత్యధికమైన ఖర్చుతో చిత్రీకరించారు. ఒకపాటలో నాయకు నాయికలతో పాటు 50 మంది నర్తకీ నర్తకులతో మూడురకాల సెట్స్‌లో మూడు రోజులపాటు చిత్రీకరించారు వృత్యదర్శకుడు శివశంకర్ నృత్య సారథ్యంలో చిత్ర దర్శకులు అనిల్‌కుమార్. ఈ పాట చిత్రంలో ఒక ఆకర్షణ కాగలదు. మరో పాటను మద్రాసులోని విజయాగార్డెన్స్, వి.జి.పి., బొటానికల్ గార్డెన్స్ మొదలయిన అందమైన ప్రదేశాలలో చిత్రీకరించారు. మరోపాట ఒక చిత్రమైనపాట. దీనిని క్లబ్‌సెట్‌లో చిత్రీకరించారు.

"ప్రతిస్పందన; యాక్షన్ చిత్రమైనా ఇది ఒక సామాజిక సమస్యాత్మక చిత్రంగా పేర్కొనవచ్చును. ఈ కథ ఒక ప్రయోజనాత్మక కథ. కథానాయకుడు అర్జున్‌ను ఒకకొత్తరకం హీరోగా చూపించే చిత్రం. ఒక కొత్తరకం పాత్రలో, కొత్తరకం గెటప్‌లో అర్జున్ కనిపిస్తారు. అనుకున్న విధంగా, అనుకున్న షెడ్యూల్స్‌లో రాత్రింబవళ్ళు పనిచేసి ఈ చిత్రాన్ని మూడొంతులు పూర్తిచేశారు. ఇంకా రెండున్నర పాటలు, కొంత పాచ్‌వర్క్ మాత్రం ఉంది. ఈ షూటింగు జనవరి 10తో మొత్తం పూర్తవుతుంది" అన్నాడు ఈ చిత్రనిర్మాత జి. పార్థసారథి. పరిశ్రమలో విశేషానుభవంగల యువకుడు డి. భాస్కరరావు నిర్వహణలో తయారవుతున్న చిత్రంలో అర్జున్, శోభన నాయకా నాయికలు కాగా, శరత్‌బాబు, గొల్లపూడి, రాజేష్, సుమిత్ర, దేవి సీత, హేమసుందర్, పొట్టిప్రసాద్, చలపతిరావు ఇతరముఖ్యపాత్రలు పోషిస్తుండగా రాజేంద్రప్రసాద్ ఒక ప్రత్యేక పాత్రను దరిస్తున్నాడు.

చక్కని చిత్రీకరణ విధానంలో సిద్ధహస్తుడైన అనిల్‌కుమార్ దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రానికి సంగీతం: కృష్ణ-చక్ర; కెమెరా: శరత్, మాటలు: పూసల, కూర్పు: సత్యం, నాగేశ్వరరావు, ఆర్ట్: రామచంద్రసింగ్, సైట్స్: సాహుల్ నృత్యాలు: శివశంకర్, ప్రొడక్షన్: ఎమ్. రామారావు. కో-డైరెక్టర్: అడుర్తి సాయిభాస్కర్, నిర్మాత: జి. పార్థసారథి, నిర్వహణ: డి. భాస్కరరావు ఈ చిత్రంలో సాహుల్ పనిచూపిన సైట్స్ కూడా ఒక ప్రత్యేక ఆకర్షణ అంటున్నాడు దర్శకుడు అనిల్‌కుమార్.

—శ్రీనివాస్

సినిమా వార్తలు

బేతనీ కాలనీ వారికి గృహ నిర్మాణం

దాచేపల్లి, జనవరి 15 : దాచేపల్లి మున్సిపల్ పరిధిలోని బేతనీ కాలనీ వాసులకు (కుష్ఠు రోగుల కాలనీ) ప్రభుత్వం, ఇతర సంస్థలు వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నాయి. అందులో ఒక భాగంగా "హెల్‌పేజ్ ఇండియా" సంస్థవారు ఇండ్ల నిర్మాణానికి మూడు లక్షల డెబ్బై నాలుగు వేలు ఇవ్వాలని నిశ్చయించిందని. ప్రస్తుతం 2 లక్షల 74 వేలు ఇస్తున్నామని సంస్థ ప్రాజెక్టు అడ్వైజర్ శ్రీ ఆర్. నరసింగరావు, సభలో మాట్లాడుతూ చెప్పారు. ఇదే విధంగా 300 సంస్థలు సహక

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ (రిజిష్టర్డు) హైదరాబాదు

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయములలో 1987-88 విద్యాసంవత్సరములో 5వ తరగతిలో చేరుటకై సమితి స్థాయి ప్రవేశ పరీక్ష ప్రకటన

1. ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థచే రాష్ట్రములో నిర్వహింపబడుచున్న ఈ క్రింద సూచింపబడిన గురుకుల విద్యాలయములలో 1987-88 విద్యా సంవత్సరమునందు బదవ తరగతిలో విద్యార్థిని/విద్యార్థులను చేర్చుకొనుటకు సమితి స్థాయిలో ది. 14-3-87 న మరియు ది. 15-3-1987 న ప్రవేశ ప్రాతపరీక్షలు నిర్వహింపబడతాయి.

అ) అన్ని జిల్లాలలో వున్న బాలుర మరియు బాలికల సాధారణ గురుకుల విద్యాలయములు. వీటిలో ప్రవేశమునకు ఆయా జిల్లాలకు చెందిన వారు మాత్రమే అర్హులు.

ఆ) శ్రీకాకుళము, విజయనగరము, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కర్నూలు, అదిలాబాదు, వరంగల్లు మరియు ఖమ్మం జిల్లాలలో గల గిరిజన బాలుర మరియు బాలికల గురుకుల విద్యాలయములు. వీటిలో ప్రవేశమునకు ఆయా జిల్లాలకు చెందిన వారు మాత్రమే అర్హులు.

ఇ) కృష్ణా జిల్లాలోని పులిగడ్డ (బాలుర) మరియు మెదక్ (బాలికల) లోని గురుకుల విద్యాలయములు. ఈ రెండు విద్యాలయములు గుపాను బాధితుల పిల్లలకు, పెట్టిబాకిరి నుండి విముక్తి పొందిన వారి పిల్లలకు, అపరిశుభ్ర వృత్తుల వారి పిల్లలకు, షెడ్యూల్డు కులము మరియు షెడ్యూల్డు తెగల వారి కొరకు ప్రత్యేకింపబడినవి. ఈ రెండు పాఠశాలలో ప్రవేశమునకు పై వర్గములకు చెంది, రాష్ట్రములోని అన్ని జిల్లాలలో గ్రామీణ/పట్టణ ప్రాంతములందలి గుర్తింపబడిన పాఠశాలలో చదువుచున్న బాలబాలికలందరు అర్హులే. ప్రభుత్వ నిబంధనల ననుసరించి రాష్ట్రస్థాయిలో ఈ విద్యాలయములందు ప్రవేశము ఇవ్వబడును.

ఈ) విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం, కర్నూలు జిల్లాలోని శ్రీశైలం మరియు వల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్‌లలో వచ్చే విద్యా సంవత్సరమునుండి నెనుకబడిన తరగతులకు చెందిన బాలుర కొరకు క్రొత్తగా ప్రారంభింపబడు గురుకుల విద్యాలయములు. సింహాచలం ఆంధ్ర ప్రాంతము వారికి, శ్రీశైలం రాయలసీమ ప్రాంతము వారికి, నాగార్జునసాగర్ తెలంగాణా ప్రాంతము వారికి కేటాయింపబడినవి.

నిబంధనలు :

1. వయఃపరిమితి :

ఎ) షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులములకు చెందని బాల బాలికలు 1-9-76 మరియు 31-8-78 తేదీల మధ్య పుట్టి ఉండాలి. అనగా బాలురు/బాలిక 31-8-87 నాటికి 9 సంవత్సరములు నిండి, 11 సంవత్సరములలోపు వయస్సు కలిగి వుండాలి.

బి) షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులములకు చెందిన బాల బాలికలు, 1-9-74 మరియు 31-8-78 తేదీల మధ్య పుట్టి ఉండాలి. అనగా 31-8-87 నాటికి 9 సంవత్సరములు నిండి, 13 సంవత్సరములలోపు వయస్సు కలిగి ఉండాలి.

2. ఆదాయ పరిమితి :

ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ ఆధారముగా 12,000 రూపాయల లోపు సంవత్సర ఆదాయము కలిగిన బాల బాలికలకు ప్రవేశము కల్పింపబడును. ఇంకనూ సీట్లు మిగిలివచో, 15,000/- రూపాయల లోపు సంవత్సరాదాయము కలిగిన బాల బాలికలకు మరియు అ తదుపరి సీట్లుమిగిలి నచో 18,000/- రూపాయల లోపు సంవత్సరాదాయము కలిగిన బాల బాలికలకు ప్రాధాన్యక్రమముగా ప్రవేశము కల్పింపబడును.

3. విద్యార్హతలు :

బాలురు/బాలిక 1985-86 మరియు 1986-87 విద్యా సంవత్సరములలో ఖరారవధికముగా గ్రామీణ ప్రాంతము లందుగల రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో గుర్తింపబడిన పాఠశాలలో ఏ తరగతిలోనైనా చదువుచుండ వలెను.

ఎ) షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన బాలురకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతములో గల ప్రభుత్వ విద్యా శాఖచే గుర్తింపబడిన పాఠశాలలో చదువుచున్నవారు ప్రవేశ పరీక్షకు అర్హులే.

బి) పైన తెలిపిన వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేకింపబడిన గురుకుల విద్యాలయములో ప్రవేశము కోరువారు పట్టణ ప్రాంతములోని గుర్తింపబడిన పాఠశాలలో చదువు చున్నవారు ప్రవేశ పరీక్షకు అర్హులే.

సి) జంట నగరములందలి గురుకుల విద్యాలయములో (హైదరాబాదు, సికింద్రాబాదు) ప్రవేశముకోరు విద్యార్థులు, జంటనగరములందలి ప్రభుత్వంచే గుర్తింపబడిన పాఠశాలలో చదువు చుండవలెను. అట్టి బాలురు/బాలిక 1985-86 మరియు 1986-87 విద్యా సంవత్సరములలో నిరవధికముగా పై పాఠశాలలోనే ఏ తరగతులలోనైనా చదువు చుండవలెను.

4. పరీక్షా కేంద్రములు

డివ్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ వారి కార్యాలయము ఉన్నచోటనుండి పూర్వపు సందాయతి సమితి కేంద్రములు మరియు పట్టణ ప్రాంతపు డివ్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ వారి కార్యాలయములు ఉన్నచోటంటే అన్ని జిల్లా కేంద్రములు.

5. ఇతర వివరములు

1) ప్రతి గిరిజన గురుకుల పాఠశాలయందు 90 సీట్లు గలవు. వానిలో 70 సీట్లు షెడ్యూల్డు తెగల వారికి, 10 సీట్లు షెడ్యూల్డు కులముల వారికి, 4 సీట్లు వెనుకబడిన తరగతుల వారికి, 2 సీట్లు ఇతరులకు మరియు 4 సీట్లు ఏజెన్సీ ప్రాంతములో పనిచేయుచున్న ప్రభుత్వోద్యోగుల పిల్లలకు కేటాయింపబడినవి. ఈ నాలుగు సీట్లలో ప్రవేశము కోరు విద్యార్థిని/విద్యార్థి తల్లి లేక తండ్రి గత 5 సంవత్సరముల నుండి, ఏజెన్సీ ప్రాంతమందు రాష్ట్ర ప్రభుత్వోద్యోగములో నుండవలెను.

2) ఇతర గురుకుల పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ననుసరించి వారుగు శాతం సీట్లు షెడ్యూల్డు తెగల వారికి, 14 శాతం షెడ్యూల్డు కులముల వారికి 25 శాతం, వెనుకబడిన తరగతుల వారికి 3 శాతం మిలిటరి ఉద్యోగస్తుల పిల్లలకు మరియు 3 శాతం వికలాంగులకు కేటాయించబడినవి.

3) వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేకించిన పాఠశాలలో (సింహాచలము, శ్రీశైలము, నాగార్జునసాగర్) 80 శాతం వెనుకబడిన తరగతుల వారికి (బిసి ఏలో 20%, బిసి బిలో 28%, బిసి సిలో 3%, బిసి డి 19%) 15 శాతం షెడ్యూల్డు కులముల వారికి, 6 శాతం షెడ్యూల్డు తెగల వారికి, 9 శాతం నోమాడిక్ టైబ్సు (సంచార జాతులు) వారికి కేటాయించబడినవి.

4) సమితి స్థాయిలో ప్రవేశ పరీక్షలు తెలుగు, లెక్కలు మరియు జనరల్ నాలెడ్జి (సామాన్య, సాంఘిక శాస్త్రములలో కూడిన) పాఠ్య విషయములలో 31-12-86 నాటికి ముగింపబడు 4వ తరగతి పాఠ్య ప్రణాళిక ననుసరించి జరుపబడును. అన్ని గురుకుల పాఠశాలలో విద్యా బోధన తెలుగులో జరుపబడును.

5) ఈ ప్రకటన తేదీకి పూర్వము అర్హులు అయితే ఇటువంటి బాలు వారి భద్రతోరకు సంబంధించిన వివరములు పూర్తి న్యాయబద్ధమైన పత్రత పొంది, వారు ఇదివరలో చదువు పాఠశాలయందు అధికారముగా నమోదు చేయబడిఉన్న బాలుడు/బాలికలు ప్రవేశ పరీక్షకు ఉద్దేశించిన ఫారములు ఫూర్తిగా డిజిస్టర్డ్ డాక్యుమెంట్స్‌తో జుణవు పర్చవలెను. ఈ ప్రకటన తేది తదుపరి దత్తత పొందిన విద్యార్థిని/విద్యార్థులు ప్రవేశ అర్హులు కాదు.

6) వివిధ జిల్లాలలో నున్న గురుకుల పాఠశాలల వివరములు డివ్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ వారి వద్ద లభించును.

7) అర్హులైన విద్యార్థిని/విద్యార్థుల తల్లిదండ్రులు/న్యాయబద్ధమైన సంరక్షకులు తమ బాలుని/బాలికను గురించి వివరములు ఈ క్రింద సమూనాలో జిల్లా కాగితముపై వ్రాసి తమ సంబంధిత డివ్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (అనగా ఇంతకు పూర్వము సమితి కేంద్రముగా నుండి ప్రస్తుతము మండల కేంద్రము) గారికి తేది 5-2-87 లోగా చేరునట్లు పంపవలెను.

1) మండలము (పరీక్ష కేంద్రము) పేరు, జిల్లాతో సహా :

2) బాలుని/బాలికల పేరు :

3) తండ్రిపేరు (ఇంటి పేరుతో సహా) వృత్తి, తల్లి తండ్రి : పనిచేయుచున్న కార్యాలయము.

4) తండ్రి/న్యాయబద్ధమైన సంరక్షకుని చిరునామా :

5) పుట్టినతేది. :

(సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునినుండి పొందిన సర్టిఫికేట్ కాపీ జత పర్చవలెను.)

6) విద్యార్థి/విద్యార్థిని ప్రస్తుతము చదువుచున్న తరగతి మరియు పాఠశాల వివరములు, స్కూలు పేరు, ఊరు, మండలము, జిల్లా మొదలగునవి (సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుని నుండి పొందిన సర్టిఫికేట్ కాపీ జత పరచవలెను.

7) విద్యార్థి తల్లిదండ్రులు/న్యాయబద్ధమైన సంరక్షకుని సంవత్సర ఆదాయం (సంబంధిత మండలాధికారి) (రెవెన్యూ అధికారి) నుండి పొందిన సర్టిఫికేట్ జత చేయవలెను.

8) విద్యార్థి 1985-86 విద్యా సంవత్సరము నుండి దరఖాస్తు తేది వరకు నిరవధికముగా చదివిన పాఠశాలలు మరియు తరగతుల వివరములు.

(సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునినుండి పొందిన సర్టిఫికేట్ కాపీని జత చేయవలెను.

9) (ఎ) విద్యార్థి షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులకు చెందినచో పదవ కులము వివరములు. వెనుకబడిన కులము అయినచో కులము మరియు గ్రూపు తప్పనిసరిగా తెలుపవలెను. లేక విద్యార్థి/విద్యార్థిని తల్లిదండ్రులు సమాన బాలురులు/పెట్టాకిరి నుండి విముక్తి పొందిన వారు లేక అపరిశుభ్ర వృత్తులలో ఉన్నవారు అయినచో అవివరములు (సంబంధిత మండలాధికారిచేపొంది సర్టిఫికేట్లు జతచేయవలెను)

(బి) విద్యార్థి తల్లి/తండ్రి ఏజెన్సీ ప్రాంతమున గత బదు సంవత్సరములనుండి రాష్ట్ర ప్రభుత్వోద్యోగములో పనిచేయుచున్నచో అవివరములు (ఉద్యోగము పేరు, కార్యాలయము వున్న ఊరు ఉద్యోగములో పనిచేసిన కాలము, ఏ తేదీనుండి ఏ తేదీవరకు) (సంబంధిత కార్యాలయాధిపతి నుండి పొందిన సర్టిఫికెట్టు కాపీ జత చేయవలెను.

(సి) విద్యార్థి తల్లి/తండ్రి మిలిటరీ ఉద్యోగస్థుడా (మాజీ, ప్రస్తుతం) అయినచో ఆ వివరములు పైన తెల్పినట్లు సకలను జతపర్చవలెను.

(డి) విద్యార్థి- అంగవికలుడు అయినచో అట్టివివరములు (పోటోతో సహా), అర్థోపెడిక్ సివిల్‌సర్జన్ నుండి పొందిన సర్టిఫికేట్‌తో జతపరచవలెను.

10) విద్యార్థి చేరదలచిన గురుకుల విద్యాలయము పేరు.

పైన తెలిపిన వివరములన్నియు యదార్థములు. వీటిలో ఏవైనా పొరపాటు ఉన్నచో అందుకు నేను పూర్తి బాధ్యుడను/బాధ్యురాలను.

తల్లి/తండ్రి/సంరక్షకుని సంతకము

అంకా ఇతర వివరములు సంబంధిత డివ్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ వారి నుండి పొందవచ్చును.

(సం) డి. కొండారెడ్డి
కార్యదర్శి

హిందీలో తెలుగు నవల సమత

హైదరాబాద్, జనవరి 15 :
కుమారి నాసిరెడ్డి తాదేవి తెలుగులో రచించిన సమత తెలుగు నవలను హిందీలో ప్రకటించుటకు ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ నిర్ణయించింది అనువాద కార్యక్రమం కుమారి దేవీ తెలుగులో వంకి అప్పగించింది. 1987 ఫిబ్రవరి నెలాఖరున 'సమత' నవలను హిందీలో ప్రకటించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భూసేకరణ ప్రకటన

ఎల్ఎ/223/86

1928 సంవత్సరపు 38వ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/లచే సవరించబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో సెక్షన్ 4 క్రింద జారీచేయబడిన ముసాయిదా ప్రకటన.

వరంగల్ జిల్లా, మహబూబాబాద్ మండలము కొల్లగుట్ట తండా H/O రెడ్యాల్ గ్రామములో ఉన్న క్రింది పెడ్యూలు దాబలా భూమి పేదవారికి గృహ స్థలములకై కేటాయించుటకు ప్రజోపయోగము నిమిత్తం అవసరమై ఉన్నదని వరంగల్ జిల్లా కలెక్టరుగారు భావించుచున్నందున 1923 సం. 38 చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ భూసేకరణ చట్టము 22/76 లచే సవరణ చేయబడిన 1894 సంవత్సరపు 1వ చట్టములో 4వ సెక్షన్ యొక్క నిబంధనలను అనుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీచేయడమయినది, వరంగల్ జిల్లా కలెక్టరుగారు ఇందుమూలంగా మండల రెవిన్యూ అధికారి, మహబూబాబాద్ గార్కి చట్టములోని సెక్షన్ 4/2 నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను నిర్వర్తించుటకై అధికార మిచ్చుచున్నాను.

పెడ్యూలు

జిల్లా : వరంగల్ మండలము : మహబూబాబాద్ గ్రామము : కొల్లగుట్టతండా

సర్వే నెంబరు	భూమియొక్క వివరణ	అక్రమణదారుడు లేక భూమి యొక్క యజమాని పేరు	తీసికొనవున్న విస్తీర్ణము సుమారు ఎకరములు/ సెంట్లు
44/1	బుస్కి	వెన్న వెంకట్రాం నర్సయ్య (పట్టాదారు&అక్రమణదారు)	0-10
57	,,	వెన్న సీతారాంరెడ్డి (పట్టాదారు&అక్రమణదారు)	1-12
58	,,	వెన్న సీతారాంరెడ్డి (పట్టాదారు) వెన్న వెంకట్రాంరెడ్డి (అక్రమణదారు)	0-23
		మొత్తము	2-05

కలెక్టర్
వరంగల్

తెలుగు సమాచారం Ro. No. 53/Ad-I/C2/87

మండల ప్రజాపరిషత్‌ల అవతరణ

హైదరాబాదు, జనవరి 15: ఆంధ్ర ప్రదేశ్ మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా పరిషత్తులు, జిల్లా ప్రణాళికా అభివృద్ధి మండలుల చట్టం(1986)క్రింద నేటినుంచి రాష్ట్రంలో 1100 ప్రజా పరిషత్తుల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. అయితే హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం, మునిసిపాలిటీలు, రాష్ట్రంలోని కంటోన్మెంటు ప్రాంతాలను మాత్రం ఈ చట్టంనుంచి మినహాయించారు. మండల ప్రజా పరిషత్‌లలో గ్రామాలలో అయితే 35 వేల సంచి55 వేల దాకా జనాభా ఉంటుంది. గిరిజన ప్రాంతాలలో మాత్రం ఒక మండల ప్రజాపరిషత్తులో జనాభా 35 వేల లోపు ఉండవచ్చు.

ఈ పరిషత్‌ల కేంద్రాల ఎంపికలో ప్రభుత్వం సామీప్యం, బ్యాంకింగ్, కమ్యూనికేషన్లు, వైద్యసౌకర్యం, ఇన్సు స్టాండు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లేక ఉపకేంద్రం, లేదా డిస్పెన్సరీ, పోలీసుస్టేషను, పోస్టాఫీసు,హైస్కూలు మార్కెట్ యార్డు వంటి సౌకర్యాలను పరిగణనలోనికి తీసుకొన్నది.

జిల్లాంతవారీగా ఈదిగువ తెలిపిన మండలాలకు అడ్డుగా మండల కార్యాలయాలుగా ఉంటాయి. అలా ప్రధాన కార్యాలయాలు అదే ఊళ్ళోలేని మండలాలకార్యాలయాలపేర్లుప్రాంతాల్లో ఉన్నాయి.

కర్నూలు జిల్లా

నంద్యాల, మహానంది (తిమ్మాపురం), పాణ్యం, బండి ఆత్మకూరు, గడివేముల, ఆళ్ళగడ్డ, దుద్దేకుర, పర్వేల్ బాగలపల్లి, గోస్తాడు, కోయిలకుంట్ల, దోర్నిపాడు, ఉయ్యాలవాడ, నంద్యాల, కొలిమిగుండ్ల, బనగానపల్లి, జూపాడు, ఆత్మకూరు, వెలుగోడు, పాములపాడు, కొత్తపల్లి, నందికొట్కూరు, మిడుతూరు, పగిడ్యాల, జూపాడు బంగ్లా, గూడూరు, ధోన్, కోడుమూరు, సి. బెలగాల్, చేరంచెర్ల, వెల్దుర్తి, కృష్ణగిరి, పీపల్లి, కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు, అదోని, కొసిగి, కౌతాళం, పెద్దకడుమూరు, ఎమ్మిగనూరు, నందవరం, మంత్రాలయం, ఆలూరు, చిప్పగిరి, ఆస్పరి, హాళగుంద, హాలహర్వి, పత్తికొండ, తుగ్గలి, దేవరకొండ, మద్దికెర, గోనిగండ్ల

నల్లగొండ జిల్లా

యాదగిరిగుట్ట, ఆలేరు, భువనగిరి, బొమ్మలరామారం, పోచంపల్లి, వీపీనగర్, బీమన్నపేట, వలిగొండ ఆత్మకూరు, చౌటుప్పల్ మోత్కూరు, తుంగతుర్తి, గుండాల, తిరుమలగిరి, నూతనకల్లు, జాగిరెడ్డిగూడెం(అర్వపల్లి) సూర్యాపేట, పెన్‌పహాడ్, మోతే, చెవుమూల, నడిగూడెం, కేతేపల్లి, పాంగల్‌రారం, కట్టంగూరు, చెర్లపూడూరు, మునుగోడు, నారాయణపురం, నల్లగొండ, నార్కెట్‌పల్లి, కంగల్, తిప్పర్తి, చిట్యాల నాంపల్లి, చింతపల్లి, గుర్రంపోడు,

నల్లగొండ

మర్రిగూడ, దేవరకొండ, పెద్దఅడిగర్లపల్లి, చందంపేట, గుండ్లపల్లి, నిడమానూరు, పెద్దపూర, అనిముల త్రిపురారం, మిర్యాలగూడ, దామరచెర్ల, చేమలపల్లి, హుజూర్‌నగర్, నేరేడుచెర్ల, గరిడేపల్లి, మట్టంపల్లి, కోదాడ, మేళ్లచెరువు, చిలుకలూరు, నడిగూడెం, మునగాల,

ఆదిలాబాద్ జిల్లా

ఆదిలాబాద్, తలమడుగు, తంతిలైనాద్, బేల, బోథ్, బికార్‌కన్‌సూర్, ఇచ్చోడ, నారేడ్‌గొండ, గుడిహత్‌నూర్, ఉట్నూరు, ఇంద్రవెల్లి, నర్సూర్, జైనూర్, సిర్పూర్, లేహిప్ర,కుంటులసారంగపూర్,నిర్మల్, దిల్వార్‌పూర్, మామడ, లక్ష్మణ్‌చందా, కుబీర్, బైంసా, ముథోల్, తానూడు, కానాపూర్, కడ్డం,జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట, మంచిర్యాల్, మందమర్రి, కాశీపేట్, ఆసిఫాబాద్, రెబ్బెన్న, తాండూరు, తిరియాణి, కీరమేరి, పంకిడి నర్సూర్, కౌతల, బిజూరు, దహెగాంవ్, లిమిని, కాగజ్‌నగర్, చెన్నూర్, కాట్లపల్లి, పేమన్‌పల్లి, విన్నాల్, జైపూర్.

కరీంనగర్ జిల్లా

కరీంనగర్, మానకొండూర్, తిమ్మాపూర్, జెట్టంకి, గంగాధరరాయదుగు, చొప్పదండి, హుస్నాబాద్ చిగురుమామిడి,కోహెడ,హుజూరాబాద్, జమ్మికుంటవీణవంక,కమలాపూర్,ఎలికత్తుర్తి కేశవపట్నం, సైదాపూర్, సిమ్మాపూర్ పల్లి, జగిత్యాల్, రాయికల్, ధర్మపురి, సారంగపురం, మల్లియాల్, కొడిమియాల్, పెగడపల్లి, గొల్లపల్లి, మెట్‌పల్లి, కోరట్ల, మేడిపల్లి ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కథలాపూర్ నిర్‌పల్లి, ఇల్లంతకుంట, గంభీరావుపేట, ముస్తాబాద్, యెల్లారెడ్డిపేట, వేములవాడ, తోయినపల్లి, కోనరావుపేట్, చందుర్తి, పెద్దపల్లి, శ్రీరాంపూర్, ఓదెల, రామగుండం, కామన్‌పూర్, సుల్తానాబాద్, వెల్లటూర్, దర్మారం, జూలపల్లి, మంథని, ముత్తారం రుడిచెర్ల, మహదేవ్‌పూర్ కాటారం మహాదేవ్‌పూర్,

మహబూబ్‌నగర్

కొడంగల్, మద్దూరు, దౌలతాబాద్, లోమాన్‌పేట, కోస్గి, దామర్‌గిద్ద, పర్కల్, ఊట్కూర్, నారాయణ్‌పేట్, దన్వాడ, మాగనూర్, కోయిల్‌కొండ, నవాబ్‌పేట, మహబూబ్‌నగర్, హన్వాడ, జడ్చెర్ల, బాలానగర్, బూత్పూర్, భరూక్‌నగర్, (షాద్‌నగర్), కేశంపేట, కొందుర్గ్, కొత్తూరు, అమంగల్, కల్వకుర్తి, చెర్లంగడ, పల్లూరు, పుర్గల్, మక్తల్, తాళకొండపల్లి, నాగర్‌కర్నూల్, తిమ్మాజిపేట, తెల్కపల్లి, విజినపల్లి, గోపాల్‌పేట, తాడూర్, కొత్తకోట, వనపర్తి, పెబ్బేర్, ఘనాపూర్, పెద్దపందడి, మూసపేట్, ఆత్మకూర్, దేవరకద్ర, చిన్న చింతకుంట, నెర్వ, జడ్చర్ల, గద్వాల్, ధారూర్, మర్దకల్, ఘట్, అలంపూర్, వడ్డెపల్లి, మానోపాడ్, ఇటిక్యాల్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కొడైర్, పాన్‌గల్, పీవన్‌గండ్ల, అచ్చంపేట, అమరాబాద్, లింగాల్, బాలమూర్, ఉప్పునూతల,

వరంగల్

చిట్యాల, మూగుళ్ళపల్లి, భూపాలపల్లి, పరకాల్, పాయంపేట్, రేగొండ, ములుగు, ఘన్‌పూర్,వెంకటాపూర్, గోవిందరావుపేట, ఏటూరునాగారం, తాడాయి, మంగపేట్, గూడూర్, ఖానాపూర్, కొత్తగూడెం, నర్సంపేట్, వల్లభల్లి, చెన్నారావ్‌పేట, దుగ్గొండి, నెక్కొండ, హనుమకొండ, హసనపర్తి, ఆత్మకూర్, గీసుగొండ, పంగం, ఘనాపూర్, ధర్మసాగర్, జెపర్‌గడ్, చెరియాల, బచన్నపేట, నర్మెట్ట, మద్దూరు, పర్వతగిరి, రాయపర్తి, జనగాం, రఘునాథపల్లి, లింగాల్ ఘన్‌పూర్, కొడకండ్ల, పాంకుర్తి, దేవరుప్పుల, పరిపెట్ట, దంతాలపల్లి, తొర్రూర్, మహబూబాబాద్, బాల్‌పాల్, దోర్నకల్, నెల్లికుదూర్, కేసముద్రం.

నిజామాబాద్

బాలకొండ, ఆర్మూర్, జక్రాన్‌పల్లి, మాక్లూర్, కమ్మరపల్లి, చేర్యాల్, బీమ్‌గల్, నిర్మాల్‌కొండ, నందిపేట్, నవిపేట్, పుక్లూర్, నిజామాబాద్, డిచ్చిపల్లి, దర్పల్లి, రంజాల్, బోధన్, కోట్లిర్, వర్ని, మధునూర్, బిచ్చుకొండ, జుక్కల్, బిర్కూర్, బాన్సువాడ,నిజాంసాగర్, పిట్లం, గాంధారి, లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, నడాశివనగర్, కామారెడ్డి, మచ్చిరెడ్డి, దోమకొండ, బిక్నూర్.

మెదక్

కంగటి, కల్లెర్, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్ (జోగిపేట్) పటాన్‌చెరు, పాపన్నపేట, దుబ్బాక, రాయపేట, శంకరంపేట, ఎల్లారెడ్డిపేట, మిదుదొడ్డి, దుబ్బాక, చిన్నకోడూరు, సంగనూరు, సిద్దిపేట, జగదేవ్‌పూర్ గజ్వేల్, దౌల్తాబాద్, వర్గల్ ముదుగుతూప్రాన్, నిజ్జా, జిన్నారం,నర్సాపూర్, కౌడిపల్లి, తూప్రాన్, రామచంద్రాపురం, పటాన్, పంగారెడ్డి, కొండాపూర్, పదాట్, ముప్పల్లి, కోగిల్, జహీరాబాద్, రామాగం, రాయకోడ్, న్యాయకాల్.

రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, యాదా,మంచాల్ మహేశ్వరం, కందుకూరు హయత్‌నగర్, షాద్‌నగర్, శేషేశ్వర్, మేడ్చల్, షామీర్‌పేట్, శిబ్లాపూర్, కీసర, రాజేంద్రనగర్,శంషాబాద్, శంకరపల్లి, చేవెళ్ల, పెద్దమూదాబాద్, షాబాద్, గాండీడ్, కుల్కచర్ల, దోమ, పర్గి, పూడూర్, దారూగ్, నవాబ్‌పేట, పరిగాబాద్, పెమిన్‌పే, మర్పల్లి, బంట్వారం, పెద్దేమూల్, బషీరాబాద్, యాలాల్, తాండూర్.

పట్టణాల సమీపంలో పరిశ్రమల నిషేధం

హైదరాబాదు,జనవరి15:కాలుష్యాన్ని నివారించడానికి నగరాలు పట్టణాల సమీపంలో పరిశ్రమల స్థాపనకై అంక్షలు విధించాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించినట్లు కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

ఇక్కడ నాధారంలో రూపాఎంక్వాలిక్స్ సంస్థఏర్పాటు చేసినక్వార్ట్జ్‌క్లాక్ వాచ్ ఫ్యాక్టరీని శ్రీ వెంగళరావు బుధవారం ప్రారంభిస్తూ హైదరాబాద్ బొంబాయి, మద్రాసు, కలకత్తా వంటి నగరాలకు 100 కి.మీ. పరిధిలోను పెద్ద పట్టణాలకు 65-80కి.మీ పరిధిలోను కొత్త పరిశ్రమల స్థాపనకు అనుమతించరాదని ప్రభుత్వంనిశ్చయించినట్లు వెల్లడించారు. ఎంపిక చేసిన ప్రాంతాలలో రు॥ 10 కోట్లు అంచనాతో పారిశ్రమికాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటుచేసి, రోడ్లు, భవనాలు, ఉద్యోగులకు ఇళ్లు, పాఠశాలలు, వైద్య సదుపాయం మొదలైన ప్రాథమికసౌకర్యాలను కల్పించే ఆలోచన ఉన్నట్లు కూడా ఆయన తెలిపారు.

జనసమ్మర్దంగా ఉండే పట్టణాల వద్దనే పరిశ్రమలు కేంద్రీకృతం కాకుండా ఉండేందుకు ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు శ్రీ వెంగళరావు చెప్పారు. ఇలాంటి దీర్ఘకాల ప్రయోజనం ఉండే నిర్ణయాలను తీసుకోంటే తప్ప, 21వ శతాబ్ది పారిశ్రామిక విప్లవాభివికి అవకాశం ఉండన్నారు.

ఉద్యోగ అవకాశాలను పెంపొందించడానికి పారిశ్రామికాభివృద్ధి అవసరమంటూ ఈరంగంలో అభివృద్ధి చెందిన దేశాలు స్థాయిని అందుకోవడానికిగాను ఉన్నత సాంకేతిక పరిజ్ఞాన కేంద్రాల స్థాపన పట్ల ప్రధాని రాజీవ్ గాంధి పట్టుదలగా ఉన్నారన్నారు. అయితే ఈ అభివృద్ధి పరిసరాల వాతావరణాన్ని కలరిడిస్తూనే సాధించదలిచారన్నారు.

నాణ్యతలేని వస్తువుల ఉత్పత్తిపై పారిశ్రామికవేత్తలను శ్రీ వెంగళరావు హెచ్చరిస్తూ వీటివల్ల దేశానికి అప్రతిష్ఠ కలుగుతుందన్నారు. మచ్చుకు మంచి వస్తువులు చూపి, తక్కువ నాణ్యతతక్కువధరకం సరఫరాచేసే అలవాటును వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు విరమించాలని కోరారు.

పారిశ్రామికీకరణపల్ల ఉత్పత్తి పెరిగి, వ్యక్తిగత ఆదాయం, కొనుగోలుశక్తి అధికంకాగలవనీ, తెలివయిన ప్రభుత్వం దేశసంపదను పెంచే విధానాలను అనుసరిస్తుందనీ, పైలాగలవల్ల దారిద్ర్యం పోదని శ్రీ వెంగళరావు అన్నారు.

వాతావరణ కాలుష్యానికి అవకాశం లేని ఎంక్వాలిక్స్ పరిశ్రమను నెలకొల్పినందుకు శ్రీ సయద్‌మీరాను శ్రీ వెంగళరావు అభినందించారు.

సభకు మాజీమంత్రి శ్రీమతి బి. పరోజనిపుల్లా రెడ్డి అధ్యక్షత వహించారు.

సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ కె.బి. గౌర్ మాట్లాడుతూ, క్వార్ట్జ్ గడియారాలతోపాటు కలర్ టి.వి.లకు ట్యూనర్స్, ఇంటర్‌కంటెప్స్ మొదలయిన వాటి తయారీకి కూడా పూనుకోగలమన్నారు.

ప్రస్తుతం ఈసంస్థలో300మందికి ఉపాధిలభిస్తోంది. ఈసంవత్సరంగా ఆరువేలు అవుతుంది. రూపాసంస్థ ఉత్పత్తులనులోపలికి ఇండియా మార్కెటింగ్ సంస్థ మార్కెట్ చేస్తుంది.

లారీ డీకొని ఇద్దరు బాలుర దుర్మరణం

అనంతపుర, జనవరి 15 :
అనంతపురం పాతపూడు గుత్తి రోడ్డుక పోయే దోవలో రాత్రివేళలో వాస్తవ్యులు 10 సంవత్సరాలలోపు ఇద్దరు బాలుడు అమరనాథరెడ్డి, అంజనరెడ్డి 10వ తేదీన సత్యనారాయణ వ్రతంచేసి ఆ పువ్వులను కెనాల్‌లో వేయటానికి సైకిల్‌పైనపోతూ ఉండగా ఎదురుగా గుత్తినుంచి వస్తున్న తమిళనాడు లారీ ఈ సైకిల్‌ను ఢీకొన్నదనీ, పరిణంగా ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారని, లారీ డ్రైవరును అరెస్టు చేసినట్లు, కేసు దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు చెప్పారు. (వి)

లంకలో అమెరికా కిరాయి సైనికులు లేరట!

వాషింగ్టన్, జనవరి 15 :
శ్రీలంకలో అమెరికాకు చెందిన కిరాయి సైనికులున్నట్లు తాము భావించడం లేదని అమెరికా విదేశాంగశాఖకు చెందిన అధికారులు పిటిటికి తెలియచేశారు.

శ్రీలంకలోని అమెరికా కిరాయి సైనికుల గురించి అమెరికా విదేశాంగశాఖలో తాను సంప్రదిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎ. పి. వెంకటేశ్వరన్ ఆలివరు న్యూయార్క్‌లో చెప్పారు. ఈ విషయాన్ని తాముపరిశీలించామనీ, అక్కడ తమ వైపు కిరాయి ఉన్నట్లుగా ఆధారాలు లేవ

వెట్టిచాకిరీగా మారిన శ్రమశక్తి పథకం

మహబూబ్‌నగర్, జనవరి 15 : జిల్లాలోని జూరాల ప్రాజెక్టు వద్ద ఇతర చిన్న నాడి వనరుల ప్రాజెక్టుల వద్ద నడుస్తున్న శ్రమశక్తి పథకం పూర్తిగా విఫలమయింది. అధికారుల నిర్లక్ష్యం, స్వార్థం, అవినీతి, అక్రమాలు ఇవన్నీ కలిసి శ్రమశక్తి పథకం కాస్తా వెట్టిచాకిరీ పథకంగా తయారవడానికి చేతనులా పాయపడ్డాయి.

అక్టోబర్ 30వ తేదీన శ్రమశక్తి పథకాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించి జిల్లాలో కడుపు నిండా కింద ఆరున్నర కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించారు. అందులో మూడు కోట్లు జూరాలకు ఇచ్చారు. అక్కడ కార్మికులను నేరుగా నియమించడం జరుగుతుందని ప్రకటించారు. కూలీలు శ్రమశక్తి రక్తాన్ని ధారపోస్తూన్న మధ్య తరగతులను తొంగిస్తున్నామని, ప్రభుత్వమే నేరుగా నియమిస్తుందని ప్రకటించారు కాని, ఆ మాటలు నిలుపుకోకపోగా నిలబడలేదు.

శ్రమశక్తి పథకం సరిగా పనిచేస్తే కేవలం నెల మాత్రమే. ఈనెలంతా ప్రభుత్వం నేరుగా కూలీలను నియమించింది. ఈనెలపాటే కూలీలకు రోజుకు 13 రూపాయల 70 పైసలు అయింది. ఆ తరువాత కథ మామూలే. పాలమూరు లేబర్ సొసైటీ అగదా! నేడు ప్రభుత్వమేమి చేస్తున్నా చోట్ల కూలీలు పడుతున్నారు. మధ్యదళారుల పెత్తనం పెరిగింది. అడుగడుగునా దళారులు సూటిపోటి మాటలు అడిగారు. వినుడ్లు కనిపించడం మొదలయ్యాయి. పిల్లవాళ్లకి రోజు 4 రూపాయలు కన్నా కూలీ దొరకని రోజులున్నాయని అనడం కూలీలు బోదిస్తూ చెప్పాడు.

అక్టోబర్ 30వ తేదీన ప్రారంభమైన శ్రమశక్తి పథకం నవంబర్ 30 వరకు కొనసాగింది. ఆ తరువాత చెక్కు మారుతుంటే 5 లక్షల విలువ గల పనులకు 14 లక్షల రూపాయలు ఖర్చు అయింది. ఉద్దేశ్యంతో పనికూలీపనిని అనేశాడు. యూనిట్ కిక్కడ పనులారంభించారు. అయితే మూనెల్ల క్రిందట ప్రారంభించింది. డిసెంబర్ 1వ తేదీ అయినా, ఆ హడావుడి కూలీ చెల్లిస్తే పేసింది డిసెంబర్ 6వ తేదీ శ్రమశక్తి పథకానికి పనికివచ్చే పని సంతోషం చేపడతామని పాలకులు అన్నిన కార్యక్రమాలు చెప్పడమే కాని పనులేవీ లేవు. గుడి నెల పిల్లలందరికీ వైద్య సౌకర్యం కల్పిస్తామని, మరుగుదొడ్లు పథకం చేపడతామని చెప్పారు. పనిచేసే కూలీలకు కావలసిన సౌకర్యాలు ప్రభుత్వం తరఫున అందిస్తామన్నారు. కాని, ఇవేవీ అక్కడ చేపట్టలేదు. జూరాల ప్రాజెక్టు పనిగూడెం జరిగే చోట్ల మాత్రం ఒకటి రెండు చోట్ల విరిగిపోయిన టేబుల్‌పై రెండు మందు సీసాలను అన్ని బ్యాటిల్లు పెట్టారు. ఒక హెల్త్ గైడ్‌కు అక్కడ ఉండాడు. ఆ హెల్త్ గైడ్‌కు కట్టుకట్టడానికి కూడా దారివి కూలీలు తెలిపారు. చెప్పి తిరిగి రక్తం వస్తే ఇంత మందుపూసి బ్యాండ్ కట్టివచ్చి కట్టు కట్టుకోమంటాడని కూలీలు తెలిపారు. పెద్ద గాయమైతే ఆ వ్యక్తిని పనిచేస్తున్న చోటునుండి 4 కిలోమీటర్ల దూరంలో వున్న మెయిన్‌రోడ్డుకు ఏ బండిమీదో తీసుకొచ్చి అక్కడ ఏదో ఓలారీ ఎక్కించుకొని కర్నూలుకో, గద్వాలకో తీసుకు వెళ్లాల్సిన దారుణ పరిస్థితులున్నాయని కూలీలంతా చెప్పారు.

శ్రమశక్తి కాదు బలిశక్తి

ప్రభుత్వం ఏదోవని చూపెడుతుంటే వచ్చాం కాని, ఇలా మా మానాన్నమ్మల్ని వదిలేసి మా ప్రాణాలు పోయాయని ఊహించలేదని వారు అన్నారు. కరెక్టు వాగు (రాయన్‌పాడు) ప్రాజెక్టువద్ద పనిచేస్తున్న ఒకకూలీ మీద పట్టీ దిబ్బకూలిపడి మనిషి మన్నులో మూసుకపోయాడని కూలీలంతా వెళ్ళి మన్నులాగితీసి తమలోటి కూలీని రక్షించుకున్నామని చెప్పారు. వానికి స్పృహ తప్పితే వైద్యం చేయించలేక అలాగే ఉండిపోయాడని వారు తెలిపారు. కనీసం నీడకు చేర్చుదామన్నా ఒక్క గుడిసెకూడా అక్కడ వేయలేదని వారు తెలిపారు. మా ఊళ్లకాడ కూలీకెళితే ఏ పైనా ప్రమాదం జరిగితే వెంటనే ఊళ్లోకి తీసుకెళ్ళి డాక్టరుకు చూపిస్తాం కాని, మమ్మల్ని తీసుకొచ్చి ఈ అడవిలో వేసేంద్రు పట్టించుకొనే నాథుడే లేడని వారు విలేఖరులతో చెప్పారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తారా అంటే మొదలుపెట్టి నప్పటి నుండి ఒక్కరోజు కూడా బియ్యం ఇయ్యలేదని తెలిపారు. కలెక్టర్ ఇస్తున్నట్లు చెప్పారు కాదా అంటే తమ బిడ్డలమీద ఎట్లి, బియ్యం మాకు ఇవ్వలేదని తెలిపారు. రోజుకు రెండు టాంకుల నీళ్ళు మాత్రమే సరఫరా చేస్తారని, అవికాలి పోవడంతో ఆ ఏమీ పంలో ఉన్న బావి యజమానికి కూలీలే తలా ఇంత చొప్పున డబ్బిచ్చి అనీళ్ళు వాడుకుంటున్నట్లు తెలిపారు.

రెస్ట్ హౌంలో టీ స్టాల్

జూరాల ఏడమ కాలువదగ్గర ఒక గుడిసెను రెస్ట్ హౌం పేర చేశారు. నాలుగు అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పుతో వేసిన ఆ గుడిసె సుమారు రెండువేల మందికి అని కూలీలు చెప్పారు. మరి అంతమందికి అంతచిన్న గుడిసెలో ఎలా రెస్ట్ దొరకుతుందో ఊహించిన అధికారులంకే తెలుసు. మరో విశేషమేమి ఆరెస్టుహౌంలో (చిన్న గుడిసెలో) దర్జాగా ఒక కుటుంబం టీ స్టాల్‌నడుపుకొనిడబ్బు చేసుకుంటున్నారు. టిఫిన్‌లు కూడా కావాలంటే చేస్తామని వారు విలేఖరుల బృందానికి తెలిపారు.

కలెక్టర్ రాలేదు

శ్రమశక్తి గురించి కలెక్టర్, మంత్రులు గొప్పగా చెప్పినా దాదాపు 5 కేంద్రాలలోపనిజరుగుతున్న కొక్కనాడు కూడా కలెక్టర్ ఆ ప్రాంతాలను సందర్శించలేదని కూలీలు తెలిపారు. విలేఖరులను చూచిన కూలీలు ప్రభుత్వాధికారులు అనుకొని చింతగా అక్కడ గుమిగూడారు. అన్నాళ్ళకు మామీద దయ కల్గిందా దొరా! ఇప్పుడొచ్చినవు అని ఒక ముదుసలి అంటే మేం అధికారుల్లం కాదు అన్నా పేపర్లలో రాసేవాళ్ళం అనడంతో, అయితే దొర రాలేదా అని అన్యనిరాశతో అక్కడే కూలబడింది. కలెక్టర్‌రాలేదా అని అడిగితే రాలేదని అన్ని ప్రాంతాలలోని కూలీలు చెప్పారు.

డబ్బులిస్తే వెళ్ళిపోతాం !

తాము పనిచేసిన వరకు డబ్బు లిస్తే తాము వెళ్ళిపోతామని కలెక్టరుకు చెప్పాలనుకున్నట్లు కూలీలు చెప్పారు. అదేం డబ్బుఇవ్వడం లేదా అని విలేఖరులు అడుగగా లేదు, నెలకింద చేసిన పనికి ఇప్పుడు డబ్బులు ఇస్తున్నట్లు వారు తెలిపారు. డిసెంబర్ 7_14 మధ్య చేసిన పనికి జనవరి నాలుగో తేదీన డబ్బు ఇచ్చారని వారు తెలిపారు తమకు కొన్నిరోజులలో రు. -1 75 పైసలు కూలీ పడిందని వారు తెలిపారు.

యూనిట్ ప్రకారం చేసిన తరువాత తమకు కూలీ అసలు గిట్టడం లేదని కూలీలు దీనంగా చెప్పారు. పాలమూరు లేబర్‌తో కలిసి పనిచేసి పోయినప్పుడైనా తమకు గిట్టుబాటు ధర వచ్చింది కాని ప్రభుత్వం దగ్గర అందడం లేదని వారు విమర్శించారు. మాకుచేసిన కాడికి డబ్బులు ఇవ్వకపోతే మేం వెళ్ళిపోతాం దొరా మాకీ కష్టాలు వద్దు. మేం తీసుకొచ్చే సద్ది (అన్నం) విలువ కూడా చేయడం లేదు వీళ్ళ కూలీ అని వారు వాపోయారు.

పోలీసులతో తన్నించారు

నీటిపారుదల మంత్రి శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి వచ్చినప్పుడు మంత్రి కాడుకు అడ్డంపడి తమకు కూలీ సరిపోవడం లేదని ఒక మహిళ చెబుతుండగా పోలీసులు వచ్చి లాఠీతో కొట్టడంతో మంత్రికాడు ముందే ఆమె స్పృహ తప్పిపోయిందని చెప్పారు.

మంత్రి దగ్గరకువెళ్ళి తమ కష్టాలు చెప్పుకోవీయకుండా పోలీసులు త్రోసి వేశారని వారు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి శ్రీ మహేంద్రనాథ్‌వచ్చిన రోజున కూలీలు విర్యాదులు చేస్తే తమ బందారం బయట పడుతుందనే ఉద్దేశ్యంతో అధికారులు ఆరోజు కూలీలను పని మాన్పించారని కూలీలు తెలిపారు.

విలేఖరుల బృందం పర్యటించినరోజు ఊకచెట్టు ప్రాజెక్టు వద్దకాని జూరాల ఎడమ కుడి కాల్వల పనులు సాగేచోట గాని ఒక్క అధికారికూడా కనరాలేదు. శాఖాపరిక వర్క్ సూపర్‌వైజర్లు తప్ప ఇ.ఇ.లు కాని ఎ.ఇ.లు కాని ఎవ్వరూ లేదు. అధికారులురారా అని విలేఖరులు కూలీలను అడుగగా ఏమోదొరా మాకు కనరాదు. వీళ్ళు మాత్రమే కనపడ్తారు. అని సూపర్‌వైజర్‌లను చూపించారు.

కూలీ నిర్ణయంలో అన్యాయం

జూరాల ఎడమ, కుడి కాల్వల పనులకు ఇచ్చే కూలీలలో చాలా భేదం ఉంది. ఎడమకాలువ పనిజరిగే చోటలో పోలిస్తే కుడికాలువ పనిచేసే కూలీలకు అన్యాయం జరుగుతోంది.

యూనిట్‌పద్ధతిలోపనిప్రారంభించాక క్యూబిక్ మీటర్ కు భూమిరీతిని బట్టి కూలీని నిర్ణయించారు.

మెత్తని మన్నుకు 250 అడుగుల, హెచ్.డి.ఆర్. పాయిల్‌కు పదకొండు వందల చొప్పున, ఎస్.ఆర్.కు 23-50 చొప్పున, ఎస్ అండ్ ఎస్‌కు 53 చొప్పున జూరాల ఏడమకాలువవద్ద ధర నిర్ణయించారు. కానివాడితో పోలిస్తే అదే తరహా భూమికి కుడికాలువ వద్ద తక్కువగా ఉంది. అధికారులను మేస్త్రీలు అడిగితే తమకు రేట్లు చెప్పలేదని వారు అమాయకంగా తెలిపారు.

మరిమీరు గిట్టకుంటే వెళ్ళిపోవచ్చుకదా అని విలేఖరులు ప్రశ్నిస్తే చేసినకాడికి డబ్బులు ఇవ్వకపోతే మేంఎట్లారు వెళ్ళిపోతా దొరా అని వాపోయారు కూలీలు వీటిని గురించి అధికారుల వివరణ కోరుతాం అంటే ఎక్కడ కూడా ఒక్క అధికారి కానరాలేదు. (కం)

గోవధ నిషేధానికి అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 15 : దేశంలో గోవధను నిషేధిస్తూ శాసనం జరగాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభ అభ్యర్థించింది.

దేశ వ్యాప్తంగా పాటించబడిన గోవధనిషేధ సందర్భంగా గోరక్షణ అభియాన్ సమితి వారు ఈ సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఒక రోజు ఉపవాసం కూడ పాటించబడింది.

వ్యాపార ప్రయోజనాల నిమిత్తం గోవులతరి నిర్దాక్షిణ్యంగా చంపి వధించబడటాన్ని నిషేధించాలని కోరుతూ సభవారు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. అరబ్ దేశాలకు గోమాంసం ఎగుమతి చేయటం దురదృష్టకరమని ఈ తీర్మానం పేర్కొన్నది.

శ్రీమన్నారాయణ రామానుజ జియర్ స్వామి సభలో ప్రసంగిస్తూ వర్తమాన కాలపు సమస్యలు నెదుర్కోవటానికి ధర్మాన్ని పునరుజ్జీవింప చేయాలని అన్నాడు.

రామజన్మ భూమి సమస్యపై దివ్య క్లిక్ దినోత్సవాలను బహిష్కరించాలని కొందరు పిలుపు ఇవ్వటాన్ని సభలో ప్రసంగించినవారు ఖండించారు.

ఉపాధ్యాయుల వినతి

సూర్యాపేట, జనవరి 15 : నూతన గ్రేడుల వల్ల తమకు పెద్దగా ఆర్థిక లాభం చేకూరలేదని. ప్రిన్సిపాళ్లు స్కేళ్ళకు నూతన గ్రేడులలో సమాన గ్రేడులను మిగతా డిపార్టుమెంటులు కిచ్చి తమకీయలేదని. పంచాయతీరాజ్ ఉపాధ్యక్షసంఘ జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ యం. ఎ. అజీజ్, నల్గొండ సమితి శాఖ అధ్యక్షుడు ఎ. సీతారామచందర్ రావు తెలిపారు. స్కేళ్ళు రీగ్రూపింగు చేసినపుడుకూడ ఉపాధ్యాయులకు ప్రభుత్వోద్యోగులు భావించినట్లుగా పెద్దగా ఆర్థిక లాభము చేకూరలేదని, ఇప్పుడు ప్రభుత్వోద్యోగులకు కలుపుతున్న తాత్కాలిక సహాయము 25, 30 రూపాయలు ఉపాధ్యాయులకు కలుపనిచో వారికి తీవ్ర అన్యాయము జరుగగలదని తెలిపారు, అందువలన శ్రీ ఉపాధ్యాయులకు గూడ తాత్కాలిక సహాయాన్ని కలుపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. కేంద్రప్రభుత్వము ప్రకటించిన 4నిడతల కరువుభత్యాన్ని లోగడ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కలుపవలసిన ఒక విడత కరువు భత్యాన్ని గూడ వెంటనే ప్రభుత్వము సంక్రాంతి కానుకగా ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేసారు. (కం)

చిత్రకళా పోటీలు

బోధన్, జనవరి 15 : చిత్రకారులలో నిద్రాణమైయున్న కళాభిరుచిని ప్రోత్సహించేందుకు స్థానిక ప్రగతి సాహితీ సంస్థ చిత్రకళా పోటీలను నిర్వహిస్తున్నది. ఈ పోటీలకు తాలూకా స్థాయిలోని అభ్యర్థులు తమ చిత్రాలను ఒక్కో చిత్రానికి రెండురూపాయల రుసుముతోపాటు ఈనెల 31 లోపల రాకేష్ ఆర్ట్స్, తట్టికోట బోధన్. 503185 అడ్రస్‌కు పంపాలని ఆ సంస్థ సాహితీ విభాగం కన్వీనర్ శ్రీ రాకేష్ వైద్య ప్రకటించారు. ఈ చిత్రకళా పోటీలలో ఎ. బి గ్రూపులుగా నిర్వహిస్తున్నామని. ఏ గ్రూపు పోటీలలో పాల్గొనే చిత్రకారులు 15 నుండి 30 సంవత్సరముల వయసున్నవారు, బి. గ్రూపు పోటీలలో పాల్గొనే వారు 14 సంవత్సరముల వయస్సు కలవారు అయివుండాలని ఆయన తెలిపారు. ఏ గ్రూపు పోటీలకు 35 × 55 సెం. మీ. సైజులోనూ, బి గ్రూపు పోటీలకు తమ చిత్రాలను 25 × 40 సెం. మీ. సైజులోనూ పంపాలని ఆయన కోరారు. ప్రజల జీవితాలను కళాత్మకంగా చిత్రీకరించే ఉత్తమ చిత్రాలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు, ప్రశంసాపత్రాలు బహుకరిస్తామని శ్రీ రాకేష్ వైద్య తెలిపారు.

క్రికెట్ కోచింగ్

వరంగల్లుజనవరి 15ఆంధ్రప్రదేశ్ క్రీడాపుండరి సీనియర్ క్రికెట్‌కోచ్ శ్రీ మహమ్మద్ పనిహాక్ పర్యవేక్షణలో వరంగల్లుజిల్లా క్రీడాపుండరి హనుమకొండలోనిజవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంగెంట్సులో 15సంవత్సరాల లోపు వయస్సుగల బాలబాలికలకు క్రికెట్‌లో క్రమబద్ధ కోచింగ్‌ను నిర్వహిస్తుంది. ఇతర వివరాలకు అభ్యర్థులు హనుమకొండలోనిజవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో కోచ్‌ను సంప్రదించవచ్చును.

నామినల్ రోల్స్ గడువు తేది

హైదరాబాద్, జనవరి 15: 86 డిసెంబర్ 22 నాటికి 7వ తరగతి కామన్ పరీక్షలకు దసుం కట్టిన వారి నామినల్ రోల్సు దరఖాస్తు ఫారాలు సమర్పించవలసిన గడువు ఈనెల 22 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ పరీక్షల కమిషనర్ తెలియజేశారు.

అందాల పోటీలో ప్రథమ బహుమతులు గెలుచుకొన్న చేదీ క్వీన్ వి. ఎన్. దీప్తి, మిస్ అనంతపురం కుమారి శ్రీదేవి, లిటిల్ మిస్ అనంతపురం యు. కె. శ్రీవాణి.

అనంతపురంలో అందాల పోటీలు

అనంతపురం, జనవరి 15 : నూతన సంవత్సర శుభదినాన స్థానిక జిల్లా పరిషత్ హాలులో శ్రీ బ్యూటీ పార్లర్ ఆధ్వర్యంలో జరిగిన అందాల పోటీలను శ్రీమతి వి. రమాభారతి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. శ్రీమతి సంధ్యామూర్తి స్వాగతం పలికారు. శ్రీమతి జి. ఎస్. లక్ష్మి వ్యాఖ్యాతగా సహకరించారు. శ్రీమతి డా॥ పారిజాతమ్మ, డా॥ తారాబాయి, శ్రీపలివైదేహి రామమూర్తి, విపుల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

మిస్ అనంతపురం పోటీలో ఎం. సప్రమత, వి.ఎస్., భానురేఖ, ఉషా సంధియార్, డి, ఎల్. శిరీష, ఎస్. ప్రజ్ఞ ఇనాయల్, ఎస్. వర్షా ఇనాయల్, శ్రీదేవి, జ్యోతిర్మయి పాల్గొన్నారు. శ్రీదేవికి ప్రథమ, శిరీషకు ద్వితీయ, వర్షా ఇనాయల్‌కు తృతీయ బహుమతులు లభించాయి.

లిటిల్ మిస్ అనంతపురంగా యు, కె శ్రీవాణి ప్రథమ బహుమతి గెలిచింది. జి. నిండయినికి ద్వితీయ, డి, రాధకు తృతీయ బహుమతులు లభించాయి. వీరితోపాటు జె. ఎస్, సత్యా న్వేషిణి, జె. మునిరాజ్యలక్ష్మి, సుధీర, సోని, శీత పోటీలో పాల్గొన్నారు.

దేవీ క్వీన్ పోటీలో దీప్తికి ప్రథమ ఎ. సాయిప్రియదర్శినికి ద్వితీయ, కె. సృజనకు తృతీయ స్థానాలు లభించాయి. వీరితోపాటు డి. హేమదిండు, జి. ఎస్. సుధీర, ఎస్, శైలజ, సి. మాధురి, స్మిత పోటీలో పాల్గొన్నారు. (వి)

బొబ్బిలిలో పాపారాయుడి విగ్రహం

(ఆంధ్రపత్రిక విలేకరి)

విశాఖపట్నం, జనవరి 15 : ప్రజిష్ట వారిని ఎదిరించి పోరాడిన అమరవీరుడు, బొబ్బిలి సంస్థానాధీశ్వరుడూ అయిన ఆంధ్ర పాపారాయుని కాంస్య విగ్రహాన్ని బొబ్బిలిలో ప్రతిష్ఠించనున్నారు. "ఆంధ్ర పాపారాయుడు" చిత్ర దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు కలిసి నిర్ణయించినట్లు కళాబంధు శ్రీ టి. సుబ్బరామిరెడ్డి ప్రకటించారు. ఇక్కడ జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో ఈ విగ్రహాన్ని రూపొందిస్తున్న ప్రముఖ శిల్పి శ్రీ వి.ఎస్.ఎన్. పట్నాయక్‌కు శ్రీ సుబ్బరామిరెడ్డి రూ. 25 వేలు చెక్కు అడ్వాన్సుగా అందచేశారు. "ఈ విగ్రహానికి మొత్తం రూ. 75వేలు అవుతుందని అంచనా, ఈ మొత్తాన్ని నేనూ, శ్రీ దాసరి భరిస్తాం" అని కూడా శ్రీ సుబ్బరామిరెడ్డి ప్రకటించారు. చేదికపై బొబ్బిలి రాజా శ్రీ రావు వెంకట గోపాలకృష్ణ రంగారావు, "ఆంధ్రపాపారాయుడు" చిత్ర నిర్మాత శ్రీ యు. సూర్యనారాయణరాజు (నటుడు కృష్ణంరాజు పోదరుడు) కూడా వున్నారు.

చలనచిత్ర నిర్మాత శ్రీ యు. సూర్యనారాయణరాజు, బొబ్బిలి రాజా శ్రీ రంగారావు, నాటక కళలో డాక్టరేట్ పొందిన శ్రీ అత్తిలి కృష్ణారావు (ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యులు) అని పన్నానించడానికి స్థానిక శ్రీ సుబ్బరామిరెడ్డి కళాపీఠం, కృష్ణంరాజు అభిమాన సంఘంవారు సంయుక్తంగా సభ ఏర్పాటు చేశారు. కస్టమ్సు శాఖ అడిషనల్ కలక్టర్ శ్రీ టి.కె. జయరామన్ చలనచిత్ర నిర్మాత శ్రీ సూర్యనారాయణ రాజుని సన్మానించగా, "పద్మ" వైస్-చైర్మన్ శ్రీ ఎస్. చెల్లప్ప (బి.ఎ.ఎస్) బొబ్బిలి రాజకుమార్ శ్రీ రంగారావుని సన్మానించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ వి. వి. వి. రెడ్డి శ్రీ అత్తిలి కృష్ణారావుని సన్మానించారు. కళాబంధు శ్రీ సుబ్బరామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

"హంస విలాసం" నృత్య నాటిక

శ్రీ సుబ్బరామిరెడ్డి అధ్యక్షోపన్యాసం ఇస్తూ, ప్రఖ్యాత నాట్యాచార్యులు శ్రీ వెంపటి చిన సత్యం నృత్య దర్శకత్వంలో "హంస విలాసం" నృత్య నాటికను తాను నిర్మిస్తున్నట్లు, దాంట్లో భూమాలి మంజూ భార్గవి శివుని పాత్ర ధరిస్తున్నట్లు వెల్లడించారు. "ఈ నృత్య నాటిక దేశమంతటా ప్రదర్శింపబడుతుంది" అని కూడా శ్రీ సుబ్బరామిరెడ్డి వెల్లడించారు. జనవరి 26న విశాఖపట్నంలో ఒక పెద్ద సాంస్కృతిక సభ ఏర్పాటుచేస్తున్నట్లూ, ఈ సభలో ప్రసిద్ధులయిన 9 మంది కవులు, కళాకారులన్ని సన్మానిస్తున్నట్లు కూడా శ్రీ సుబ్బరామిరెడ్డి ప్రకటించారు.

మరికొన్ని చిత్రాలు

"ఆంధ్ర పాపారాయుడు" చిత్ర నిర్మాత శ్రీ యు. సూర్యనారాయణరాజు ప్రసంగిస్తూ త్వరలోనే మరి కొంత మంది ఆంధ్ర వీరుల జీవితాలూ చిత్రాలుగా నిర్మించే అభిప్రాయం తమకి వుందని వెల్లడించారు. శ్రీ వి. బసవ పున్నయ్య, శ్రీమతి టి. సరస్వతీదేవి, శ్రీ మతి పాలూరి శేషమాంబ కూడా ప్రసంగించారు. ప్రఖ్యాత "మిమిక్రి" నిపుణుడు శ్రీ నేతేళ్ళ వేణు మాధవ్ "మిమిక్రి" ప్రదర్శన, ప్రవీణ చక్రవర్తి పెరయిటీ నృత్య ప్రదర్శన కూడా జరిగాయి. శ్రీమతి పాలూరి శేషమాంబ వందన సమర్పణ చేశారు.

తీవ్రవాదుల అణచివేతకు అన్ని పార్టీలు ఏకంకావాలి

న్యూఢిల్లీ, జనవరి 15 : పంజాబ్‌లో ఉగ్రవాదులను ఏకాకులను చేయడానికి, తీవ్రవాదులకు వ్యతిరేకంగా రాజకీయ శక్తుల సమీకరణకు ఉద్దేశించిన కార్యక్రమాలలోనూ, సామూహిక ర్యాలీలలోనూ అన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా కాంగ్రెస్-ఐ, అకాలీదళ్ (లోంగోవాల్) పార్టీలు పాల్గొనాలని భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) విజ్ఞప్తి చేసింది.

"ఉగ్రవాదుల బెదిరింపులను సమర్థవంతంగా ప్రతిఘటించడానికి కేవలం ప్రభుత్వ పరమైన చర్యలు సరిపోవని తెలుస్తూనే ఉన్నది. అందువల్ల ఉగ్రవాదుల జనహత్యకి, ఖలిస్తాన్ నినాదాలకు వ్యతిరేకంగా, హిందూ-సిక్కు సమైక్యతకు మద్దతుగా రాజకీయ శక్తుల సమీకరణ తక్షణ కర్తవ్యం" అన్నిఇక్కడ సమావేశమైన పార్టీ జాతీయ మండలి అభిప్రాయపడినట్లు సి.పి.ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

ఉభయ కమ్యూనిస్టుపార్టీలు ఉమ్మడిగా సామూహిక సమావేశాలు నిర్వహిస్తున్నాయనీ మిగిలిన రాజకీయపార్టీలు కూడా చురుగ్గా పాల్గొన్న పక్షంలో ఉగ్రవాదులను ఏకాకులుగా చేయవచ్చనీ వారికివ్యతిరేకంగా ప్రజలనిరసనకూడా మరింత బలాన్ని పుంజుకుంటుందని ఆయన చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధికి ప్రచారం

హైదరాబాద్, జనవరి 15 : అదిలాబాదు జిల్లాలో పరిశ్రమలను అభివృద్ధి పరచేందుకు దుమ్మర కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. జనవరి 22వ తేదీ నుండి ఫిబ్రవరి 25 వరకు దాదాపు ఒక నెల రోజులు పైగా జరిపే ఈ ప్రచార కార్యక్రమంలో కుటీర, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పేందుకు ఆసక్తిగల యువపారిశ్రామిక వేత్తలను, నిరుద్యోగ విద్యావంతులను ఆయా బ్లాక్ కేంద్రంలో ఇంటర్వ్యూచేసి, ఎంపిక చేస్తారు. అనుత్తీర్ణులైనవారు ఇంటర్వ్యూకి జరిగేనాటికి పైనతేదీ, వేళలనుపరిశ్రమల శాఖ నుండి తెలుసుకోవచ్చును.

రు. 50 వేలు లంచం : ఎసిబి చార్జిషీటు

హైదరాబాద్, జనవరి 15 : కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక మాజీ ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ రు. 50 వేలు లంచం తీసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ అభియోగం మోపింది.

ఎసిబి కేసులను విచారణ జరుపుతున్న ప్రధాన ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట ఈ శాఖ నేడు ఈ మేరకు ఒక అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. పత్రము అనుమతి పత్రాలు లేకుండా పాంతీన్ సంచులో ప్రభుత్వ సారా అమ్మకోవడానికి ఒక కంట్రాక్టరుకు అనధికారికంగా అనుమతిస్తిచ్చి పలితంగా రు. 50 వేలు పుచ్చుకున్నట్లు ఎసిబి ఆరోపించింది.

వరంగల్‌లో ఇం.కాం.ప్రాంతీయ సమావేశం

వరంగల్లు, జనవరి 15 : ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటి మొదట ప్రాంతీయ సమావేశం ఈనెల 23న వరంగల్‌లో జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ యం. నరసింహారెడ్డి తెలిపారు.

అదిలాబాద్, మెదక్, నిజామాబాద్, కరీంనగర్ కాంగ్రెస్ శాఖల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు ఉదయం ప్రతినిధుల సదస్సు, సాయంత్రం ఇస్లామియా మైదానంలో బహిరంగ సభ జరుగుతుంది.

సదస్సుకు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జంగం వెంగళరావు, కేంద్ర మంత్రులు శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ కవరంగర్ హాజరవుతారు. (వి)

మండల ఎన్నికలు : 31న బి. జె. పి. రాష్ట్ర కార్యవర్గ సమావేశం

అనంతపురం, జనవరి 15 : రాబోయే మండల ఎన్నికలలో బి. జె. పి. ఒక నిర్ణయం తీసుకోవడానికి ఈ నెల 31న హైదరాబాదులో రాష్ట్ర కార్యవర్గం సమావేశమవుతోందని ప్రధాన కార్యదర్శి శ్రీ బి. దత్తాత్రేయ ఇక్కడ పత్రికలవారికి చెప్పారు.

కాంగ్రెస్, తెలుగుదేశం, కమ్యూనిస్టులని పార్టీలలో సీట్లపంపకాలు చివరయంలో బి.జె.పి. సమర్థత కూడుకుంటుందని ఆయన చెప్పారు.

ఫోటో పద్ధతికి వ్యతిరేకత

ఆదోని, జనవరి 15 : మున్సిపాలిటీ ఎన్నికల కోసం ఫోటో గుర్తింపు కార్డు పద్ధతిని ప్రవేశపెట్టడాన్ని ముస్లింలు తీవ్రంగావ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా ముస్లిం మహిళలు ఫోటోలు తీయించుకోవడానికి ఇష్టపడడం లేదని ముస్లిం పెద్దలు వెల్లడించారు. ఫోటోలు తీయించుకోవడం వారి మతాచారాలకు విరుద్ధమని వారన్నారు. ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

ముస్లింలు కాంగ్రెస్‌కు ఓటు వేస్తారనే భయంతో తెలుగుదేశం ప్రభుత్వం ఫోటో పద్ధతి ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే శ్రీ రాయచోటి రామయ్య, మాజీ ఎమ్మెల్యే శ్రీ సి. హెచ్. సత్యనారాయణ, మాజీ ఎం. ఎల్. సి శ్రీ చంద్రశేఖరరెడ్డి వ్యాఖ్యానించారు. ఫోటో పద్ధతికి స్వస్తి చెప్పకపోతే ఆందోళన చేపడతామని ముస్లిం పెద్దలు హెచ్చరించారు. (కం)

ఆంధ్రసచిత్రవారపత్రిక

16-22 జనవరి '87 సంక్రాంతి సంచిక

ముఖచిత్రం : నటి మాధవి

కథలు :
కాంతి కిరణం
మల్లె చెండు
పడగ నీడ
మోక్షం
క్రమశిక్షణ

సీరియల్స్:
ఆశయం [కొత్త సీరియల్ ప్రారంభం]
ఒడిలో చెలి మోహనరాగం
అరోహణ
ఒకటి ఒకటి మూడు

శీర్షికలు :
మహాసటుడు కారీగ్రాంట్, చిన్నారి బాలల దీన గాథలు, సంక్రాంతి సొగసులు, వ్యాన రచన పోటీలో మొదటి బహుమతి పొందిన వ్యాసం, తమిళనాడులో సంక్రాంతి, గర్భస్థ శిశువు చెప్పిన కథలు, సీక్రెట్ ఏజంట్ విక్రమ్, అభిమాన తారలపై అభిప్రాయం, భానుప్రియ సమాధానాలు, సినిమా విశేషాలు మొ॥

16నవెంకన్న బృందంపాదయాత్రపూర్తి

మదకశిర, జనవరి 15 : అనంతపురం జిల్లా ఎదారిగామారమన్నదన్నవినాదంపాత డైనాకరవునివారణ కొరత జాతీయసమస్యగా కేంద్రప్రభుత్వ కార్యక్రమం చేపట్టుటకు ప్రభుత్వంపైవత్తిడితెచ్చుటకు రైతులు రైతుకూలీలతో నైతన్యం తెచ్చుటకు గాను గతనెల 26నుండి జిల్లావివిధ ప్ర

రాజకుమారి పర్యటన

మదకశిర, జనవరి 15 : మదకశిర ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ మనతలో ప్రభావితమై, ఆ పార్టీలోని లోపగుణ అవకతవకలు తెలియక అపోహపడుతున్న ప్రజలలో చైతన్యం తెస్తించుటకుగాను ఈ నెల 19వ తేదీన నన్నవనేని రాజకుమారి కాంగ్రెస్ తరపున ప్రచారం చేయుటకు మదకశిరలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ వై.టి. ప్రభాకరరెడ్డి తెల్పారు.

విజయవాడటి.విస్టూడియోకుమంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి15: విజయవాడటి.వి. స్టూడియో ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసింది. ప్రస్తుత ప్రణాళికా కాలంలో ఇదివిర్పడుగుంది. స్టూడియో ఏర్పాటుకు రు 6కోట్లు వ్యయం అవుతుందని అంచనా.

గత సంగళవారం సాయంత్రం అడుగంటల నుంచి రాష్ట్రంలోని ఇతర 14 కేంద్రాలతో పాటు విజయవాడ (కొండపల్లి టి.వి. రిలేకేంద్రం కూడా హైదరాబాదు ప్రాంతీయ కార్యక్రమాలను రిలే చేయడం ప్రారంభించింది.

ఈ సందర్భంగా దూరదర్శన్ అధికారులు కొండపల్లి కేంద్రాన్ని పత్రికల వారికి చూపించారు.

దక్షిణాది రాష్ట్రాల్లో రాజధాని నగరాల్లోనేగాక ఇతర పట్టణాలకు స్టూడియోలు తమిళనాడులోని మదురైకి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు మంజూరు అయ్యాయి.

స్టూడియోకు అవసరమైన ఎనిమిది ఎకరాల స్థలం దొరకడమే ప్రధాన సమస్య. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని తగినస్థలం కేటాయించేందుకు కృషి చేయవలసి ఉంది.

స్టూడియోకు కొండపల్లి టి. వి. టవర్–తంతి తపాల కార్యాలయ మైక్రోవేవ్ టవర్ అడ్డంకులు లేని విధంగా దృష్టి పథంలో ఉండే స్థలం కావలసి ఉన్నది.

కనకదుర్గ వారధి బైపాస్ రహదారిని ఆనుకుని ఉన్న తాడేపల్లి ప్రాంతం స్థలం కాని. విజయవాడలో మాచవరం వద్ద ఒక స్థలం ఆంధ్రా సిమెంటు కంపెనీ సమీపానగల మరొక స్థలం అనువైనవిగా అధికారుల సర్వేలో తేలింది.

వీటిల్లో ఏదో ఒకటి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతొరవ తీసుకొనవలసి ఉంటుంది.

రాజీవ్‌కు త్రిపాఠీ మరో లేఖ

న్యూఢిల్లీ, జనవరి 15 : కాంగ్రెస్ (ఐ) కార్యాచరణ అధ్యక్షపదవి నుండి నెల క్రితం నైదొలగిన శ్రీ కమలాపతి త్రిపాఠీ, పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీకి ఇప్పుడు మరొక లేఖ వ్రాశారు.

ప్రభుత్వం, పార్టీ పని తీరును పై లేఖలో ప్రస్తావించినట్లు శ్రీ త్రిపాఠీ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కింద పత్రికలో శ్రీ త్రిపాఠీ ప్రధానికి వ్రాసిన లేఖ వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే.

వేరుశనగకాయల అక్రమరవాణా

కదిరి, జనవరి 15 : ఓబులదేవర చెరువు మండలం నుండి లారీలోను, ట్రాక్టరులోను అక్రమంగా కర్నాటక రాష్ట్రానికి తరలిస్తున్న 300 బస్తాల వేడుశనగకాయలను ఓబులదేవర చెరువు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ రాజారావు, ఎం.ఆర్.వో. పట్టుకొని కేసు నమోదు చేశారు. వీటివిలువ సుమారు రు.60 వేలు.

ఎన్టీహోం సమ్మెకాలంలో కర్నాటకకు వేడుశనగకాయల అక్రమ రవాణా ధారాళంగా జరుగుతోంది. ప్రభుత్వ తనిఖీ కేంద్రాలు తగులకుండా అడ్డుగాడలలో వేడుశనగకాయలు రవాణా అవుతున్నాయి. (కం)

అంబేద్కర్‌జయంతిని మళ్లీ సెలవుదినంగామార్చాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15 : బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతియైన ఏప్రిల్ 14వ తేదీన తిరిగి సెలవు దినంగా మార్చకపోతే ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హరిజన సమైక్య ఫ్రంట్ సభ్యులు హెచ్చరించారు.

ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ డి. వెంకటస్వామి ఇతర కార్యవర్గ సభ్యులు మంగళవారం నాడు విలేఖరులతో మాట్లాడుతూ జనవరి 26వ తేదీ లోపం సెలవు దినంముగా ప్రకటించకపోతే ఆందోళనకు పిలుపు ఇవ్వగలమని చెప్పారు.

అంబేద్కర్ జయంతిని సెలవు దినంగా ప్రభుత్వం 1981లో ప్రకటించిందని అంటూ, 1984 నుంచి 1986 వరకు ప్రభుత్వ డైరీలో సెలవు దినంగా పేర్కొన్న సంగతిని వాడు ప్రస్తావించాడు. అయితే ఈ సంవత్సరం మాత్రం దానిని సెలవుగా రద్దు చేసి, ఐచ్ఛిక సెలవుగా మార్చారని వాడు తెలిపాడు.

బలహీన వర్గాల వారి హక్కులను కాపాడుతానని పగలు,రాత్రి, ఘోషించే ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత జయంతి సెలవుదినాన్ని ఐచ్ఛిక సెలవుగా మార్చడం దురదృష్టకరమని శ్రీ వెంకటస్వామితోపాటు ఫ్రంట్ ఉపాధ్యక్షుడు శ్రీ కోట పున్నయ్య, మాజీమంత్రులు శ్రీ సి. దాస్ శ్రీ రాజ నరసింహ మాజీ ఎం.పి. శ్రీ నంది ఎల్లయ్య, మాజీ శాసన సభ్యులు శ్రీ కృష్ణస్వామి మచ్చేందర్ రావు అన్నారు.

బలహీన వర్గాలవారి ఐక్యతను దెబ్బతీయడానికే ఇటువంటి చర్య తీసుకున్నారని, రాజ్యాంగా నిర్మాతయైన శ్రీ అంబేద్కర్ చేసిన సేవలను అంచనా వేసే స్తోమత లేనివారు ఆయన ఒక కుల నాయకుడి స్థాయికి దిగజార్చారని వారు అన్నారు.

ఈ చర్య వెనుక ప్రభుత్వానికెటువంటి దురుద్దేశ్యం లేకపోతే వెంటనే తిరిగి సెలవు దినంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

ఈనెల 28వ తేది నుంచి 31వ తేది వరకు ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ వెంకటస్వామి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాలలో జరిపే పర్యటనలో కేంద్ర మాజీ మంత్రి శ్రీ జె.వి. ముత్యాలరావు, మాజీమంత్రులు శ్రీ సి. దాస్, కోనేరు రంగారావు శ్రీ డి. ముని స్వామి శ్రీ బత్తిన సుబ్బారావు శ్రీ బి. సమ్మయ్య శ్రీ ఎం. ఆర్ శ్యామరావు శ్రీమతి లక్ష్మీదేవి శ్రీ గోకా రామస్వామి మాజీ ఎం. పి. శ్రీ కోట పున్నయ్య శ్రీ నంది ఎల్లయ్య మాజీ శాసన సభ్యులు శ్రీ జె. ఆర్. కృష్ణస్వామి శ్రీ పి. నారాయణ శ్రీ బి. మచ్చేందర్‌రావు కార్పోరేటర్ శ్రీ ఎన్ ఆర్, మల్లేష్ పాల్గొంటారు.

కరీంనగర్‌లో గోరక్షా సత్యాగ్రహం

కరీంనగరం, జనవరి 15 : అఖిల భారత గోరక్షా సంచాలన సమితి పిలుపు మనుసరించి కరీంనగరంలో జిల్లా సర్వోదయ మండలి పక్షాన జనవరి 11వ రాత్రి సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ తోలిపల్లి వెంకటరామారావు అధ్యక్షత పలువురు నిర్మాణ కార్యకర్తలు 24 గంటల నిరాహారదీక్షలు జరిపారు. ఉదయం జిల్లా సర్వోదయ కార్యాలయం వద్ద జరిగిన ఈ శిబిరం సాయంకాలం 7 గంటలకు ముగిసింది. సాయంకాలం సభకు అధ్యక్షత వహించిన శ్రీ తోలిపల్లి వెంకటరామారావు ప్రసంగిస్తూ భారత రాజ్యాంగంలో గోసంరక్షణ,గోసంవర్ధనకు ప్రత్యేక ప్రాముఖ్యం ఉన్న రాష్ట్రాలలో గోహత్య నిషేధచట్టాలు కానింపబడలేదని, చట్టములున్న చోట ప్రమాదా ప్రతిబంధాలు ఫేలాది చర్యలని ఆవులు, ఎద్దులు-గోసంతతి వధించబడుతోందని, కసాయి గృహాల నుండి గో మాంసం విదేశాలకు ఎగుమతి అవుతోందని, వ్యవసాయమే ప్రధానంగా గల మనదేశములో ఏ వయస్సుకు చెందిన ఎద్దులను,గోవులను వధించకుండా మాంసంవిక్రయించకుండా కేంద్రప్రభుత్వము వెంటనే చట్టాన్ని జేయవలసి అన్నారు.

సర్వశ్రీ రాజశేఖరాచారి,ఈశ్వరయ్య డి. రంగారావు, పి. సుబ్బరాయశాస్త్రి, బిరేశం మున్నగు వారెందరో దర్శలలో పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక

విజ్ఞప్తి

న్యూస్‌ప్రింట్ ధరంతో పాటు ముద్రణకు అవసరమయ్యే ఇతర ముడి వస్తువుల ధరలు విపరీతంగా పెరగటం చేతనూ, వార్తాపత్రికల పుచ్యోగంకు పేజీలార్థపిపాడ్పం కారణంగా వేతనాలు పెంపుదల చేతనూ, పత్రికలపై అధిక భారం పడింది.

ఉదాహరణకి 1984 సెప్టెంబరులో టన్ను న్యూస్‌ప్రింట్ వెల రు. 7,077లు వుండగా, 1986 మే నెలలో టన్ను వెల రు.8,605లుగా వుంది. అంటే సుమారు 22 శాతం న్యూస్‌ప్రింట్‌లోనే పెరుగుదలవుంది.

ఈ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనడానికి దినపత్రిక అమ్మకం వెలను 17–1–1987 నుంచికనుంది తప్పనిసరి పరిస్థితులలో ఈ క్రింది విధంగా పెంచవలసివస్తోంది.

ఆంధ్రపత్రిక దినపత్రిక, ఆదివారంతో సహా అన్నిరోజులలోనూ విడిప్రతివెల. . .0–90 పైసలు

కొత్త రేట్లు ప్రకారము చందా వివరములు

	ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా
1 నెలకు	రు. 27–00	రు. 31–90
3 నెలలకు	రు. 81–00	రు. 95–70
6 నెలలకు	రు. 162–00	రు. 191–40
1 సం॥కు	రు. 324–00	రు. 382–80

పాఠకులు, ఏజంట్లు ఎప్పటివలె మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము.

రేపటి నుండి

రోజూ సా॥ 6-30 గం॥కు

16–1–87 శుక్రవారం

కర్ణాటక గాత్రం

శ్రీ నూకల చినసత్యనారాయణ

వయోలిన్ : శ్రీ పేరి శ్రీరామమూర్తి

మృదంగం : శ్రీమతి సుమతి రామమోహనరావు

అందరూ ఆహ్వానితులే

తెలుగు సమాచారం
ఆర్.టి./1/87

కమీషనర్
సాంస్కృతిక వ్యవహారాలశాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

శ్రీశైల మల్లికార్జున సాంస్కృతికఉపకేంద్ర
(దక్షిణ ప్రాంత సాంస్కృతిక కేంద్రం)

సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో

సాంస్కృతిక కార్యక్రమాలు

తెలుగు లలిత కళాతరంగిణి

సమయం : గం. 6–30 ని.లకు

16-1-87 శుక్రవారం

భరతనాట్యం

(చంద్ర దండాయుధపాణి స్కూలు విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శన)

అందరూ ఆహ్వానితులు

తెలుగు సమాచారం
కె.టి. 3/87

కమీషనర్
సాంస్కృతిక వ్యవహారాల శాఖ

కలువబాల చదవండి

దక్షిణ భారత దేశమంతటా నేడే విడుదల

సూర్య 70 ఎంఎం (అలీస్, హైదరాబాదు)
రోజూ 4 ఆటలు 1–45 3–45 6–45 9–45

అంతా కొత్తదనం * పుర్రెతో లూటీంచే యాక్షన్ * మనిషి రక్తం కోసం వేటాడిన షార్క్ * 3–Dలో మీ కనువిందుచేసే చిత్రం.



"జాస్" 3–D

అడ్వాన్సుబుకింగ్‌కై రద్దీ ఎక్కువగావుంది. ముందుగావచ్చి ఉ. 11 నుండి సా. 6 గం. వరకు నిర్విరామంగా బుక్ చేసుకోవచ్చు.

నేడే చూడండి! నేడే చూడండి!

18వ తేది ఆదివారం వరకు రోజు 4 ఆటలు



సుభాష్ ఎ/సి హైదరాబాదు 11–00
అంజలి సికింద్రాబాదు 2–15 6–00
మేనక లాల్‌దర్వాజ 9–00
శాంతి ఎ/సి (హైద్రాబాద్) (రోజు ఉ॥ 10-15 గం॥కు)
రామ్ లాలాపేట 11.45 3-00 6-45 9-45
సత్యం 70mm అమీర్‌పేట 11-45 3-00 6-45 9-45
రాజధాని 70mm ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 12-00 3-00 7-00 10-00
కాకతీయ 35mm వరంగల్ 11-45 3-00 6-45 9-45
విజయ హనుమకొండ 12-00 3-00 6-45 9-45
రాఘవ ఖమ్మం 12-00 3-00 6-45 9-45
మహాల్ నిజామాబాదు 12-00 3-00 6-45 9-45
అశోక్ నైజాం : సురేష్ మూవీస్

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు, రేపు & ఆదివారం రోజు 4 ఆటలు



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి హైదరాబాదు 11-30 2-00 6-00 9-00
రాజేశ్వర్ ఎ/సి సికింద్రాబాద్ 11-30 2-45 6-30 9-30
కమల్ ఎ/సి చాదర్‌ఘాట్ 12-15 3-00 6-45 9-45
మీరాడిలక్స్ ఎ/సి హైదరాబాద్ 11-00 2-00 5-45 8-45
శీష్‌మహల్ అమీర్‌పేట 11-45 3-00 6-45 9-45
శోభన ఎ/సి మాలాకనగర్ 11-00 2-00 6-00 9-00
రాజ్యలక్ష్మి ఉప్పల్ 12-15 3-00 7-15 10-15
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి హైదరాబాద్ ఉదయం 11 గం॥
రామాటాకీసు సోమవారంనుండి
అశోక్ సత్యం 70mm ఎ/సి వరంగల్లు
సత్యం 70mm ఎ/సి హనుమకొండ ఉదయం ఆటలు
భవాని ఎ/సి ఖమ్మం కాజీపేట
— సీలిమ ఫిలింస్

భారత దేశపు మొట్టమొదటి 3D చిత్రం. యునిరాస్ & గమనిక:– ఈ చిత్రంలోని సన్నివేశం, ఆటల సమయం 3D ప్రదర్శనం లోపు అన్ని థియేటర్లలో టికెట్లు మిస్తారు.

నేడే బ్రహ్మాండ విడుదల



"సామరి"
3-D
తెలుగు తరమణ 70mm ఎ/సి
ఇంగ్లీష్ అజంతా
(వారమంతా రోజూ 4 ఆటలు)
3–00 6–15 9–15
అడ్వాన్సుబుకింగ్ ఉ.11గం. నుండి సా. 4నుండి5గం. వరకు
ఆనంద్ పిక్చర్స్(దాంబె)రిలీజు c/o శ్రీ సత్యపిక్చర్స్, సికింద్రాబాద్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదువండి

నేడే చూడండి! నేచూడండి

నేడు, రేపు మరియు ఆదివారం రోజు ఆటలు

సంగం ఎ/సి హైద్రాబాద్ 11–00 2–00 6–00 9–00
కిషోర్ ఎ/సి నారాయణగూడ
అనంత సికింద్రాబాద్ 11.30 2-00
అమరావతి 70 mm ఎ/సి హైదరాబాద్ 11.30 2-30 6-30 9-30
శీష్‌మహల్ అమీర్‌పేట 12.00 2.45 6-45 9-45
కోణార్క్ 70 mm ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 12-00 3-00 7-00 10-00
రామకృష్ణ ఎ/సి హైదరాబాద్ రోజు ఉ॥ 10
శ్రీనివాస ఎ/సి రామచంద్రాపురం
నటరాజ
అడ్వాన్సు బుకింగ్: సంగం, ఆనంద్‌వందు ఉ. 11–00నుం సా. 4–00 నుండి 5–00 వరకు

నేడే చూడండి! నేడే చూడండి!

నేడు, రేపు, ఆదివారం రోజు 4 ఆటలు



సంధ్య 35mm ఎ/సి హైదరాబాద్ 11.15 2-15 6-00 9-00
మనోహర్ ఎ/సి సికింద్రాబాద్ 11-15 2-00 6-00 9-00
నవరంగ్ ఎ/సి కాంచాగ్ 12–15 3–15 7–00 10.00
సుధాలక్స్ షాలిబండ 10-30 1-45 5-30 8-30
తిరుమల 70mm ఎ/సి చాదర్‌ఘాట్ 11.30 2-30 6-15 9-15
సురేష్ 70mm సీతాఫల్‌మండి 12–15 3-00 6-45 9-45
రాధిక కాప్రా 12–00 3–00, 6–45 9–45
గీత ఎ/సి రామచంద్రాపురం 12.00 3-00 7.00 10.00
విమల్ 70ఎంఎం ఎ/సి మాలాకనగర్ 11.00 2-00 6-00 9-00
పామ్ థియేటర్ ఎ/సి హైదరాబాద్ (ఉ. 10.45గం.)
షాలిమార్ 70 ఎంఎం ఎ/సి కింగ్‌కోటి (ఉ. 10-45గం.)
రామయ్య చిత్రమందిర్ వరంగల్లు
సునిల్ ఎ/సి వరంగల్లు
అశోక్ ఎ/సి హనుమకొండ
సుందర్ ఎ/సి ఖమ్మం
అన్నపూర్ణ ఖమ్మం
విజయ నిజామాబాద్
జయలక్ష్మి నిజామాబాద్
భారత్ టాకీస్ కరీంనగర్
— సైదాం: వెంకటసాయి ఫిలింస్ విడుదల సీలిమ ఫిలింస్ ద్వారా

గన్స్ ఆఫ్ నవరోన్ & మెకెన్నాస్ గోల్డ్‌వంటి భారీ చిత్రాల దర్శకుడు అందించిన భారీ చిత్రం

నేడే విడుదల

లంబా 70 mm
1–45 3–45 6–45 9–45

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది

స్కైలెన్ 70 mm
1–45 3–45 6–45 9–45

"ది పాసేజ్"

కా॥ యాంథోని క్విన్, జేమ్స్‌మాసన్ ఫ్రాంక్ మాక్‌డోనెల్, క్రిక్టఫర్‌లీస్

అడ్వాన్సు బుకింగ్ ఉ॥ 11 నుండి సా॥ 6గం. వరకు రెండు థియేటర్లలోను నిర్విరామంగా బుక్ చేసుకోవచ్చు.